మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 213 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 3-11-2026 పేజీలు 15 వేల 5/-

తెలంగాణలో కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం

మహా పాదయాత్రలో అమిత్ షా



హైదరాబాద్, నవంబర్ 2: మీడియా టుడే

'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచకవాదాన్ని అంతం చేద్దాం' పేరిట బీజేపీ నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొని ఆ పార్టీ శ్రేణులను ఉత్సాహపరి చారు. తెలంగాణలో కాషాయ పార్టీని అధికారంలోకి తీసుకురా వాలంటే తనతోపాటే నినాదాలు చేయాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం అమిత్ షా బహిరంగ సభలో ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించేద్దామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడి, ఇక్కడి అరాచకశక్తులను తుదముట్టి ద్దామని చెప్పారు. త్వరలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోందని కేంద్ర హోంమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

రాహుల్ ఒక చొరబాటుదారుడు..

అనంతరం అమిత్ షా కాంగ్రెస్ పార్టీ పై మండిపడ్డారు. ఢిల్లీలో ఆ పార్టీ నిర్వహించింది ఓట్ బచావో ర్యాలీ కాదని, అది చొరబాటుదారులను కాపాడే ప్రయత్నమని ఆయన విమర్శించారు. 'రాహుల్ గాంధీ కూడా ఒక చొరబాటుదారుడు. కాంగ్రెస్.. చొరబాటుదారులను ఓటుబ్యాంక్‌గా చూస్తోంది. చొరబాటుదారుల ఓట్లు తొలగించొద్దా? ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉంటే తొలగించాలా.. వద్దా?'అని ప్రశ్నించారు. దొంగ ఓట్లు తొలగిస్తుంటే రాహుల్‌కు కడుపుమండుతోందని ధ్వజమెత్తారు. సర్ ప్రక్రియను ఆపాలని కాంగ్రెస్ అండ్ కంపెనీ కుట్ర చేస్తోందని, 13 కోట్ల ఓట్లు తొలగించారని రాహుల్ అబద్ధాలు చెబుతున్నారని అమిత్ షా ఆరోపించారు. 'సర్ జరగకముందూ అనేక ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. సర్ కారణంగానే మేం అధికారంలోకి వచ్చామని రాహుల్ అంటున్నారు. మరి రాహుల్ ఎంపీ అయింది కూడా సర్ వల్లేనా' అంటూ కేంద్ర హోంమంత్రి చురకలంటించారు. జీవితంలో రాహుల్ ప్రధాని కాలేరని, మాక్ పార్లమెంట్‌లో ప్రధాని సీట్‌లో కూర్చొని సంబరపడాల్సిందేనని ఎద్దేవా చేశారు. తాము సర్‌పై చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీకి సవాలు విసిరారు.

ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు

ఈవీఎంలతోనే కేంద్రంలో బీజేపీ గెలిచిందనుకుంటే, తెలంగాణ లో రేవంత్ ఎలా గెలిచారని అమిత్ షా ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా చొరబాటుదారులకు ఓటు దక్కనివ్వబోమని నొక్కి చెప్పారు. 'ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వెంటిలేటర్‌పై ఉంది. అలాంటి పార్టీ మోదీని అడ్డుకుంటుందా? కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ కాపాడలేరు'అని పేర్కొన్నారు. 'తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. ఆర్ఆర్ అంటే రేవంత్ టూ రాహుల్ ట్యాక్స్. రాహుల్‌కు రేవంత్ కప్పం కడుతున్నారు' అని అమిత్ షా ఆరోపించారు. తెలంగాణలో 6 గ్యారెంటీలు అమలు కావట్లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించేద్దామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడి, ఇక్కడి అరాచకశక్తులను తుదముట్టి ద్దామని చెప్పారు. త్వరలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోందని కేంద్ర హోంమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

క్లీన్ సిటీగా హైదరాబాద్

ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలి

చెత్త సేకరణపై నిర్లక్ష్యం వహించొద్దు

అవసరానికి తగ్గట్లు గ్రీన్ ట్యాంకర్లు

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్



హైదరాబాద్, నవంబరు 2: మీడియా టుడే

హైదరాబాద్ మహానగరాన్ని క్లీన్‌గా, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని వివిధ ఇండస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్‌తోపాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో గ్రీన్ ట్యాంకర్లను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగిస్తే తాగునీటి ఆదా చేయొచ్చని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీతో పాటు, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని సూచించారు. ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

పంజాబ్‌లో ఆప్‌కు భారీ షాక్..

బీజేపీలో చేరిన ముగ్గురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు!

పంజాబ్, నవంబర్ 2: మీడియా టుడే

పంజాబ్ శాసనసభ ఎన్నికలకు(2027) ముందు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ కి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆప్ తిరుగుబాటు ఎమ్మెల్యేలు కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ (అమృత్‌సర్ నార్త్), హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా (సనౌర్), చేతన్ సింగ్ జోరామజ్రా (సమానా) న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో భారతీయా జనతా పార్టీలో చేరారు.



పంజాబ్‌లో తన ప్రాతినిధ్యం, రాజకీయ ప్రభావాన్ని బలోపేతం చేసుకోవాలని భావిస్తున్న బీజేపీకి ఈ పరిణామం పెద్ద ఊతాన్ని ఇచ్చింది. మాజీ ఐపీఎస్ అధికారి అయిన కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ తన పంజాబ్ అసెంబ్లీ సభ్యత్వానికి, ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్‌కు తన రాజీనామా లేఖను పంపి, ఆ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. పటియాలా జిల్లాకు చెందిన హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా (సనౌర్) చేతన్ సింగ్ జోరామజ్రా (సమానా) ఇద్దరూ అంతకుముందే ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. చేతన్ సింగ్ జోరామజ్రా 2022 అసెంబ్లీ ఎన్నికల్లో శిరోమణి అకాలీదళ్ (నూణ) అభ్యర్థి సుర్జీత్ సింగ్ రఖ్రాపై 39,713 ఓట్ల మెజారిటీతో సమానా స్థానాన్ని గెలుచుకున్నారు. హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా.. సనౌర్ స్థానంలో నూణ అభ్యర్థి హరిందర్ పాల్ సింగ్ చందుమజ్రాను 49,122 ఓట్ల తేడాతో ఓడించారు. కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్.. అమృత్‌సర్ నార్త్ నియోజకవర్గంలో నూణ అభ్యర్థి అనిల్ జోషిపై 28,318 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇక, 2027 పంజాబ్ ఎన్నికల నిమిత్తం ఆప్ ఇటీవల 40 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్ (ధూరీ నియోజకవర్గం) తో పాటు స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్ (కోట్‌కాపురా), కుల్దీప్ సింగ్ ధాలివాల్ (అజ్నాలా), బల్జిందర్ కౌర్ (తల్వాండి సాబో) తదితరులు ఉన్నారు. అలాగే భోండ్సీ జైలులో ఉన్న పార్టీ నాయకుడు సంజీవ్ అరోరాను లూథియానా వెస్ట్ నుంచి నామినేట్ చేశారు.

అమిత్ షా.. తెలంగాణకు ఇచ్చిన నిధులెన్ని?

మంత్రి పొన్నం సూటి ప్రశ్న




హైదరాబాద్, నవంబర్ 2 :

నగరంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిం చడానికే పరిమితమైందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్‌పై అనేక ఆరోపణలు చేసిన అమిత్ షా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన హామీలపై ఎందుకు మాట్లాడలే దని ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులెన్ని, రాష్ట్రం నుంచి వసూలు చేస్తున్న పన్నులెన్నో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లపై తాము చర్చకు సిద్ధమని, బీజేపీ ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు నెలవారీ పింఛన్లు, ఉచిత విద్యుత్, ప్రతి ఇంటికి రూ.15 లక్షలు ఇస్తామన్న హామీ ఏమైందని కేంద్ర హోంమంత్రిని ప్రశ్నించారు. పెట్రోల్ ధరను రూ.50కి తగ్గిస్తామన్న హామీ గుర్తులేదా? అంటూ నిలదీశారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరవు దృష్ట్యా కేంద్రం తక్షణమే సహాయం చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. దేశంలో 12 ఏళ్ల పాలనలో బీజేపీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించిందని పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. విదేశీయుల ఓట్లు తొలగించామని బీజేపీ నేతలు చెబుతున్నారని, అయితే ఎంతమందిని దేశం నుంచి పంపించారో చెప్పాలని అమిత్ షాను డిమాండ్ చేశారు. చొరబాటుదారు లకు ఓటు హక్కు కల్పించడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి పొన్నం సవాల్ విసిరారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఓట్లను తొలగించడంపైనే కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని మంత్రి చెప్పుకొచ్చారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాల నుంచే ఓట్ల తొలగింపు ఫారాల పంపిణీ జరుగుతోందని ఆరోపించారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా పాలనలో అంబానీ, అదానీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశంలో మోదీ, అమిత్ షా ట్యాక్స్ నడుస్తోందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో అమిత్ షా పర్యటన పూర్తిగా విఫలమైందని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు.

మూడు కీలక నిర్ణయాలు.. దేశానికి కొత్త దిశ!

సౌర విద్యుత్తుతో స్వచ్ఛ ఇంధన లక్ష్యాలకు బలం

- వీబీ-జీ రామ్ జీ పథకానికి ఫిర్యాదుల పరిష్కార నిబంధనలు
- నౌకాదళానికి ఎనిమిది ఆధునిక యుద్ధనౌకలు
- రూ.53,800 కోట్లతో రక్షణ రంగంలో భారీ ఒప్పందాలు



న్యూఢిల్లీ, నవంబర్ 2 : మీడియా టుడే

దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చేందుకు సౌర విద్యుత్తు కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛ ఇంధన వినియోగాన్ని పెంచే దిశగా సౌర విద్యుత్తు ప్రధాన చోదకశక్తిగా నిలుస్తోందని తెలిపారు. సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ పర్యావరణహిత విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహిం చాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. దేశ ఇంధన భద్రతతోపాటు పర్యావరణ పరిరక్షణకు సౌర విద్యుత్తు విస్తరణ దోహదపడుతుందని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌ను సమర్థంగా ఎదుర్కోవడంలో సౌరశక్తి వినియోగం కీలకంగా మారుతోందని వివరించారు. వీబీ-జీ రామ్ జీ పథకానికి సంబంధించి ఫిర్యాదుల పరిష్కార నిబంధనలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పథకం అమలులో ఎదురయ్యే సమస్యలు, లబ్ధిదారుల అభ్యంతరాలు, ఇతర ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఈ నిబంధనలు ఉపయోగపడనున్నాయి. ఫిర్యాదుల స్వీకరణ, పరిశీలన, పరిష్కారానికి సంబంధించిన విధానాలను నిర్దేశించడం ద్వారా పథకం అమలులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. నిబంధనల అమలుతో లబ్ధిదారులకు సమస్యలు ఎదురైనప్పుడు వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందేందుకు అవకాశం ఏర్పడనుంది. మరోవైపు భారత నౌకాదళ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర రక్షణ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఎనిమిది ఆధునిక తరం కార్వెట్ యుద్ధనౌకల నిర్మాణం కోసం రక్షణ రంగ ప్రభుత్వ రంగ సంస్థలతో రూ.53,800 కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలు నౌకాదళానికి అత్యాధునిక యుద్ధనౌకలను సమకూర్చే కార్యక్రమంలో భాగం గా ఉన్నాయి. సముద్ర జలాల్లో దేశ భద్రత, రక్షణ సామర్థ్యాల ను పెంచేందుకు ఈ నౌకలు ఉపయోగపడను న్నాయి. సముద్ర మార్గాల పర్యవేక్షణ, రక్షణ కార్యకలాపాల్లో ఆధునిక యుద్ధనౌకలు కీలకంగా నిలవనున్నాయి. ఆధునిక యుద్ధనౌకల నిర్మాణం ద్వారా దేశీయ రక్షణ ఉత్పత్తి రంగానికి కూడా ప్రోత్సాహం లభించనుంది. ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలకు భారీ స్థాయిలో పనులు లభించడం తోపాటు, నౌకా నిర్మాణ రంగంలో సాంకేతిక సామర్థ్యాలు పెరిగే అవకాశం ఉంది. ఎనిమిది కార్వెట్ నౌకల రూపకల్పన, నిర్మాణం భారత నౌకాదళ అవసరాలకు అనుగుణంగా చేపట్టనున్నారు. ఈ ఒప్పందాల విలువ రూ.53,800 కోట్లుగా కేంద్ర రక్షణ శాఖ వెల్లడించింది.

రామమందిరం విరాళాల కేసు..

విచారణ ముగించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, నవంబర్ 02: మీడియా టుడే

అయోధ్య రామమందిరం విరాళాల కేసులో దాఖలైన పిటిషన్ల విచారణను ముగిస్తున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం సోమవారం ఆదేశాలు వెలువరించింది. విరాళాల చోరీ కేసు ట్రయల్‌లో స్థానిక కోర్టుకు సాయపడేందుకు రిట్ పిటిషనర్లకు సుప్రీం ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది కేవలం నిందితుడికి, ప్రభుత్వానికి మధ్య ఉన్న సాధారణ కేసు కాదని పేర్కొంది. ఇందులో కొంత ప్రజా ప్రయోజన అంశం కూడా ఇమిడి ఉందని తెలిపింది. అందువల్ల కోర్టుకు సహకరించేందుకు మీకు అవకాశం కల్పిస్తున్నామని పిటిషనర్లకు ధర్మాసనం వివరించింది. జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో సిట్ చార్జ్ షీట్ దాఖలు చేసిందని సుప్రీంకోర్టుకు సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. విరాళాల కేసులో చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక మేజిస్ట్రేట్‌కు సుప్రీంకోర్టు ఆదేశించింది. రామమందిరం నిర్మించే స్థలంపై సరిహద్దుల పునఃపరిశీలన కోరుతూ దాఖలైన నూతన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

టామ్‌కామ్ బాధితులకు న్యాయం జరగాలి

- మానవ హక్కుల వేదిక డిమాండ్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 02:

విదేశాలలో ఉద్యోగాల పేరిట జరుగుతున్న మోసాలను అరికట్టాల్సిన ప్రభుత్వరంగ సంస్థే అభ్యర్థులను మోసగిస్తున్న వైనంపై 'మానవ హక్కుల వేదిక' ఎ=ళీ ఆందోళన వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ అయిన TOMCOM,తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా జరుగుతున్న అవకతవకలపై నిజనిర్ధారణ చేపట్టిన వేదిక, అక్టోబర్ 31న బాధితుల నుంచి పూర్తి వివరాలు సేకరించింది.మొదట మెకట్రోనిక్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలలో జర్మనీలో ఉద్యోగాలు ఉన్నాయని ఖావీజావీ ఒక ఆకర్షణీయమైన కరపత్రాన్ని విడుదల చేసింది. ప్రభుత్వ సంస్థ అనే నమ్మకంతో అభ్యర్థులు సంప్రదించగా, ఉత్తరప్రత్యుత్తరాలన్నీ ఖావీజావీ ద్వారానే జరిగాయి. అంతకుముందు బ్యాచ్ వారు అందరు జర్మనీ లో ఉద్యోగాలు పొందారు అని చెప్పారు . కచ్చితంగా ఉద్యోగం వస్తుంది అన్న నమ్మకంతో అభ్యర్థులు జాయిన్ అయ్యారు . కానీ, తీరా జర్మనీ భాషా కోచింగ్ మొదలయ్యే సమయానికి ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఫెయిర్‌స్ట్రీట్ ఇండియా లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థను రంగంలోకి దించారు. ట్రైనింగ్ మొదలైన రెండు వారాల తర్వాత అభ్యర్థులతో ఫెయిర్‌స్ట్రీట్ అగ్రిమెంట్ ఫారం మీద సంతకాలు చేయించుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం రూ. 4,10,400 ఫీజును ఫెయిర్‌స్ట్రీట్‌కు ఇవ్వాలని, అడ్మిషన్ లెటర్ కూడా ఆ ప్రైవేట్ సంస్థే జారీ చేసిందని తేలింది.ఇన్ని లక్షలు చెల్లించినా నాణ్యమైన శిక్షణ ఇవ్వకపోవడంతో చాలా మంది విద్యార్థులు పరీక్షలో పాస్ కాలేకపోయారు. ఒకవేళ పాసయిన వారికి ఎలక్ట్రానిక్స్ రంగంలో ఉద్యోగాలు ఇప్పిస్తామన్న హామీకి విరుద్ధంగా.. జర్మనీలో చెత్త సేకరణ, జంతు వధశాలల వంటి పనులకు వెళ్లాలని సంస్థ చెప్పడం దారుణం. దీనిపై ప్రశ్నిస్తే ఖావీజావీ నుండి సరైన స్పందన కరువైంది.ప్రభుత్వ రంగ సంస్థ ఇస్తున్న ప్రకటనలను నమ్మి యువకులు మోసపోతున్నారు. ఒక ప్రభుత్వ సంస్థ ప్రైవేట్ ఏజెన్సీని భాగస్వామిగా పెట్టుకున్నప్పటికీ, అగ్రిమెంట్లు అన్నీ ప్రభుత్వ సంస్థ ఖావీజావీ పేరు మీదే జరగాలి కానీ, ప్రైవేట్ సంస్థతో కాకూడదు. చైర్మన్‌గా కార్మిక శాఖా మంత్రి ఉన్న ఈ సంస్థపై ప్రజల నమ్మకం వమ్ము కాకూడదు. ఇప్పటికే ఈ మోసం వల్ల కొద్దిమంది యువకులు తమ అమూల్యమైన 2 సంవత్సరాలను కోల్పోయారు.

మానవ హక్కుల వేదిక డిమాండ్లు:

(1): TOMCOM బాధితులందరికీ తగిన న్యాయం చేయాలి.(2): అభ్యర్థులతో చేసుకునే ఒప్పందాలన్నీ నేరుగా TOMCOM పేరు మీదే జరగాలి.(3): కరపత్రాలలో ప్రకటించిన విధంగానే నాణ్యమైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.(4): ఈ మొత్తం వ్యవహారంపై సంస్థ చైర్మన్, కార్మిక శాఖ మంత్రి స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.(5): ఖావీజావీ తన పారదర్శకతను నిరూపించుకుంటూ, ఇతర ప్రైవేట్ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల వివరాలను, అలాగే ఏ బ్యాచ్ లో ఎంతమంది ఉన్నారు , వారిలో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి అన్న వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలి.

పొగాకురహితసమాజనిర్మాణం కోసంప్రతిఒక్కరూకృషిచేయాలి

బోదులబండప్రభుత్వహాస్పిటల్ వైద్యాధికారిడాక్టర్ గీత

నేలకొండపల్లి నవంబర్ 2 మీడియా టుడే ప్రతినిధి



పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోదుల బండ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గీత పిలుపునిచ్చారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య అధ్యక్షతన అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా బోధులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గీత మాట్లాడుతూ.పొగాకు వినియోగంనేటిసమాజాన్ని, ముఖ్యంగా యువతి యువకులపైతీవ్ర ప్రభావం చూపుతోందని ఆమె చెప్పారు.సిగరెట్లు,బీడీలు, గుట్కా ఖైనీ,పాన్‌మసాలా వంటి పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడటం వల్ల నోటి క్యాన్సర్‌తో పాటు వివిధ రకాల క్యాన్సర్లు,శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గీత హెచ్చరించారు.ఈ దురలవాట్లు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయడమే కాకుండా, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఆటంకంగా మారుతున్నాయని ఆమె పేర్కొన్నారు.భారతదేశంలో యువత అధికంగా ఉన్న నేపథ్యంలో, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం అత్యంత అవసరమని ఆమె అన్నారు. యువత పొగాకు వ్యసనాలకు బానిసలైతే వారివ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ, రాష్ట్ర, దేశ అభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె చెప్పారు.పొగాకు వినియోగాన్ని అరికట్టి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు విద్యావంతులు, ఉన్నతాధికారులు ,ప్రజాప్రతి నిధులు, బాధ్యతగల పౌరులు సమిష్టిగా కృషి చేయాలని డాక్టర్.గీతపిలుపునిచ్చారు.శిబిరానికి హాజరైన వారందరితో పొగాకు రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్, వివిధ శాఖల మండల అధికారులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన పంటకి రేటు నిర్ణయించే హక్కు రైతుకే ఉండే చట్టం కావాలి

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం. నవంబర్ 02, మీడియా టుడే:

రైతులు పండించిన పంటకి రేటు నిర్ణయించే హక్కు చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తారీకు నుండి 18 వ తారీకు వరకు పోరుగడ్డ నల్లగొండలో జరిగే అఖిలభారత కిసాన్ మహాసభల ప్రచారంలో భాగంగా రామాపురం, ఈకే పేట, తెల్లబెల్లి గ్రామాలలో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యాపారస్తులు ఎరువులు పురుగుమందుల రేట్లు నిర్ణయించి రైతులకు అమ్ముతున్నట్లుగానే రైతులు పండించే ప్రతి పంటకి రేటు నిర్ణయించే హక్కు రైతుకు ఉండాలని కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఆయన అన్నారు. . యూప్ ల పేరుతో రైతులను వ్యవసాయానికి దూరం చేసే యూరియా యూప్ లాంటి యూప్ ని రద్దు చేయాలని అన్నారు. 55 సంవత్సరాలు నిండిన రైతు దంపతులకి 10000 రూపాయల పింఛన్ ఇవ్వాలని రైతుబంధు నిధులు విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మోహన్ రావు ,సైదులు, సత్యం, మాతంగి వీరయ్య, వీరబాబు



తదితరులు పాల్గొన్నారు.

జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

ప్రతి ఇంటా ఇంకుడు నిర్మిద్దాం త్రిపురారం ఎంపీడీవో ఎమ్మార్వో



త్రిపురారం నవంబర్ 2 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే రోజుల్లో భూగర్భ జలాల కొరతను నివారించేందుకు త్రిపురారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జలసిరి కార్యక్రమం కింద వివిధ నీటి సంరక్షణ పనులను చేపడుతున్నాము.ఇందులో భాగంగా ఇంటింటా ఇంకుడు గుంతలు, రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్‌వెల్ రీచార్జ్ పిట్స్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నాము. ఈ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఇప్పటికే సర్పంచులు, పాలకవర్గాలకు సూచనలు ఇవ్వడం జరిగింది.మండలంలోని అన్ని గ్రామాల్లో గౌరవ సర్పంచులు ఇప్పటికే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరుతున్నాము. ప్రతి ఇంటి నుంచి కనీసం 10 లీటర్ల నీటినైనా భూమిలోకి ఇంకించే విధంగా చర్యలు చేపట్టి భూగర్భ జలాల పెంపునకు సహకరించాలి.మన గ్రామాల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. ప్రజాప్రతినిధులు, పత్రికా మిత్రులు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

సతీష్ రావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు







కూకట్‌పల్లి, నవంబర్ 2 (మీడియా టుడే):: బీఆర్ఎస్ నాయకులు సతీష్ రావు జన్మదినం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి

పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిని దాసరి కల్పన



మంథని , నవంబర్ 02 (మీడియా టుడే):

కళాశాలలో ఉత్తీర్ణత శాతాన్నిపెంపొందించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని పెద్దపెల్లి జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాధికారిని దాసరి కల్పన అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి విద్యార్థుల సామ ర్థ్యాల పెంపకంపై అధ్యా పకులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం కచ్చితంగా ఎఫ్‌ఆర్ఎస్ లో నమోదు చేయాలని, ప్రతి ఒక్కరూ కళాశాలకు సకాలంలో హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. ఈనెల చివరిలోగా పాఠ్యాంశాలను పూర్తి చేసి డిసెంబర్ నుండి రివిజన్ ప్రారంభించాలని సూచించారు. కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పించిందని, యూనిఫాం నోటు పుస్తకాలు బ్యాగు షూలు , ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం కూడా అందిస్తున్నామన్నారు. డ్రాప్‌ఔట్ల సంఖ్య తగ్గించి ఎక్కువ మంది విద్యార్థులు తరగతిలో ఉండేలా చూడాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నిరంతరం మాట్లాడుతూ వారి ప్రగతిని అంచనా వేయాలన్నారు. ఆమె వెంట ప్రిన్సిపల్ భూక్య బాలోజీ, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

అన్నోజిగూడలో ఘనంగా శ్రీ శీతల బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 02 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ శీతల బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామదేవత శీతల బొడ్రాయి ఆశీస్సులు అన్నోజిగూడ గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

అమిత్ షా మహా పాదయాత్ర విజయవంతానికి సమన్వయంపై బీజేపీ నేతల చర్చ



:సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేనవంబర్ 02 న్యూస్:

భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సోమవారం శంషాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. అలాగే రేపు జరగనున్న కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా గారి మహా పాదయాత్ర కార్యక్రమానికి సంబంధించి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన కార్యాచరణ, ఎన్నికల సన్నద్ధత, పార్టీ నాయకులు, కార్యకర్తల బాధ్యతలు తదితర అంశాలపై చర్చించారు. అదేవిధంగా కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా గారి మహా పాదయాత్ర కార్యక్రమానికి సంబంధించి నాయకులు, కార్యకర్తల సమన్వయం, పాల్గొనే వారి ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారు, బీజేపీ మండల ప్రభారి శ్రీమతి విజయలక్ష్మి గారు హాజరై నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తూ, ఎన్నికల సన్నాహాల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త చురుకుగా భాగస్వాములు కావాలని వారు సూచించారు. ఈ సమావేశంలో శంషాబాద్ మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (JAC) ఆధ్వర్యంలో నాలుగవ రోజు నిరసన కార్యక్రమం

నడిగూడెం, నవంబర్02. మీడియా టుడే;



మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (జూజా) పిలుపు మేరకు చేపట్టిన నాలుగవ రోజు నిరసన కార్యక్రమాల్లో భాగంగా, నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) కార్యాలయంలో మరియు మండల రెవెన్యూ అధికారి (తహసీల్దార్) కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన సిఫారసులు చేయవలసిందిగా అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం, కరివిరాల తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా.పోరాడుతామని వారు తెలియజేశారు

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నడిగూడెం గురుకుల విద్యార్థుల విజయకేతనం

2 బంగారు, 6 వెండి, 10 కాంస్య పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు

నడిగూడెం, నవంబర్02. మీడియా టుడే :



ఖమ్మంలోని వర్తక సంఘ భవన్‌లో నవంబర్ 1న నిర్వహించిన 32వ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు పాల్గొని 2 బంగారు, 6 వెండి, 10 కాంస్య పతకాలతో కలిపి మొత్తం 18 పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు.బంగారు పతకాలు: ఎస్.కె. జాస్మిన్, జి. త్రివేణి.వెండి పతకాలు: కె. శశి, ఎన్. రిషిత, పి. కుషిక, డి. సహస్ర, జి. పల్లవి, డి. చరిష్మ.కాంస్య పతకాలు: పి. బ్లెస్సీ, ఎం. మహేమా, ఎన్. ప్రణతీ, ఎన్. పూర్ణ తేజిత, పి. భావన శ్రీ, పి. లక్ష్మీ గౌతమి, ఎం. అఖిల, జి. లక్ష్మీ ప్రసన్న, బి. కీర్తి, ఎన్. అశ్విత.విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం పట్ల నడిగూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ అందించిన మాస్టర్ కొండపల్లి క్రాంతికుమార్‌ను కూడా అభినందించారు.

వర్షపు నీటి కాలువ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



శేరిలింగంపల్లి,హైదర్‌నగర్, నవంబర్ 2 (మీడియా టుడే):

శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్, సెవెన్ హిల్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద చేపడుతున్న వర్షపు నీటి కాలువ పునరుద్ధరణ పనులను మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫూజ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. డివిజన్‌లో ప్రజల నుంచి వచ్చిన వినతులు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను గుర్తించి అత్యవసర ప్రాంతాల్లో పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ, సమస్యలు లేని ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మెట్రో ట్రక్ పార్క్ భూమి వేలాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ప్రెస్‌మీట్

మా గ్రామం -- మా భూమి -- మాకే సొంతం అంటూ నినాదం




కూకట్‌పల్లి, నవంబర్ 2 (మీడియా టుడే): కూకట్‌పల్లి గ్రామంలోని మెట్రో ట్రక్ పార్క్‌లో ఉన్న 3.15 ఎకరాల స్థలాన్ని వేలం వేసి విక్రయించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ భూమిని కాపాడుకునేందుకు పోరాటం చేస్తామని, “మా గ్రామం -- మా భూమి -- మాకే సొంతం” అనే నినాదంతో ప్రభుత్వంపై పోరాటం చేస్తామని తెలిపారు.కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో దయారిగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామానికి సంబంధించిన భూమిని వేలం వేయాలనే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ కార్యదర్శి ప్రభాకర్, సీనియర్ నాయకులు రాజేష్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ములుగు ఆనందరావు, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అర్జున్ రావు, మాణిక్యం, నర్సింగ్ రావు, నాగరాజు, వెంకటేష్, ఆగమయ్య, యాదగిరి, సురేష్, ఫయాజ్, శేఖర్, దశరథ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దయారిగూడ, ప్రకాష్ నగర్, విజ్ఞానపురి, ప్రశాంతినగర్, మైత్రీనగర్ కాలనీల సొసైటీ ప్రతినిధులు, స్థానికులు హాజరయ్యారు.

ఫోర్జరీ సంతకాలతో భూమి పట్టపై ప్రజావాణిలో ఫిర్యాదు

పరిశీలించి న్యాయం చేయాలని బాధితుడు వీరయ్య అధికారులను కోరారు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2



సైదాపూర్ మండలం ఆరేపల్లి చెందిన బాగోతం వీరయ్య తన ఇంటి స్థలం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 522(ఆ)00 6 ఆరు గుంటల ఇంటి స్థలం తన వాటకు రావలసిన రెండు గుంటల భూమి తనకు తన తండ్రికి తెలియకుండా తన సొంత సోదరుడే తప్పుడు సంతకాలు చేసి భూమి పట్టా చేసుకున్నాడని మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసుకున్నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ నా సంతకం లేకుండానే నాకు రావాల్సిన రెండు గుంటల భూమిని పట్టా చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు, తన సంతకాలు గాని తన తండ్రి యొక్క సంతకాలు గాని లేని కారణంగా ఫోర్జరీ సంతకాలు చేసి అధికారులను తప్పుదోవ పట్టించి నాకు చెందవలసిన భూమిని అతని పేరు మీద పట్టా చేసుకున్నాడని వెంటనే అట్టి పట్టాను రద్దు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు బాగోతం వీరయ్య ఆవేదనను తెలిపాడు

నవంబర్ 4న కరువు పీడిత ప్రాంతాలను పరిశీలించడానికి సిపిఐ రాష్ట్ర బృందం రాక

జిల్లా కార్యదర్శి ఎస్.ఎండీ. ఫయాజ్ వెల్లడి



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 2): రాష్ట్రంలో ఏర్పడ్డ తీవ్ర కరువు ప్రాంతాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కరువు పరిశీలన బృందం ఈనెల నాలుగో తేదీన నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించిన ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వం 13 జిల్లాలనే కరువు జిల్లాలుగా ప్రకటించినది కానీ జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి కరువు పీడిత ప్రాంతాలపై ఒత్తిడి పెంచి కరువు పీడిత ప్రాంతాలలో ప్రత్యేక ప్యాకేజీల ద్వారా ఆదుకునేలా కార్యక్రమాల రూపొందించుకోవడానికి ఈ కరువు పరిశీలన బృందం పర్యటన ఉందని ఫయాజ్ తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున నీటిపారుదల ప్రాజెక్టులు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించుకొని ప్రభుత్వాల తీరు వల్ల నేడు జిల్లా కరువు కౌగిలిలో నలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కరువు పరిశీలన బృందంలో సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, ఇతర సిపిఐ రాష్ట్ర నాయకులు, రైతు సంఘం,వ్యవసాయ, కార్మిక సంఘం,ఇతర ప్రజా సంఘాల జిల్లా నాయకులు, జిల్లా కార్యవర్గం కౌన్సిల్ సభ్యులందరూ పాల్గొంటారని ఫయాజ్ వివరించారు.

ఫరహాబాద్ సఫారీకి పెరుగుతున్న ఆదరణ

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 2):



అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండల పరిధిలో గల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఫరహాబాద్ వద్ద అటవీశాఖ నిర్వహిస్తున్న సఫారీకి పర్యాటకుల ఆదరణ పెరుగుతుంది. అక్టోబర్ 1 న పున: ప్రారంభమైన సఫారీ ని నెల రోజుల్లోనే 3,716 మంది సఫారీ వాహనాల్లో ప్రయాణించి నల్లమల్ల దట్టమైన అటవీ ప్రాంతం ప్రకృతి అందాలు, వన్యప్రాణుల సందర్శన పర్యాటకులను ఆకట్టుకున్నాయి. అటవీశాఖ ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయడంతో ఫరహాబాద్ పర్యాటక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు పొందుతుంది.

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: ఎంవీఐ జిలానీ షేక్

కోదాడ, నవంబర్ 02 (మీడియా టుడే)–:



తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాల ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలానీ షేక్ సూచించారు. రహదారులపై నీరు నిలిచే అవకాశం ఉన్నందున వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా లారీ అసోసియేషన్లు, రవాణా సంస్థలు, మోటార్ క్యాబ్ యూనియన్లు, ఆటో యూనియన్లు, పాఠశాల బస్సుల యజమానులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలుల సమయంలో అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, ప్రయాణానికి ముందు రహదారుల పరిస్థితులను పరిశీలించాలని లారీ యజమానులకు తెలిపారు.ఆటోలు, క్యాబ్ డ్రైవర్లు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ఇతర వాహనాలకు తగినంత దూరం పాటించాలని, వర్షం కారణంగా దృశ్యమానత తగ్గినప్పుడు హెడ్‌లైట్లు ఉపయోగించాలని సూచించారు. పాఠశాల బస్సుల యజమానులు బ్రేకులు, టైర్లు, వైపర్లు, లైట్లను ముందుగానే తనిఖీ చేసుకోవాలని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అలాగే వరద నీరు ప్రవహిస్తున్న రహదారులపై వాహనాలను నడపవద్దని, ప్రమాదకర ప్రాంతాల్లో ప్రయాణాలు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సాధారణ వాహనదారులకు సూచించారు. జిల్లా యంత్రాంగం జారీ చేసే అధికారిక సూచనలు పాటిస్తూ ప్రజలు, వాహన యజమానులు రహదారి భద్రతకు సహకరించాలని ఎంవీఐ జిలానీ షేక్ కోరారు.

మద్యం తాగి వాహనాన్ని నడపవద్దు

మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు-సరైన పత్రాలు లేకపోతే బండిని సీజ్ చేస్తాం..

త్రిబుల్ రైడ్ పై వెళ్లడం శ్రేయస్కరం కాదు..

జగిత్యాల మీడియా టుడే-నవంబర్ 2



జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల భావి వద్ద జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో డ్రంక్ ఆండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.. త్రిబుల్ రైడ్ మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పట్టుకొని వారికి అపరాధ రుసుము (చాలను)విధించారు.. ఎవరు కూడా సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదని అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అలా చేసినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని , అంతేకాకుండా తల్లిదండ్రులు ఎవరు కూడా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అలా చేయడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని అలా చేసినట్లయితే తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఎస్సై మల్లేష్ అన్నారు

అక్రమ బోర్లు, అక్రమ కరెంట్ ట్రాన్స్ఫార్మర్ల గురించి ఎంపీడీవో కి వినతి పత్రం




మీడియా టుడే : హాలియా టౌన్,ఇబ్రహీంపేట గ్రామములినల్లగొండ బ్యూరో

2/11/26 రోజున ఇబ్రహీంపేట గ్రామంలోని ప్రభుత్వ చేరువు భూమిలో అక్రమ బోర్లు మరియు అక్రమ కరెంటు ట్రాన్స్ఫార్మర్ల గురించి అనుముల మండల ఎంపీడీవో గారికి గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇవ్వనైనది. విషయం: ఇబ్రహీంపేట గ్రామంలోని ప్రభుత్వ చెరువు చలక భూమి సర్వే నెంబర్లు ఎకరాలు విస్తీర్ణం: 16 – 7.24, 17 – 11.3068 – 7.38,మొత్తము 27.120 ప్రభుత్వ చెరువు భూమి 27 ఎకరాల 12 గుంటలు గల ప్రభుత్వ భూమిని గత సంవత్సరంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం పోలీస్ బందోబస్తు నడుమున ప్రభుత్వ చెరువు భూమికి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయడం జరిగినది అయినను భూ కబ్జాదారుడైనటువంటి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఒకటో వార్డు కౌన్సిలర్ అయినటువంటి నల్లబోతు వెంకటయ్య ఎ/ఆ పోశయ్య గారు మళ్లీ యధావిధిగా సాగు చేసుకునే తీరు గ్రామ ప్రజలకు అర్థం కావట్లేదు దేశమంతా ఎల్ నినో ప్రభావంతో తీవ్ర సంక్షోభం కరువు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో కరెంటును మరియు నీరును అనుమతులు లేకుండా అక్రమంగా ఐదు బోర్లు(5) మరియు ఒక్క చిన్న చెరువు కుంట ద్వారా రెండు మూడు పై మోటర్లు ద్వారా నీటిని వాడుతూ అక్రమంగా దొంగ ట్రాన్స్ ఫార్మర్ 50 ఎఒ(10 మోటార్లు లాగే ట్రాన్స్ఫార్మర్) లు పెట్టి ప్రభుత్వ భూమిలో బోర్లు వేసి కరెంటును వాడుకుంటున్న వ్యక్తి బిఆర్ఎస్ పార్టీ మాజీ 1వ వార్డ్ కౌన్సిలర్ అయినటువంటి నల్లబోతు వెంకటయ్య ఎ/ఆ పోశయ్య గారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు రెవిన్యూ శాఖ అధికారులు లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని మనవి. ఒక ప్రభుత్వ భూమిలో ఎవరి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా విద్యుత్ అక్రమంగా వాడుకుంటూ ప్రభుత్వానికి లక్షల రూపాయలు గండి కొడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోకపోవడం అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులను తప్పుదోవ పట్టించినందుకు ప్రభుత్వ అనుమతి లేకుండా కరెంటు వాడుకుంటున్న వ్యక్తిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఇబ్రహీంపేట గ్రామంలో ప్రభుత్వ చెరువు భూమిని అక్రమంగా సాగు చేసుకుంటూ అందులో విద్యుత్ స్తంభాలను, మోటార్లను, ట్రాన్స్ ఫార్మర్ లను అధికారులను తప్పుదోవ పట్టించి వాడుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వ భూమిలో అధికారులు అనుమతులు ఇవ్వకుండానే సదరు వ్యక్తి అందులో వ్యవసాయ బోర్లు, విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్లు వేసి బహిరంగంగా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ సాగిస్తున్న అక్రమ సాగుపై అధికారులు నోరు మెదపక పోవడానికి కారణాన్ని గ్రామస్తులకు తెలియజేయాల్సి ఉంది. ఎవరు అనుమతిస్తే సదరు వ్యక్తికి విద్యుత్తు వాడుకునేందుకు సహకరిస్తున్నారు చెప్పాల్సిన బాధ్యత అధికారులైన మీ పైన ఉంది.దీనిపై మండల వీ=ా గారు అక్రమంగా సాగు చేసుకుంటున్న భూకబ్జాదారుడుపై విద్యుత్తును వాడుకుంటున్న సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

ఆకాశంలో ఆపద్బాంధవుడు

- గాల్లోనే 15 నిమిషాల వైద్య పోరాటం
- విమానంలో అస్వస్థతకు గురైన ప్రయాణికుడికి అత్యవసర వైద్యం
- డాక్టర్ మట్టా దయానంద్ మానవీయ స్పందన



మీడియా టుడే / సత్తుపల్లి – నవంబర్ 2

వైద్య సేవలకు ఆసుపత్రులే హద్దులు కావని.. ఆపద ఎక్కడ ఎదురైనా ఆదుకునే మనసే అసలైన వైద్య ధర్మమని సత్తుపల్లి నియోజకవర్గ ప్రముఖ వైద్యులు, రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మరోసారి నిరూపించారు. విమాన ప్రయాణంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురైన ఓ ప్రయాణికుడికి సుమారు 15 నిమిషాల పాటు శ్రమించి అత్యవసర వైద్యసేవలు అందించి ప్రాణభరోసా కల్పించారు .ఆకాశయానంలో అపద్బాంధవుడిగా నిలిచి తోటి ప్రయాణికుల ప్రశంసలు అందుకున్నారు.ఢిల్లీ నుంచి అరకు వెళ్తున్న విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణిస్తున్న సమయంలో ఓ వ్యక్తి అకస్మాత్తుగా అస్వస్థతకు గురికావడంతో విమానంలో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితిని గమనించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించారు. వైద్యుడిగా తన అనుభవాన్ని ఉపయోగిస్తూ బాధితుడికి అవసరమైన వైద్య సహాయం అందించారు.సుమారు 15 నిమిషాల పాటు శ్రమిస్తూ ప్రయాణికుడి పరిస్థితిని పర్యవేక్షించి, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలతో అవసరమైన చికిత్స అందించారు. ఆయన చూపిన చొరవ, సమయస్ఫూర్తి, వైద్య నైపుణ్యం ఆపదలో ఉన్న ప్రయాణికుడికి అండగా నిలిచాయి. విమానంలోనే వైద్యుడిగా తన బాధ్యతను నిర్వర్తించిన ఆయన సేవాభావాన్ని తోటి ప్రయాణికులు అభినందించారు. సాధారణంగా ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో ఆందోళనకు గురికావడం సహజం. కానీ ఎక్కడ ఉన్నా వైద్య ధర్మాన్ని మరువకుండా బాధితుడికి అండగా నిలవడం డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మానవతా దృక్పథానికి అద్దం పడుతోంది.వైద్య వృత్తి అంటే కేవలం ఆసుపత్రిలో చికిత్స అందించడమే కాదు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి ప్రాణభరోసా కల్పించడం కూడా. నేలపై అయినా నింగిలో అయినా సేవ చేయడమే తన ధ్యేయమని ఈ ఘటనతో డాక్టర్ మట్టా మరోసారి చాటిచెప్పారు. ఆయన చూపిన మానవత్వం, సేవా నిరతిపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.ఆపదకు ఎల్లలు లేవు.వైద్య ధర్మానికి హద్దులు లేవు. నింగిలోనూ ప్రాణాలు కాపాడే వైద్యుడే నిజమైన అపద్బాంధవుడు అంటూ ప్రశంసలు వెల్లువ.

ఎర్రవల్లిలో గులాబీ జెండా రెపరెపలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

ఎర్రవల్లిలో బిఆర్ఎస్ కు నూతన ఉత్సాహం.గ్రామ అధ్యక్షుడిగా గోదా ఆంజనేయులు

మర్కుక్ నవంబర్ 02(మీడియా టూ డే)

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయాన్ని సోమవారం రోజు ఘనంగా ప్రారంభించారు.భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎఫ్ డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.ముందుగా వంటేరు ప్రతాపరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా గోదా ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వంటేరు ప్రతాపరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు గోదా ఆంజనేయులు గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతోకలిసి కార్యకర్తల సమక్షంలో నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉంది. గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గోదా ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయం.ఎర్రవల్లి గ్రామ అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పని చేయాలి. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలి. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే మన లక్ష్యం అని అన్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడు గోదా ఆంజనేయులు మాట్లాడుతూ నన్ను గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ పెద్దలకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా గ్రామాభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాయకులతో కార్యకర్తలతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరితో కలిసి ముందుకు వెళ్తాను. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి.మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ జడ్పీటీసీ మంగమ్మ



రామచంద్రం రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజ్ ఉప సర్పంచ్ సబితా కరుణాకర్ , వార్డు సభ్యులు కుంట శీను, బత్తుల పద్మా నగేష్ యూత్ వింగ్ అధ్యక్షులు ముక్కిడి గణేష్,పార్టీ నాయకులు ,చితకాయల స్వామి కార్యకర్తలు, గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి గీసుమల్లేశం ,కుంట బాలచంద్రం, కొమురయ్య, శ్రీశైలం, యాదగిరి, మంకేష్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు పట్టభద్రుల ఓటుతో గుణపాఠం చెప్పాలి

నిరుద్యోగులను, విద్యార్థులను, రైతులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

కోదాడ నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఓటరు నమోదుపై అవగాహన మరియు సమీక్ష సమావేశం

కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, నవంబర్ 02 (మీడియా టుడే)–:


కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన సమీక్ష మరియు పత్రికా విలేకరుల సమావేశం కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నివాసం నందు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఖమ్మం –నల్గొండ–వరంగల్ జిల్లాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఎన్నికల పరిశీలకులు తిప్పన విజయ సింహారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం–నల్గొండ–వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటు నమోదు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, గత నాలుగు వారాలుగా పార్టీ శ్రేణులు ప్రతి ఇంటి తలుపు తట్టి ఓటర్లను చైతన్యపరిచారని, గత ఉప ఎన్నికల్లో మొత్తం 4,65,000 ఓట్లు నమోదు కాగా, ఈసారి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల చొరవతో ఆ సంఖ్య ఇప్పటికే 5 లక్షలు దాటిందని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలో గతంలో 13,780 పైచిలుకు ఓట్లు ఉండగా, 2023 అక్టోబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయిన వారికి అవకాశం కల్పించడంతో అదనంగా మరో 2 నుంచి 3 వేల ఓట్లుపెరిగి, మొత్తం 17 వేల ఓట్ల వరకు చేరే అవకాశం ఉందని అంచనా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరుద్యోగులు, విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వారిని పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, సింగరేణి, ప్రైవేట్ ఉద్యోగులు, ఆర్టిజన్లకు ఎలాంటి భద్రత లేకుండా పోయిందని, అలాగే రైతులకు కరెంట్, సాగునీరు, కనీసం యూరియా కూడా దొరకని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. గత మూడేళ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు లేవని, జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని, కేసీఆర్ తెచ్చిన గురుకుల వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మిగిలి ఉన్న ఈ కొద్ది రోజుల్లో విద్యావంతులు, మేధావులు ఫారం–18 నింపి తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరుతూ, ప్రస్తుత రాక్షస పాలనను అంతమొందించడానికి పట్టభద్రులు తమ ఓటును అస్త్రంగా వాడుతూ ఒక నిశ్శబ్ద విప్లవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి, భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వారికి ప్రజాదరణ లేదని స్పష్టం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

మురాసు తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాలు, ఈదురుగాలులు -పిడుగుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 2): భారత వాతావరణ శాఖ (ఐఎండి) జారీ చేసిన హెచ్చరికల ప్రకారం మురాసు తుపాను ప్రభావంతో నాగర్‌కర్నూల్ జిల్లాలో నవంబర్ 2వ తేదీ ఉదయం 8:30 గంటల నుంచి నవంబర్ 3వ తేదీ ఉదయం 8:30 గంటల వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. నవంబర్ 3, 4 తేదీల్లో ఎల్లో అలర్ట్ ఉన్నట్లు పేర్కొన్నారు. మురాసు తుపాను నవంబర్ 2వ తేదీ రాత్రి 11:30 గంటల నుంచి నవంబర్ 3వ తేదీ తెల్లవారుజామున 4 గంటల మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీ మధ్యాహ్నం నుంచి ఈదురుగాలుల తీవ్రత పెరిగి, రాత్రి నుంచి నవంబర్ 3వ తేదీ మధ్యాహ్నం వరకు గంటకు 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగ్‌ల కింద ఆశ్రయం పొందవద్దని, పిడుగులు పడే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. రైతులు వ్యవసాయ పనుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని తెలిపారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయరాదని



సూచించారు. సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.అత్యవసర సేవల కోసం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్08540– 230201 నెంబర్కు సంప్రదించాలని కోరారు.జిల్లా ప్రజలు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కోరారు.

ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ కలెక్టరేట్ మీడియా టుడే
సబ్ ఎడిటర్ నవంబర్ 02, 2026

ఉద్యోగులంతా విధి నిర్వహణతో పాటుగా తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లో, ఉద్యోగుల కోసం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్లోని అధికారులు, ఉద్యోగులంతా వైద్య శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు చేసుకునేలా చూడాలన్నారు. మనకు తెలియకుండానే మనలోపల ఎన్నో అనారోగ్య సమస్యలు ఉండే అవకాశం ఉందని, ముందుగానే పరీక్షలు చేసుకొని అనారోగ్య సమస్యలు తెలుసుకోవడం ద్వారా ఎంతో మేలు ఉంటుందన్నారు. తగిన మందులు, జాగ్రత్తలు, జీవనశైలిలో మార్పుల ద్వారా మంచి ఆరోగ్యకర జీవితాన్ని పొందవచ్చునని చెప్పారు. ఎవరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని వివరించారు. ప్రతి రోజు శారీరక వ్యాయామాలు, యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.కలెక్టరేట్ ఉద్యోగులంతా రక్త పరీక్షలు పూర్తి చేసుకునే వరకు వైద్య శిబిరం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అధికారులకు సెలవులు రద్దు

క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలి.

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 2)

భారీ వర్షాలు అనే పద్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నామని క్షేత్రస్థాయిలో నిరంతరం అందుబాటులో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ హేమంత్, కేశవ్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన 24 గంటల కంట్రోల్ రూమ్ నంబర్ 98667-56825,మురసు తుపాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని,మురసు తుపాను ప్రభావంతో జిల్లాలో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు.

గ్యాస్ లీకేజీ బాధిత కుటుంబానికి మౌలానామైబుబి చారిటబుల్ ట్రస్ట్- మేము సైతం ఆపన్న హస్తం

చిలుకూరు,నవంబర్ 2 మీడియా టుడే

చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో ఇటీవల గ్యాస్ లీకేజీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన నిరుపేద కుటుంబానికి మౌలానా మైబుబి చారిటబుల్ ట్రస్ట్ (ఎంసిటి) – మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఆపన్న హస్తం అందించింది.గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం గుంజ వెంకటమ్మ, కుమారుడు శివ నివాసంలో గ్యాస్ లీకేజ్ కావడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి మానవతా దృక్పథంతో స్పందించిన ఎంసిటి– మేము సైతం టీం, బేతవోలు గ్రామ సర్పంచ్ వట్టికూటి నాగయ్యతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసి ధైర్యం చెప్పింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మధునా నాగుల్ పాషా మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మా సంస్థ లక్ష్యం. బాధిత కుటుంబానికి అండగా ఉంటాం.రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబానికి ఇలా జరగడంతో చాలా బాధాకరం గ్రామాల్లో గ్యాస్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాతంగి నవీన్ గౌరవ సలహాదారులు షేక్ నాగుల్ పాషా, ఉపాధ్యక్షులు పెండెం నరేష్, ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల రవి, మాతంగి సైదులు, సహాయ కార్యదర్శులు రెడపంగు సైదులు, జలగం లక్ష్మణ్, సాంస్కృతిక విభాగం మాతంగి ఉపేందర్, సోషల్ మీడియా కన్వీనర్



బచ్చలకూరి సందీప్, కార్యవర్గ సభ్యులు మస్తాన్, ఖైఫ్, శివ, వెంకీ విరాట్, వార్డు మెంబర్ మండవ వీరబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



మీడియా టుడే టీవీ రమణ

మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు అధ్యక్షతన ప్రశాంత్ నగర్ 6వ డివిజన్లో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది..ప్రశాంత్ నగర్: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు.ఈరోజు ప్రశాంత్ నగర్ 6వ డివిజన్లో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు, కూరాకుల వలరాజ్, జ్యోతి రెడ్డి, మాజీ సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కోలేటి రాధా, పొదిలా నాగరాజు, మల్లెం పాటి శ్రీను, కిరణ్, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. డివిజన్ పరిధిలోని ప్రతి అర్హులైన పట్టభద్రుడిని గుర్తించి, వారికి అవసరమైన అవగాహన కల్పించి, ఓటరుగా నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని కోరారు.ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన పట్టభద్రులందరికీ ఈ ప్రక్రియపై అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.గౌరవ మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి అని సూచించారు

అస్మిత రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు గీతాంజలి విద్యార్థినిలు

వర్చువల్‌గా అభినందించిన గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డా. వేములపల్లి సుబ్బారావు

నర్సంపేట, నవంబర్ 2(మీడియా టుడే న్యూస్)



తెలంగాణ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 4, 5 తేదీలలో సంగారెడ్డి జిల్లాలోని వోక్సెన్ యూనివర్సిటీలో నిర్వహించనున్న అస్మిత తెలంగాణ రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడా పోటీలకు గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థినిలు ఎంపికయ్యారు. మద్దుకూరి గాయత్రి, బానోతు శ్వేశ్వేక, మేడబోయిన హర్షిత, ఎల్లందుల వెన్నెల, మందాల స్నిగ్ధ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, వ్యవస్థాపకులు డా. వేములపల్లి సుబ్బారావు విద్యార్థినిలను వర్చువల్‌గా అభినందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు, మహిళలను క్రీడారంగంలో ప్రోత్సహించి అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రీడాశాఖల ఆధ్వర్యంలో ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా అస్మిత క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు విద్యతో పాటు క్రీడారంగంలోనూ రాణించాలనే లక్ష్యంతో పాఠశాలలో బాలికలకు ప్రత్యేక క్రీడా శిక్షణ తరగతులు అందిస్తున్నామని పేర్కొన్నారు.గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థినిలు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికై పాల్గొనడం అభినందనీయమని, పోటీల్లో క్రమశిక్షణతో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గీతాంజలి డిజి స్కూల్ అడ్వైజర్ రంగనాథ్, ప్రిన్సిపల్ జంగా సింహాద్రి, అకాడమిక్ డీన్ గంధం స్వాతి దేవేందర్, హెచ్‌ఆర్ రాయబోస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యాట రవికుమార్ ముదిరాజ్, వర్స అఖిల, ఉదయ్, దినేష్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనీ వినతి

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 2):

అంగన్వాడీ టీచర్స్ అండ్,హెల్ పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నాగర్ కర్నూల్ జిల్లా రెవెన్యూ అధికారి పండుకు సోమవారం అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ సాయి లీల వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బిజ్జా శ్రీనివాసులు, మారేడు శివశంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో (ఐసిడిఎస్) పరిధిలో అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, గర్భిణులు, బాలింతలకు సేవలు అందించడం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడం వంటి కీలకమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని . అయినప్పటికీ, వారు తక్కువ వేతనాలు, పెండింగ్ బిల్లులు, అదనపు విధుల భారం, ఇతర సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ ఉ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 2, సోమవారం అన్ని జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించి, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని.అంగన్వాడీ కేంద్రాల సేవలకు ఆటంకం కలగకుండా టీచర్స్ను బిఎల్ఓ లను విధుల నుండిమి నహాయించాలని .అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని .అంగన్వాడీ సిబ్బందికి పీఫ్ సౌకర్యం, హెల్త్ కార్డులు, రూ.25 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని .అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు నెలకు రూ.10,000 పెన్షన్ అందించాలని . అంగన్వాడీ కేంద్రాల వ్యవస్థకు నష్టం కలగకుండా ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని. అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,ఐసిడిఎస్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి.అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ను పెండింగ్లో ఉన్న టి ఎ, డి ఎ బకాయిలను చెల్లించాలని . పదవీ విరమణ చేసిన అంగన్వాడీ సిబ్బందికి రావాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే చెల్లించాలి 2023లో సమ్మె కాలంలోని కేసులనుఎత్తివేయాలి.అర్హత, సర్వీసు



అనుగుణంగా గ్రేడ్-2 సూపర్వైజర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు బిజ్జా శ్రీనివాసులు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, అంగన్వాడి టీచర్, హెల్పర్స్ జిల్లా నాయకురాలు ఏం సువర్ణ, సులోచన ఏ, ఊసమ్మ ఏ, రాము సాగర తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి
అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ కలెక్టరేట్ మీడియా టుడే
సబ్ ఎడిటర్ నవంబర్ 02, 2026

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలి

మొబైల్ యాప్ ద్వారా రైతులకు స్వీయ నమోదు సౌకర్యం

ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలి -జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి.



ములుగు జిల్లా నవంబర్02(మీడియా టుడే)

జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకొని ఫార్మర్ ఐడీ పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సూచించారు. ఇంకా నమోదు చేసుకోని రైతులను గుర్తించి, నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అగ్రిస్టాక్-- ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటుపై జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావుతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్ జి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్. మహేందర్ జి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫార్మర్ రిజిస్ట్రీ, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్‌గా, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ ఐడీ పొందేలా కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఫార్మర్ ఐడీ వివిధ శాఖల సేవలను పొందేందుకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే అంశంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి లేదా మీసేవ కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవచ్చని వివరించారు.తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ ద్వారా రైతులు స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మొబైల్ యాప్ ద్వారా స్వీయ నమోదు చేసుకునే విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు.స్వీయ నమోదు విధానానికి సంబంధించిన వీడియోను వివిధ శాఖల అధికారులు, రైతుల వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా పంచుకోవాలని సూచించారు. ఇంకా నమోదు చేసుకోని ప్రతి రైతుకు సమాచారం చేరవేసి, ఫార్మర్ రిజిస్ట్రీ నమోదులు పెరిగేలా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల దరఖాస్తుకు చివరి తేదీ: 06 నవంబర్ 2026


మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (నవంబర్ 2):



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూర్ మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం జరుగుతుందని కావున పట్టభద్రులు వెంటనే దరఖాస్తు చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ సమాచారాన్ని ఇతర పట్టభద్రులకు అందరు షేర్ చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు వేనెపల్లి హనుమంతరావు సూచించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకువసరమైన పత్రాలు:- డిగ్రీ సర్టిఫికెట్ / ప్రొవిజనల్ సర్టిఫికెట్ / మార్కుల మెమో,ఆధార్ కార్డు లేదా ఇతర నివాస ధృవీకరణ పత్రం. పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకొని రావాలని పట్టభద్రులకు సూచించారు.

ప్రజావాణిలో ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదవాళ్ళకే అందించాలి

ఎలాబోతారం గ్రామ ప్రజలు ప్రజావాణిలో ఆవేదన




మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2

కరీంనగర్ జిల్లా మండల కేంద్రంలోని ఎలాబోతారం గ్రామానికి చెందిన జంగోని తిరుమల మారబోయిన స్వరూప ములుగు శంకరన్న రావుల మమత రావుల చందన మహిళలు మండల పరిషత్ కార్యాలయం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని పలువురు లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైనప్పటికీ తమకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇళ్లు వస్తాయని ఆశతోఎదురుచూస్తున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. తమ సమస్యనుఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వార్డు సభ్యులు గ్రామస్తులు ప్రజావాణికి పెద్ద ఎత్తున తరలివచ్చారు.

దివ్యాంగ విద్యార్థులకు క్రీడా పోటీలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2

సైదాపూర్ మండల కేంద్రంలోనిదివ్యాంగ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సైదాపూర్ మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో మండల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి శ్రీ జగదీశ్వర్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగ పిల్లల్లో అద్భుతమైన ప్రతిభ, సృజనాత్మకత, అసాధారణమైన సామర్థ్యాలు దాగి ఉంటాయని, వారికి తగిన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు కూడా అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధించగలరని పేర్కొన్నారు. వైకల్యం అనేది వారి ప్రతిభకు అడ్డంకి కాకూడదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ దివ్యాంగ విద్యార్థులను ఆదరిస్తూ, ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణను ఎంపొందిస్తాయనితెలిపారు .గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థి ఉత్సాహంగా పోటీల్లోపాల్గొనడం, అభినందనీయమని పేర్కొన్నారు.ఈ పోటీల్లో దివ్యాంగ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభను చూసి అతిథులు, తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భూక్య యాదగిరి, తహసీల్దార్ శ్రీ గుర్రం శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి కట్టా రవీంద్ర చారి,వెనకెపల్లి సర్పంచ్ మునిపాల సునిత , సైదాపూర్ సర్పంచ్ మునిగంటి స్వప్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఐఇఆర్‌పీ వెంకటేష్, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మీడియా టుడే

మంగళవారం, నవంబర్ 3, 2026

హైదరాబాద్‌లో ఒంగోలు జాతి పునరుద్ధరణ అవగాహనా కార్యక్రమం

జిల్లా నుండి హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య



కోదాడ, నవంబర్ 02 (మీడియా టుడే)–:
తెలుగు రాష్ట్రంలో ఉద్భవించి క్రమానుసారంగా అంతరిస్తున్న ఒంగోలు జాతి పునరుద్ధరణకు హైదరాబాద్ లోని దక్షిణ భారత హిందూ ప్రసార సభ ప్రాంగణంలో నిర్వహించిన " ఒంగోలు జాతి అవగాహనా " కార్యక్రమానికి హాజరైన కోదాడ అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య . తెలంగాణ రాష్ట్ర పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అదనపు డైరెక్టర్ డా బి సుబ్బారాయుడు ముఖ్య అతిథి గా హాజరైన ఈ కార్యక్రమాన్ని పద్మశ్రీ పురస్కార గ్రహీత రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ మరియు రైతునేస్తం సంపాదకులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు తమ మాతృమూర్తి జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి 70 మంది పశువైద్యులు హాజరవగా ఒంగోలు జాతి పై అపారమైన అనుభవశాలులు విశ్రాంత పశువైద్యులు మండపేట డా.విజయకుమార్ శర్మ, పుస్తక రచయిత డా రామ్మోహన్ లు లక్షల విలువ చేసే ఒంగోలు జాతి ప్రాధాన్యాన్ని, తొమ్మిది నలుపులు, 7 మచ్చలు , తొమ్మిది సుడులు వాటి ప్రభావం అవి అంతరించిన తీరు, ఇతరదేశాల్లో జన్యు సంక్రమణ ద్వారా మాంసం జాతి గా మార్చిన విధానం, భవిష్యత్లో ప్రజారోగ్యానికి ఒంగోలు జాతి పునరుద్ధరణపై కూలంకషంగా వివరించారు. ఆసియాలోనే అతిపెద్ద పశువుల సంత గల కోదాడ లో శని ఆదివారాల్లో వందల సంఖ్యలో ఒంగోలు గిత్తల క్రయ విక్రయాలు జరుగుతున్నాయని, ప్రజారోగ్యం పై రోజురోజుకూ ప్రాధాన్యం పెరుగుతున్న క్రమములో వాటిని మనప్రాంతములోనే సంరక్షించి లబ్ధిపొందడానికి తోటలు, చిన్న పాటి కమతాలు, ఇళ్లలో స్థలాలు ఉన్నవారు కనీసం ఒకటో రెండో ఒంగోలు దూడలను పెంచుకునేలా ప్రోత్సహించాలని వక్తలు సూచించారు ఒంగోలు ఆవు/ కోడెల అద్భుత శక్తి సామర్థ్యాలను వివరిస్తూ గిత్తల మూపురం సాక్షాత్తు శివలింగ నిక్షిప్తంగా సూర్యకాంతి వేడిని ఒడిసిపట్టి అది దేహాన్ని ఇబ్బంది పెట్టకుండా గరిష్ఠంగా 55 డిగ్రీల వేడిని సైతం తట్టుకునే ఏకైక జీవి ఒంగోలు జాతి అన్నారు. అలాగే వాటి మూత్రం పేడ ల విశేష ఔషధ లక్షణాలను వివరిస్తూ ఒక స్పూన్ ఆవునెయ్యిలో బియ్యం తడిపి ఇంట్లో కాలిస్తే/ ధూపం వేస్తే ఒక టన్ను ఆక్సిజన్ విడుదల అవుతుందని, దేవాలయాల్లో సైతం అధిక సంఖ్యలో భక్తుల వలన కార్బండైక్సైడ్ పెరిగినా ఆవునెయ్యి దీపాలవలన ఆక్సిజన్ పెరిగి భక్తులకు సఫొకేషన్ లేకుండా కాపాడుతుందని, ఆవుపేడ తో కలాపి చల్లడం ద్వారా ఇంట్లోకి జబ్బులు రాకుండా అరికడుతుందని, గోవుల పేడ ఇండ్లలో గోడలకు తడకలుకు పిడకలుగా వేయడంద్వారా అతినీలలోహిత కిరణాలు ఇంట్లోకి రాకుండా అడ్డుకుంటాయని, ఆవుపేడ నెయ్యితో చేసిన ఊదు కడ్డీలను వెలిగిస్తే ఇంటి చుట్టూ తక్షణ కవచం లా "ఆరా " ని ఏర్పాటు చేస్తూ నిరంతరం కుంటుంబాలకు రక్షణగా ఉంటుందని తెలియజేశారు. మన వద్ద పుట్టి పాలు దేశాల్లో ప్రాచ్యం పొందుతున్న ఒంగోలు జాతిని తిరిగి మన వద్ద విరివిగా పునరుద్ధరించడానికి పశువైద్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సహకారంతో రైతులకు అవగాహన కల్పించి ఒంగోలు పశువుల ను పెంపొందిస్తూ ఆరోగ్యానికి ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ మంచిలాభాలు ఆర్జించేలా కృషి చేయాలని అదనపు డైరెక్టర్ డా బి సుబ్బారాయుడు దిశానిర్దేశం చేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ తో పాటు జిల్లా నుండి ఒంగోలు జాతి అవగాహనా కార్యక్రమానికి హాజరైన పశువైద్యులు డా వీరారెడ్డి, డా శ్రీనివాస్ రెడ్డి, డా మధు, డా సురేంద్ర, డా సురేష్ డా శంకర్

'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొన్న మోతె శోభన్ రెడ్డి

- ఉద్యమకారులకు సముచిత గుర్తింపు కల్పించాలని డిమాండ్
- తెలంగాణ ఉద్యమ త్యాగాలను భావితరాలకు తెలియజేయాలి



మీడియా టుడే,న్యూఢిల్లీ, నవంబర్ 2:
తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతె శోభన్ రెడ్డి 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ సమీపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని కోరారు. ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాలను భావితరాలకు తెలియజేయడంతో పాటు వారి సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మోతె శోభన్ రెడ్డి ఆకాంక్షించారు.

నవంబర్ 15న నల్లగొండలో జరిగే ఏఐకేఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే ,నవంబర్ 02: రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట: నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభల సందర్భంగా 15న నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి,సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు.జాతీయ మహాసభల ప్రచారంలో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో రెడ్ బెలూన్లను ఎగురవేసి మహాసభల జయప్రదానికి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చించి,రైతుల హక్కులు,వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు.దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు,పంటలకు గిట్టుబాటు ధరలు,రైతుల రుణభారం,సాగు ఖర్చుల పెరుగుదల వంటి అంశాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.రైతాంగ ఐక్యతను చాటుతూ నవంబర్ 15న నల్లగొండలో జరిగే బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,రైతు సంఘం నాయకులు కందుల హనుమంతు,గొరిగే సోములు,బావండ్లపల్లి బాలరాజు,నీల అయిలయ్య,అప్పం సురేందర్,శానగొండ రాము,మార్త భూపాల్ రెడ్డి,జల్లెల మల్లేష్ పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోకు విశేష స్పందన

- సందర్శకులను ఆకట్టుకుంటున్న వివిధ రాష్ట్రాల చేనేత వస్త్రాలు
- భరతనాట్య ప్రదర్శనతో అలరించిన చిన్నారులు



మీడియా టుడే,ఉప్పల్, నవంబర్ 2:
ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహిస్తున్న స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోకు సందర్శకుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పోచంపల్లి చీరలు, డ్రెస్ మెటీరియల్స్, కాశ్మీరీ చీరలు, శాలువాలు, బెంగాలీ కాటన్ చీరలు, మంగళగిరి పట్టు, కాటన్ చీరలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఎక్స్‌పోలో భాగంగా సోమవారం శ్రీమతి లలిత వినోద్ శిష్య బృందం నిర్వహించిన భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. పుష్పాంజలి, మూషిక వాహన, కాలభైరవాష్టకం, నటేశ కౌతం, లింగాష్టకం, సరస్వతి నమోస్తుతే, భో శంభో తదితర అంశాలపై నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.నిత్య, సితార, సాగరిక, తమాన్వి, విద్యశ్రీ, రితిష, ఆద్య, అనన్యశ్రీ, పర్ణిక, దీక్ష, సౌమ్య తదితర చిన్నారులు తమ నృత్య ప్రతిభతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

అక్రమంగా పగిడిపల్లె చెరువులో మట్టి తరలింపుపై పట్టించుకోని అధికారులు

వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ ఎమ్మార్పీఎస్ డిమాండ్

ప్రజావాణిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



భూపాలపల్లి/ టేకుమట్ల మీడియా టుడే నవంబర్ 2
టేకుమట్ల మండలంలోని పగిడిపల్లె గ్రామ శివారులో ఉన్న చెరువులో మట్టిని తీసిన వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో టేకుమట్ల తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు. పగిడిపల్లె గ్రామ శివారులోని చెరువులో మట్టిని తీసి తరలించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరారు.చెరువులు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనవని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చెరువులో మట్టిని అనుమతులు లేకుండా తీసినట్లయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మట్టి తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, అధికారుల పర్యవేక్షణపై విచారణ చేపట్టాలని అధికారులను కోరారు.ప్రభుత్వ చెరువుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మారపల్లి మల్లేష్, రామ్ రామ్ చందర్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వారు పాల్గొని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ పాల్గొన్నారు

అధిక ధరకు బియ్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు

ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు - కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్ వార్నింగ్

ప్రభుత్వ నిర్దేశిత ధరలకు బియ్యం విక్రయాల అవుట్ లెట్ ను ప్రారంభించిన కలెక్టర్



నిజామాబాదు నవంబర్ 02(మీడియా టుడే (ప్రతినిధి):
అధిక ధరలకు బియ్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకు మించి అమ్మకాలు జరుపకూడదని సూచించారు. ఈ నిబంధనలను పాటించకుండా ప్రజలపై ధరల భారం మోపే వారిని ఎంతమాత్రంఉపేక్షించబోమని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు లోబడి బియ్యం విక్రయాలు జరిపేందుకు వీలుగా గజానన్ రైస్ మిల్ ఇండస్ట్రీ వారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గాంధీ గంజ్ కమాన్ గోశాల రోడ్ కు ఆనుకుని ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. బీ.పీ.టీ, హెచ్.ఎం.టీ తదితర రకాల బియ్యంను ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే మరికొంత తక్కువ ధరకే విక్రయాలు జరిపేలా ముందుకు రావడం పట్ల కలెక్టర్ గజానన్ ఇండస్ట్రీస్ యాజమాన్యాన్ని అభినందించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ప్రభుత్వం కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన జరిపేందుకు వీలుగా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని సూచించారు. నిర్ణీత ధరల కంటే అధిక రేట్లకు విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ వెల్లడించారు. 26 కిలోల బరువుతో కూడిన ప్రీమియం క్వాలిటీ బీ.పీ.టీ స్టీమ్ రైస్ బ్యాగ్ ను రూ.1510 లకు, హెచ్.ఎం.టీ రకం బియ్యం బస్తా రూ. 2030 చొప్పున అవుట్ లెట్ ద్వారా విక్రయాలు జరుపుతామని గజానన్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు హితెన్ భిమాని తెలిపారు. ఆధార్ కార్డును పరిశీలిస్తూ ఒక కుటుంబానికి నెలకు 26 కిలోలతో కూడిన ఒక బియ్యం బస్తా మాత్రమే విక్రయించేలా ఏర్పాట్లు చేశామని, దీనివల్ల ఏకమొత్తంలో కొనుగోళ్లకు ఆస్కారం లేకుండా అందరికీ నిర్ణీత ధరకు బియ్యం అందాలనే సదుద్దేశ్యంతో ఆధార్ కార్డు విధానాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమల్ కిషోర్, ప్రియాన్ భిమాని, రవీష్ తదితరులు పాల్గొన్నారు.

చిల్లర కాంటాలతో పత్తి రైతులను దోచుకుంటున్న మధ్య దళారులు

- పత్తి ధరల వ్యత్యాసంతో రైతులకు తీవ్ర నష్టం - - మార్కెట్లో వే బ్రిడ్జిలు పనిచేయకపోవడం సిగ్గుచేటు
- పత్తి క్వింటా 12వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలి - ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్
- ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ఏనుమాముల మార్కెట్ సందర్శన, మార్కెట్ సమస్యలపై వినతి



వరంగల్, నవంబర్ 2, మీడియా టుడే
గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టి, మార్కెట్లో ధరల వ్యత్యాసాన్ని తగ్గించి పత్తి పండించిన రైతులను నష్టపోకుండా చర్యలు చేపట్టాలని అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అలాగే పత్తి క్వింటాకు 12 వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలన్నారు. సోమవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శించి మార్కెట్లో రైతులు తీసుకువచ్చిన పత్తి ధరలు రైతుల ఇబ్బందులు, జరుగుతున్న మోసాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా పత్తి పంట విస్తీర్ణం దిగుబడి తగ్గిందని, అదే కోవలో రాష్ట్రంలో 49 లక్షల ఎకరాలు పత్తి పంట వేసిన ఎకరానికి నాలుగు, ఐదు క్వింటాలకు మించి ఉత్పత్తి రావడంలేదని, ఇలాంటి పరిస్థితుల్లో పత్తికి మంచి డిమాండ్ ఏర్పడిందని, పత్తి ధర పెరగాల్సింది పోయి తగ్గించడం అన్యాయమని అన్నారు. మరోవైపు ఆసియాలోనే అతిపెద్ద రెండో మార్కెట్ ఎనుమాములలో ఈ సీజన్లో ఇతర మార్కెట్లలో పోల్చితే ఒక్కసారి కూడ అధిక ధర పలకకపోవడం దారుణం అన్నారు. జెండా పాట పేరుతో కొద్దిమంది రైతుల పత్తికి జెండా పాట వర్తింపజేసి మిగతా రైతాంగానికి క్వింటాకు ఐదు నుంచి 600 వరకు తగ్గించి కొనుగోలు చేయడం అన్యాయం అన్నారు. మార్కెట్లో 4 వే బ్రిడ్జి కాంటాలు ఉన్న పనిచేయకపోవడం దేనికి సంకేతం అన్నారు. లూజుగా వాహనాల్లో తీసుకువచ్చే పత్తిని మార్కెట్లో ధర నిర్ణయించినప్పటికీ బయట తూకం వేయడం, మార్కెట్లో నిర్ణయించడం తగ్గించడం దారుణం అన్నారు. గ్రామాల్లో మధ్య దళారులు పత్తి రైతులను మభ్యపెట్టి మార్కెట్ ధర కన్నా తక్కువకు పత్తిని కొనుగోలు చేస్తూ తూకంలో మోసం చేస్తూ దోచుకుంటున్న మార్కెట్ యంత్రాంగం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా తక్షణమే గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టి ధరల వ్యత్యాసాన్ని తొలగించి జెండా పాట రైతులందరికీ వర్తింపజేసి మార్కెట్లో రైతులకు కార్మికులకు నాణ్యమైన ఉచిత భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పత్తికి క్వింటా 12వేల రూపాయల కనీస మద్దతు ధర నిర్ణయించి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన మెమోరాండాన్ని మార్కెట్ చైర్మన్ శవెర్ర ప్రియాంక మరియు మార్కెట్ కార్యదర్శి నిషాని శ్రీనివాస్ లకు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి కుసుంబ బాబురావు, రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య, జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్, ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు వంగల రాగసుధ, గడ్డం నాగార్జున, ముక్కెర రామస్వామి, సావిత్రి, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నాగేష్, మహమ్మద్ ఉస్మాన్, మంద భద్రయ్య, గోనె రామచంద్రు, రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు

ములుగు జిల్లా నవంబర్02(మీడియా టుడే)



ప్రజావాణిలో అందిన అర్జీలను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులు తెలిపిన సమస్యలను విని, వారి దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీలను సంబంధిత శాఖలవారీగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.పజావాణిలో మొత్తం 20 అర్జీలు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 8, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒకటి, ఇతర సమస్యలపై 11 అర్జీలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ నష్టాలతో రైతు ఆత్మహత్యాయత్నం రైతుకు అండగా చైతన్య కిరణ్

వికారాబాద్ మీడియా టుడే నవంబర్ 2:–



బంట్వారం మండలం రొంపల్లి గ్రామానికి చెందిన రైతు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాజు వ్యవసాయంలో ఎదురైన నష్టాల కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, ప్రస్తుతం వికారాబాద్‌లోని మిషన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు, అడ్వకేట్ చైతన్య కిరణ్ మల్కాపురం ఆసుపత్రికి వెళ్లి బాధిత రైతు రాజును పరామర్శించారు.ఈ సందర్భంగా రైతు రాజు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న చైతన్య కిరణ్, ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అంతేకాకుండా, ఆపదలో ఉన్న రైతు కుటుంబానికి తన వంతు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా చైతన్య కిరణ్ మల్కాపురం మాట్లాడుతూ, రైతుల కష్టాలను అర్థం చేసుకోవడం, ఆపద సమయంలో వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రైతు కుటుంబాలు సంక్షోభంలో ఉన్నప్పుడు వారికి భరోసా కల్పించడం, అవసరమైన సహాయం అందించడం ఎంతో ముఖ్యమని అన్నారు.రైతు రాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పారు.

గ్రాడ్యుయేట్లు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు కరపత్రాల పంపిణీ



కోదాడ, నవంబర్ 02 (మీడియా టుడే)–:
2027లో జరగనున్న వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 2023 సంవత్సరం వరకు డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి కోరారు.సోమవారం చిలుకూరు మండల పరిధిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ కళాశాల ఇన్‌చార్జి నరేందర్‌తో పాటు అధ్యాపకులను కలిసి ఎమ్మెల్సీ ఓటు నమోదు ఆవశ్యకతను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు కోదాడలోని తమ ఎంఎస్ కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 6న రాంటెక్‌లో ధమ్మ సందేశం

- బుద్ధుని జీవిత చరిత్ర పై మరాఠీ భాషలో ప్రవచనం

ముధోల్ నవంబర్ 02 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని రాంటెక్ గ్రామంలో ఈ నెల 6న వర్షావాస్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్రకు చెందిన పూజ్య బంతే మహా వీరో తేరో, బంతే బోధి దమ్మో హాజరుకానున్నారు.గత మూడు నెలలుగా గ్రామంలోని బౌద్ధ ప్రజలు వర్షావాస్ కార్యక్రమంలో భాగంగా బుద్ధుని బోధనలు, గ్రంథాలను పఠిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో విక్రమ్ శీల బుద్ధ విహార్ సమీపంలో వర్షావాస్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా బంతే మహా వీరో తేరో, బంతే బోధి దమ్మో బౌద్ధుల ఆరాధ్య గురువు గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర, బోధనలు, సిద్ధాంతాలపై మరాఠీ భాషలో ప్రవచనం చేయనున్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరయ్యే బౌద్ధ ప్రజలకు విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ముధోల్ మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి బౌద్ధ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బుద్ధుని జీవిత చరిత్రపై ప్రవచనాలను వినాలని కమిటీ సభ్యులు కోరారు. ఇందుకోసం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ గోడపత్రికలు పంపిణీ చేసి కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాదు నవంబర్ 02(మీడియా టుడే ప్రతినిధి):
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 109 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు ట్రైనీ కలెక్టర్ సురేష్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి తో పాటు, సీ.ఎం ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులకు వారి వినతులపై చేపట్టిన చర్యల గురించి సహేతుక వివరణలతో లిఖిత పూర్వకంగా సమాచారం తెలియజేయాలని, వివరాలను వెంటదివెంట ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 37 ఫిర్యాదులు

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,

నిజామాబాదు నవంబర్ 01(మీడియా టుడే ప్రతినిధి):



ఈ రోజు నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిం.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ , సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని , పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలిపారు.వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 37 ఫిర్యాదు లను స్వీకరించారు.

హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్రకు బయలుదేరిన రామన్నపేట బీజేపీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,
నవంబర్ 02: రామన్నపేట,ప్రతినిధి



సోమవారం రోజు హైదరాబాద్ లో జరిగే అమిత్ షా పాదయాత్రలో పాల్గొనడానికి నకిరేకల్ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య బయలుదేరారు.ఆయన వెంట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి,స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య,జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బట్టే. రమేష్ మరియు రవి తదితరులు మెట్రోలో హైదరాబాద్‌కు వెళ్తున్న దృశ్యం పాదయాత్రను విజయవంతం చేయడానికి నకిరేకల్ నియోజకవర్గం నుంచి భారీగా కార్యకర్తలు తరలివెళ్తున్నట్లు నాయకులు తెలిపారు.

కాలేశ్వరంలోని ప్రసిద్ధ కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన కార్యదర్శి జిల్లా కలెక్టర్ ఆలయ అర్చకులు

దేవాదాయ శాఖ అధికారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే నవంబర్ 2:



మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్, గడ్చిరోలి జిల్లా కలెక్టర్ అవిశాంత్ పండా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని ప్రసిద్ధ శ్రీ కాళేశ్వరముక్తేశ్వరస్వామి వారినిదర్శించుకున్నారు .ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం బాలాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి నిదర్శించుకున్నారు. పూజల అనంతరం అభిషేక మండపంలో అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేషవస్త్రాలతో అతిథులను సత్కరించారు.దర్శనం అనంతరం త్రివేణి సంగమం సమీపంలోని సరస్వతీ పుష్కర ఘాట్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా రాబోయేగోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లు, ఘాట్ల అభివృద్ధి పనుల వివరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వారికి వివరించారు.అనంతరం పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను మహారాష్ట్ర సీఎస్ రాజేష్ అగర్వాల్, గడ్చిరోలి కలెక్టర్ అవిశాంత్ పండా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గండ్ర పరామర్శ



భూపాలపల్లి/ మొగుళ్లపల్లి
మీడియా టుడే నవంబర్02

మొగుళ్ళపల్లి మండలం, కొరికిశాల గ్రామ మాజీ సర్పంచ్ రాములు కుమారుడు నిన్న రాత్రి హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా పోస్ట్ మార్టం నిమ్మిత్తం గాంధీ హాస్పిటల్ కీ తరలించగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి హాస్పిటల్ చేరుకొని ప్రమాద సంఘటన తెలుసుకుని రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దీర్ఘకాల సేవల అనంతరం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

-అక్టోబర్ 2026లో పదవీ విరమణ పొందిన ఇద్దరు

ప్రభుత్వ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ప్రభుత్వ ఉద్యోగులుగా సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు, విద్యారంగానికి సేవలందించిన ఉద్యోగుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో అక్టోబర్ 2026లో పదవీ విరమణ పొందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిపురంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఎస్. సత్యనారాయణ శాస్త్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, నయాబజార్, ఖమ్మంలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేసిన జి. వెంకటేశ్వర్లు పదవీ విరమణ పొందిన సందర్భంగా వారిని సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా ఎన్నో సంవత్సరాల పాటు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం వారు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా,ఆయురారోగ్యాలతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో 04 దరఖాస్తులు స్వీకరణ

నోడల్ ఆఫీసర్, ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి



మీడియా టుడే వలిగొండ నవంబర్ : 02

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ప్రజావాణి నోడల్ అధికారి జి. జలంధర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అధికారులు వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మొత్తం 24 శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 04 దరఖాస్తులు స్వీకరించడం జరిగినది.ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులు అందిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నోడల్ ఆఫీసర్, ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి సూచించారు.

దళిత సర్పంచ్‌పై అధికారి అనుచిత వ్యాఖ్యలు

తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నేత వెంకట్ నర్సింలు



కోస్గి మీడియా టుడే నవంబర్ 02:

మండల పరిధిలోని చెన్నారం గ్రామ దళిత సర్పంచ్ కృష్ణ పట్ల పంచాయతీ రాజ్ డివిజనల్ ఇంజనీర్ అంజిరెడ్డి అనుచితంగా ప్రవర్తించడంపై కోస్గి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెంకట్ నర్సింలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదని ఆయన అధికారులను హెచ్చరించారు.అసలేం జరిగిం దంటేచెన్నారం గ్రామంలో ఇళ్ల కూల్చివేతకు సంబంధించి, బాధిత కుటుంబాల తరపున సర్పంచ్ కృష్ణ స్పందిస్తూ.. అధికారులను రెండు రోజుల సమయం కోరారు. ఈ క్రమంలో పీఆర్ డీఈ అంజిరెడ్డి సర్పంచ్‌తో ఇష్టానుసారంగా మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంకట్ నర్సింలు వెంటనే స్పందించి, అధికారి అంజిరెడ్డిని ఫోన్ ద్వారా నిలదీశారు.

అభివృద్ధికి అడ్డుకాదు.. కానీ గౌరవం ముఖ్యం:

ఈ సందర్భంగా వెంకట్ నర్సింలు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దళిత సర్పంచ్‌ను అవమానించడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. “మేము ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుకాదు.. కానీ ముందు అధికారులు తమ ప్రవర్తన మార్చుకోవాలి” అని తేల్చిచెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని, అయితే అధికారుల అహంకారపూరిత వైఖరిని మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

ప్రభుత్వానికి డిమాండ్లు:

చెన్నారంలో ఇళ్లు కోల్పోయిన పేద కుటుంబాల పరిస్థితిపై వెంకట్ నర్సింలు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి బాధిత కుటుంబానికి: 1. ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు కేటాయించాలి. 2. ప్రభుత్వ పక్షాన తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి.ఈ కార్యక్రమంలో కోస్గి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మణికంఠ వెంకటేష్, చెన్నప్ప, బుగ్గప్పలతో పాటు ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్త చేయూత పింఛన్లు మంజూరు చేస్తామని ప్రకటించి మాట తప్పిన ప్రభుత్వం!

హామీలతో ఇంకెంతకాలం చేయూత లబ్ధిదారులను మోసం చేస్తారు

ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,
నవంబర్ 02:రామన్నపేట,ప్రతినిధి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం కక్కిరేణి గ్రామాలలో సభ్యత్వం క్యాంపెన్లో పాల్గొని యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ,కొత్త చేయూత పింఛన్లు మంజూరు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ ఆ హామీని అమలు చేయక పోవడం శోచనీయమని విమర్శించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. కొత్తగా పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న అర్హులైన వికలాంగులు,వృద్ధులు, వితంతువులు ,ఇతర చేయూత పింఛన్‌దారులు ప్రభుత్వ ప్రకటనలపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారని తెలిపారు.కానీ ప్రభుత్వం హామీలు ప్రకటించడానికే పరిమితమైందని, వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.మాటలతో ప్రజలను మభ్యపెడుతూ ఇంకెంతకాలం చేయూత లబ్ధిదారులను మోసం చేస్తారని వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేదలకు తక్షణమే కొత్త చేయూత పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రత్యేకించి వికలాంగులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారికి పింఛనే జీవనాధారంగా ఉంటోందని పేర్కొన్నారు. ప్రభుత్వం జాప్యం చేయకుండా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేసి,ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త చేయూత పింఛన్లు మంజూరు చేయకపోతే, లబ్ధిదారులను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా కమిటీ సభ్యులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నాగు నరసింహ, ఇంద్రపాలనగరం గ్రామ ఉపాధ్యక్షులు నూకల వెంకటేశం ,కోశాధికారి గోగికారి నర్సోజి,పంది బాలమని, పప్పు గణేష్, ఎడ్లకొండ నరసింహ, జోగులా వెంకటేశం, కక్కిరేణి గ్రామ అధ్యక్షురాలు కన్న బోయిన మంగమ్మ, కార్యదర్శులు రమాదేవి, కన్నెబోయిన సత్యనారాయ ణ,మాన్రా చంద్రయ్య, కన్నెబోయిన బిక్షం,బి.పద్మ,కన్నబోయిన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాగు విధానాలతో పత్తిలో అధిక దిగుబడులు సాధించాలి

పత్తి రైతులకు ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి సూచనలు



పర్వతగిరి నవంబర్ 2 మీడియా టుడే

డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ బి సి ఐ ప్రాజెక్టులో భాగంగా పర్వతగిరి ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో సోమవారం కొంకపాక గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి మధుసూదన్ రావు పత్తి క్షేత్రంలో రైతులతో క్షేత్రస్థాయి సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ పర్వతగిరి పీయూ మేనేజర్ గటిక మృదుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పత్తి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్నారెడ్డి మాట్లాడుతూ.. రైతులు పత్తి సాగులో హెచ్‌డీపీఎస్ (హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్) విధానాన్ని అనుసరించి మొక్కల సాంద్రతను పెంచడంతో పాటు మొక్కల పెరుగుదలను నియంత్రిస్తూ సమతుల్య ఎరువులను వినియోగించాలని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా పత్తిలో అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు.ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ ద్వారా అందిస్తున్న సిటీ కంపోస్ట్, వర్మీ కంపోస్ట్, వర్మీ వాష్, జీవామృతం, వేస్ట్ డీకంపోజర్ వంటి సేంద్రియ ఉత్పత్తులను వినియోగించి నేల సారాన్ని పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు.పత్తి నాణ్యతతోనే మెరుగైన ధరపత్తి పింజ నాణ్యతను పెంచేందుకు సరైన సమయంలో పత్తిని ఏరుకోవాలని ఇన్నారెడ్డి సూచించారు. కాయలు పూర్తిగా పక్వానికి వచ్చి పగిలిన తర్వాత, తేమ లేని సమయంలో పత్తిని ఏరాలని తెలిపారు. పత్తి చెట్టు కింది భాగం నుంచి పైభాగం వరకు శుభ్రంగా ఏరుకోవాలని, చెత్తాచెదారం కలవకుండా గుడ్డ సంచుల్లో నిల్వ చేయాలని చెప్పారు. పత్తి ఏరే కూలీలు తలకు గుడ్డ కట్టుకోవడంతో పాటు శుభ్రమైన దుస్తులు ధరించాలని సూచించారు. పత్తిని గాలి, వెలుతురు ఉండే ప్రదేశంలో నిల్వ చేసి, నాణ్యత ఆధారంగా గ్రేడింగ్ చేసిన అనంతరం మార్కెట్‌కు తీసుకెళ్తే రైతులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని వివరించారు.కూలీల హక్కులు, సౌకర్యాలకు ప్రాధాన్యంపని ప్రదేశాల్లో కూలీలకు ఎలాంటి వివక్ష, హింస, వేధింపులు ఉండకూడదని, బలవంతపు శ్రమతో పాటు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం తగదని ఇన్నారెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలు ఎదురైతే గ్రామ పరిధిలోని జెండర్ కమిటీ సభ్యులకు సమాచారం అందించాలని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ, విశ్రాంతి సమయం, పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కూలీల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ ప్రతినిధి బద్రు నాయక్‌తో పాటు కొంకపాక గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

పిఎం మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మార్వో ఎంపీడీవో కు వినతి పత్రం

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే నవంబర్ 2




గణపురం మండలం కేంద్రంలో పీఎం మోడల్ స్కూల్ టీచర్ల నిరసన తానిల్దార్ ఎంపీడీవో కి వినతి పత్రం సమర్పణ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలి అంటూ గణపురం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా రెండోదశ నిరసనలో భాగంగా మండల అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ మోడల్ స్కూల్ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు మండల రెవెన్యూ అధికారి తానిల్దార్ కి ఎంపీడీవోకి వినతిపత్రం అందజేయడం జరిగింది. తమ ముఖ్యమైన సమస్యలు అయినా 010 ద్వారా వేతనాలు చెల్లించాలని ఇంటర్ వరకు బోధిస్తున్న పేజీలకు జేఎల్ స్కేల్ వర్తింపజేయాలని లని 317 జీవోను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, చాలా కాలంగా స్కూళ్లలో తాత్కాలికంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయాలని, హెచ్ బి టి లకు 35 వేల రూపాయల శాలరీ ప్రకటించాలని ,కారుణ్య నియామకాలు కల్పించాలని మరియు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలు అన్నిటిని పరిష్కరించి మోడల్ స్కూల్ లను వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తమ ఈ న్యాయమైన డిమాండ్లు సాధన కోసం ఈనెల 4 మరియు 5 తేదీలలో జిల్లా స్థాయిలో వినతి పత్రాలు అందించి నవంబర్ 17వ తేదీన రాష్ట్రస్థాయిలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని మోడల్ స్కూల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు ఇవ్వడం జరిగింది

చిల్లర కాంటాలతో పత్తి రైతులకు నష్టం

ధరల వ్యత్యాసాన్ని అరికట్టి క్వింటాకు రూ.12 వేల మద్దతు ధర ప్రకటించాలి

ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

గ్రామాల్లో చిల్లర కాంటాల ద్వారా పత్తి రైతులను మోసం చేస్తున్న మధ్య దళారులను అరికట్టి, మార్కెట్లో ధరల వ్యత్యాసాన్ని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. పత్తి క్వింటాకు రూ. 12 వేల కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.సోమవారం ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించింది.ఈ సందర్భంగా మార్కెట్‌కు పత్తిని తీసుకువచ్చిన రైతులతో మాట్లాడి ధరలు, తూకాల్లో ఎదురవుతున్న సమస్యలు,ఇతర ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 49 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేసినప్పటికీ,ఎకరాకు నాలుగు నుంచి ఐదు క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదన్నారు అంతర్జాతీయంగా పత్తి సాగు విస్తీర్ణం, దిగుబడులు తగ్గిన నేపథ్యంలో పత్తికి డిమాండ్ పెరగాల్సి ఉండగా,మార్కెట్లో ధరలు తగ్గుతుండటం రైతులకు నష్టం కలిగిస్తోందన్నారు.ఆసియాలోనే రెండో అతిపెద్ద మార్కెట్‌గా పేరొందిన ఎనుమాముల మార్కెట్లో ఈ సీజన్‌లో ఇతర మార్కెట్లతో పోలిస్తే ఆశించిన స్థాయిలో ధరలు లభించడం లేదన్నారు.జెండా పాట పేరుతో కొద్దిమంది రైతుల పత్తికి మాత్రమే అధిక ధర కల్పించి, మిగతా రైతుల పత్తిని క్వింటాకు రూ.500 నుంచి రూ.600 వరకు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్లో నాలుగు వేబ్రిడ్జిలు ఉన్నప్పటికీ పనిచేయకపోవడం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.వాహనాల్లో లూజుగా తీసుకువచ్చే పత్తికి మార్కెట్లో ధర నిర్ణయించినప్పటికీ, బయట



తూకం వేయడం, తూకంలో వ్యత్యాసాలు చూపడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. గ్రామాల్లో మధ్య దళారులు మార్కెట్ ధర కంటే తక్కువకు పత్తిని కొనుగోలు చేస్తూ, తూకాల్లోనూ మోసాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ సంబంధిత యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు.గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టాలని,ధరల వ్యత్యాసాన్ని తొలగించాలని, జెండా పాట ధరను రైతులం దరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌కు వచ్చే రైతులు,కార్మికులకు నాణ్యమైన ఉచిత భోజన సదుపాయం కల్పించడంతో పాటు మార్కెట్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు.పత్తి క్వింటాకు రూ.12 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం మార్కెట్ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మార్కెట్ చైర్మన్ ఎర్ర ప్రియాంక, కార్యదర్శి నిషాని శ్రీనివాస్‌లకు అందజేశారు. సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని వారు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. రెడ్డి హంసారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి కుసుంబ బాబురావు,రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య,జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్,ప్రజా సంఘాల నాయకులు వంగల రాగసుధ,గడ్డం నాగార్జున,ముక్కెర రామస్వామి,మాస్ సావిత్రి, మాలి ప్రభాకర్,అప్పనపురి నర్సయ్య, ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నాగేష్, మహమ్మద్ ఉస్మాన్,మంద భద్రయ్య,గోనె రామచంద్రు, రైతులు పాల్గొన్నారు

నష్టపరిహారం లేకుండానే భూములు ఆన్‌లైన్ నుంచి తొలగింపు!

107 మంది రైతులకు న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి



జగదేవ్‌పూర్, నవంబర్ 2 (మీడియా టుడే):

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కెనాల్ భూసేకరణలో భాగంగా 107 మంది రైతులకు చెందిన 25 ఎకరాల 3 గుంటల భూమి సేకరించారని గ్రామస్తులు తెలిపారు. గతంలో భూముల సర్వే నిర్వహించి నోటీసులు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు సమాచారం ఇవ్వకుండానే ఆన్‌లైన్ రికార్డుల నుంచి భూములను తొలగించారని, కొంత భూమి మాత్రమే కోల్పోయిన రైతుల పూర్తి సర్వే నంబర్లను తొలగించారని ఆరోపించారు.ఈ సమస్యపై గ్రామ సర్పంచ్ కృష్ణ గ్రామస్తులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. భూములు కోల్పోయిన రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, విచారణ జరిపి అర్హులైన రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని' కోరారు.

నారాయణఖేడ్ మండల్ చైర్మన్‌గా కర్ర రమేశ్ నియామకం

మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయం

త్వరలో భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



(Membership Drive): **రాష్ట్ర చైర్మన్ రహీం**

నారాయణఖేడ్: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ (చీఎ=ూజీజ) నారాయణఖేడ్ మండల చైర్మన్‌గా కర్ర రమేశ్ నియమితులయ్యారు. నారాయణఖేడ్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర చైర్మన్ రహీం ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కర్ర రమేశ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర చైర్మన్ రహీంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలో మానవ హక్కుల పరిరక్షణ కోసం మరియు బాధితులకు అండగా నిలవడం కోసం తాము నిరంతరం శ్రమిస్తామని పేర్కొన్నారు. కమిషన్‌ను క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు గాను త్వరలోనే నారాయణఖేడ్ మండలంలో భారీ సభ్యత్వ నమోదు (వీవఎఎవతీంష్ఠఱజూ ణతీఱజవ) కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.అనంతరం రాష్ట్ర చైర్మన్ రహీం మాట్లాడుతూ... నారాయణఖేడ్ మండలంలో కర్ర రమేశ్ నాయకత్వంలో చేపట్టబోయే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా కమిషన్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజ శ్రేయస్సు, మానవ హక్కుల పరిరక్షణ కోసం పాటుపడే ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కమిషన్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం, మానవ హక్కుల ఉల్లంఘనలపై నిరంతరం పోరాడుతూ సంస్థ ఆశయాలకు అనుగుణంగా కమిషన్ ప్రతినిధులు నడుచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కోకో పోటీల్లో నెక్సస్ స్కూల్ బాలుర ప్రతిభ

SGF అండర్-14 పోటీల్లో తృతీయ స్థానం కైవసం

నారాయణఖేడ్, నవంబర్ 2:



సంగారెడ్డి జిల్లాస్థాయి ూ+ళీ అండర్-14 కోకో పోటీల్లో నారాయణఖేడ్‌లోని నెక్సస్ టెక్నో స్కూల్ బాలుర జట్టు సత్తా చాటింది. పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల మాట్లాడుతూ, జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు మూడో స్థానం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా పాఠశాలలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, అందువల్లే విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.విద్యార్థులకు శిక్షణనిచ్చి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ూజు వంశీ, ూజు గీతలను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. వారి మార్గదర్శకత్వంలో విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారని ప్రశంసించారు.పాఠశాల బాలుర జట్టు విజయం పట్ల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

బండకొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ



ఆలేరు ఆర్సీ, నవంబరు02/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన షూస్‌ను గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యాసదుపాయాలు కల్పిస్తూ, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మన ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని, పాఠశాల మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలోనే మన పాఠశాల విద్యార్థులు పరీక్షల్లో కృషి, పట్టుదలతో మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు మండల స్థాయిలోనే ప్రథమ ర్యాంకు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులందరూ సమష్టిగా కృషి చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామ పంచాయతీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో ముందుకు సాగాలని సర్పంచ్ ఆకాంక్షించారు.

ఆర్థిక పరిజ్ఞానంపై యాజమాన్య వికాస కార్యక్రమం

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఈనెల 19-20 తేదీలలో నిర్వహణ -ఆసక్తి ఉన్నవారికి అద్భుత అవకాశం



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 2 :

వ్యూహాత్మక వ్యాపార నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన ఆర్థిక పరిజ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలతో మేనేజర్లను సన్నద్ధం చేయడం లక్ష్యంగా ఈనెల 19-20 తేదీలలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లోని అకౌంటింగ్, ఫైనాన్స్ విభాగం రెండు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమం (ఎండీపీ) నిర్వహించనుంది. 'సంఖ్యల నుంచి వ్యూహం వరకు: నిర్వాహక నైపుణ్యం కోసం ఆర్థిక పరిజ్ఞానం' అనే పేరుతో, హైబ్రిడ్ పద్ధతిలో ఆచరణాత్మక కార్యశాలగా దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా ఫైనాన్స్ లో అధికారిక నేపథ్యం లేని మేనేజర్లు, వృత్తి నిపుణుల కోసం రూపొందించామని, ఇది వారికి ఆర్థిక, వాణిజ్యపరమైన అవగాహనను పెంపొందించుకోవడానికి తోడ్పడుతుందన్నారు. ఇది ఆర్థిక విశ్లేషణ, వ్యయ నిర్మాణాలు, బడ్జెట్ రూపకల్పన, మూలధన కేటాయింపు, పెట్టుబడిపై రాబడి, పెట్టుబడి మూల్యాంకనం వంటి కీలక అంశాలపై దృష్టి సారిస్తుందని తెలిపారు. ఇందులో పాల్గొనేవారు ఆర్థిక విలువ జోడింపు (ఈవీఏ), మూలధన సగటు వ్యయం (డబ్ల్యుఏసీసీ), మూలధన ఆస్తి ధరల నమూనా (సీఏపీఎం), ఆర్థిక అంచనా వంటి ఆధునిక క్యాపిటల్-బడ్జెట్ పద్ధతులు, వ్యూహాత్మక ఆర్థిక సాధనాలపై ఆచరణాత్మక అంతర్దృష్టులను కూడా పొందుతారని వివరించారు. ఈ అభ్యాస ప్రయాణం ఐదు పరస్పర సంబంధిత దశలను అనుసరిస్తుందని, అవి- అర్థం చేసుకోవడం, విశ్లేషించడం, పరిష్కరించడం, నమూనాను రూపొందించడం, ప్రదర్శించడంగా పేర్కొన్నారు. వాస్తవ ప్రపంచ వ్యాపార సందర్భాలు, ప్రత్యక్ష అభ్యాసాలు, ఆచరణాత్మక కేస్ అప్లికేషన్ల ద్వారా, పాల్గొనేవారు కీలక ఆర్థిక చోదకాలను గుర్తించడం, వ్యాపార పనితీరును విశ్లేషించడం, ఆచరణీయమైన ఆర్థిక అంతర్దృష్టులను రూపొందించడం, పెట్టుబడి అవకాశాలను మూల్యాంకనం చేయడం, వ్యూహాత్మక సిఫార్సులను సమర్థవంతంగా తెలియజేయడం నేర్చుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమం ఆర్థిక భావనలకు, నిర్వహణ పద్ధతులకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చి, తరగతి గదిలో నేర్చుకునే విషయాలను ఆచరణాత్మక వ్యాపార పరిష్కారాలుగా మార్చుకునే అవకాశాన్ని పాల్గొనేవారికి అందిస్తుందని తెలిపారు. ఇది వృత్తిపరమైన సామర్థ్యాలను మెరుగుపరచుకోవడానికి, నిర్ణయం తీసుకునే సామర్థ్యాలను బలోపేతం చేయడానికి విలువైన అంతర్దృష్టులను కూడా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లోని అకౌంటింగ్, ఫైనాన్స్ విభాగం నుంచి డాక్టర్ సుశోభన్ పాల్, డాక్టర్ మెరుగు వేణుగోపాల్ నిర్వహిస్తారని, పాల్గొనేవారందరికీ సంబంధిత అభ్యాస సామగ్రితో పాటు ధ్రువీకరణ పత్రం (సర్టిఫికెట్) అందజేస్తామని తెలిపారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు, తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం 84209 66501ను సంప్రదించాలి, లేదా ఎఎవ @gitam .edu కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

న్యూయార్క్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ పైళ్ల మల్లారెడ్డిని కలిసిన జీఎంఆర్ మచ్చేందర్

దసరా శుభాకాంక్షలు తెలిపిన జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్

నారాయణఖేడ్, నవంబర్ 2:



దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అమెరికాలోని న్యూయార్క్‌లో ప్రముఖ ఫార్మాస్యూటికల్ పారిశ్రామికవేత్త, Bactolac Pharmaceutical Inc. వ్యవస్థాపకులు, అధ్యక్షులు, సీఈఓ డాక్టర్ పైళ్ల మల్లారెడ్డిని నారాయణఖేడ్ బీఆర్ఎస్ నాయకులు, జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సతీమణిని కూడా కలుసుకున్నారు.తెలంగాణలో జన్మించి అమెరికాలో ఫార్మాస్యూటికల్ రంగంలో విశేష విజయాలు సాధించిన డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని మచ్చేందర్ పేర్కొన్నారు. 1995లో Bactolac Pharmaceutical Inc.ను స్థాపించి, నాణ్యమైన ఔషధ, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తుల తయారీలో సంస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. ఆధునిక సాంకేతికత, నాణ్యతా ప్రమాణాలతో కాంట్రాక్ట్ తయారీ సేవలు అందిస్తూ, ScieGen Pharmaceuticals వంటి సంస్థల ద్వారా కూడా ఫార్మాస్యూటికల్ రంగంలో తనదైన ముద్ర వేశారని తెలిపారు.తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ూూూ) వ్యవస్థాపకులుగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, తెలుగు సమాజ అభ్యున్నతికి డాక్టర్ మల్లారెడ్డి అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం అమెరికాలో ఫార్మాస్యూటికల్ వ్యాపార రంగంలో రాణిస్తున్న లక్ష్మారెడ్డిని కూడా మచ్చేందర్ ఆత్మీయంగా కలుసుకొని దసరా శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ పైళ్ల మల్లారెడ్డిని ఆదర్శంగా తీసుకొని లక్ష్మారెడ్డి వ్యాపార రంగంలో ఎదగడం స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తన గేయాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రముఖ గేయ రచయిత, బీఆర్ఎస్ నాయకుడు మిట్టపల్లి సురేందర్‌ను కూడా మచ్చేందర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్ పార్టీకి తన రచనలు, సాహిత్యంతో విశేష సేవలందించిన సురేందర్‌తో ఆత్మీయంగా ముచ్చటించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మచ్చేందర్ మాట్లాడుతూ, తెలంగాణ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటుతున్న డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, మిట్టపల్లి సురేందర్‌లను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పెద్దల అనుభవం, మార్గదర్శకత్వం, ఆశీస్సులు ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.ప్రజాసేవే లక్ష్యంగా, నారాయణఖేడ్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని మచ్చేందర్ తెలిపారు.

అధికారులు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటించాలి

ఎల్ నినో నేపథ్యంలో 'జలసిరి' పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి: -కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 02 :

ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలు నేటి సంరక్షణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఐడీఓసీ లో ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడారు.అధికారులు విధిగా పర్యటించాలి.ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు తీసుకుంటున్న చర్యలను రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తుందనిమండల స్థాయి అధికారులు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటిస్తూ.. ప్రజల సాయంతో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వారంలో ఏ ప్రాంతాలకు వెళ్లారు చేపట్టిన అవగాహన కార్యక్రమాలతో నివేదిక రూపొందించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ ల అధికారులు.. గ్రామాల్లో తరచుగా పర్యటిస్తూ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పాటించాల్సిన పంట మార్పిడి పద్ధతులను వివరించాలన్నారు. ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని వివరించారు. మండల స్థాయిలో రివ్యూ నిర్వహించండి. మండలంలో చేపట్టిన వీ బీజీ రాంజీ పనులు, నీటి సమస్యలు, ఇతర అభివృద్ధి పనులపై అధికారులు తరచుగా సమీక్ష నిర్వహించాలని పేర్కొన్నారు. పనుల పురోగతి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించాలని ఆదేశించారు. గ్రామాల్లో మంజూరైన ఫామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, ఊట కుంటల నిర్మాణాల దశలు , ఓహెచ్ఎస్ లీకేజీలు, తాగునీటి పైపులైన్ల పనులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు .కరువు పునరావాస చర్యలపై దృష్టి సారించండి. తాగునీటి సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కరువు పునరావాస చర్యలతో పాటు.. భూగర్భ జలాల స్థితి, పశుగ్రాసం కొరత, వీ బీ జీ రాంజీ పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాసరెడ్డి, డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం సిరిసిల్ల జిల్లా నాయకుల సమావేశం

ముఖ్య అతిథులుగా హాజరై దశ దిశ నిర్దేశశీ చేసిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్,రాష్ట్ర కమిటీ



ఆలేరు ఆర్సీ, నవంబరు02/మీడియా టుడే:

సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లచ్చుగారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడ్డ అన్ని మండలాల అధ్యక్షులు జిల్లా నాయకులతో ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతు మన భవిష్యత్తు తరాలకు మెరుగైన దారి చూపించడానికి జరిగిన ఒక సామాజిక చైతన్య సమ్మేళనం అని అన్నారు.మన గౌడ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఎన్నో ఉన్నాయాని కల్లుగీత వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు సరైన భద్రత ఆర్థిక భరోసా కల్పించాలని ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గీత కార్మికుల కుటుంబాలకు తగిన పరిహారం ప్రభుత్వ సహాయం అందటం లేదని గీత కార్మికులకు సమగ్ర సంక్షేమ పథకాలు అమలు కావాలని గౌడ యువతకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని గౌడ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు హాస్టల్ సౌకర్యాలు ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందాల్సిన అవసరం ఉందని అన్నారు.రాజకీయంగా మన సమాజానికి తగిన ప్రాతినిధ్యం ఏ రాజకీయ పార్టీ కల్పించటం లేదని జనాభా ప్రాతిపదికన రాజకీయ సామాజిక న్యాయం జరగాలని గౌడ కులవృత్తిని ఆధునికీకరించి వృత్తిపై ఆధారపడిన కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందని ఆ దిశగా మన కులవృత్తి సంస్కృతి చరిత్ర ఆత్మగౌరవాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన అవరం ఉందని వీరస్వామిగౌడ్ సూచించారు.ఈ సమస్యలు ఒక్కరోజులో పరిష్కారం కావు కానీ మనమంతా ఒక్కటిగా నిలబడి సంఘటితంగా ప్రశ్నిస్తేనే మార్పు సాధ్యమవుతుంది రాష్ట్ర వర్కింగ్ ప్రేజిడెంట్ పల్సం సోమన్న గౌడ్ అన్నారు.సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ చరిత్ర మనకు నేర్పింది ఒక్కటే అధికారం ముందు తలవంచడం కాదు ఆత్మగౌరవంతో హక్కుల కోసం నిలబడటం ముఖ్యమని రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న చూపిన ధైర్యం పోరాట స్ఫూర్తి సామాజిక సమానత్వ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మన సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం బాధ్యతగా ముందుకు సాగాలనీ రాష్ట్ర కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్ అన్నారు.మన మధ్య ప్రాంతాలు రాజకీయ పార్టీలు వ్యక్తిగత అభిప్రాయాలు వేరైన మన జాతి ప్రయోజనం దగ్గర మనమంతా ఒక్కటిగా ఉండాలనీ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ముక్తా కంఠంతో నినదించారు.ఒక నాయకుడి బలం అతని పదవిలో ఉండదు అతని వెనుక నిలబడే ప్రజల ఐక్యతలో ఉంటుంది అని ఈ సమావేశం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్షులు లచ్చులుగారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మనకు పదవులు మాత్రమే కాదు మన సమాజానికి గుర్తింపు కావాలి. మనకు హామీలు మాత్రమే కాదుమన హక్కులకు అమలు కావాలి.మనకు ఐక్యత మాటల్లో కాదు ఆచరణలో కనిపించాలి.గౌడ సమాజ అభ్యున్నతి గీత కార్మికుల సంక్షేమం యువత భవిష్యత్తు సామాజిక న్యాయం కోసం మన ప్రయాణం నిరంతరం కొనసాగాలనీ త్వరలో మరోసారి జిల్లాలోని అన్ని గ్రామాల గౌడ గీత వృత్తి దారులతో భారీ బహిరంగ సభ నిర్వహించు కుందామని సమావేశంలో పాల్గొన్న అన్ని మండల జిల్లా నాయకులు ముక్తా కంఠంతో నినదించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలును చేపట్టాలి

సీపీఎం ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం



ఆలేరు ఆర్సీ, నవంబరు02/మీడియా టుడే:

రైతుల సమస్యలపై చర్చించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలను, 15 వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయండియాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సొసైటీ, ఐకేపీ సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు వెంటనే చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి నవంబర్ 15 నుండి 18 వరకు విప్లవాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ 36వ మహాసభలను, 15 వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండలం పుల్లాయిగూడెం గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రాన్ని పరిశీలన చేసి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నా అనంతరం వేముల బిక్షం మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని వివిధ మార్కెట్లలోకి గత 20, 25 రోజుల నుండి రైతులు తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం కొనుగోలు కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి ఉన్నదని వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికైనా ధాన్యాన్ని కొనుగోలు చేపట్టాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కాల్వలు, చెరువులు, బావులు, బోర్ల కింద నాటు పెట్టిన వరి కోత దశకు వచ్చి కోతలు కోసి కోసిన వరి ధాన్యం గత 20 నుంచి 25 రోజులకు పైగా ఆయా ఐకేపీ, సహకార సంఘాలుసొసైటీ కేంద్రాలలో రాశులు పోసి కోనుగోలు కోసం రైతాంగం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినారు. గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని తెలిపారు. రైతులు పోయిన పంటకాలంలో మార్కెట్లలో వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ నానాఇంబ్బందులు పడ్డారని అన్నారు. దాన్యం మార్కెట్లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 వేల రూపాయలకు పైగా పట్టాలకు ఖర్చుచేసిన పరిస్థితి ఉందని ప్రభుత్వము రైతులందరికీ వరి ధాన్యం నిలువ కోసం పట్టాలు అందించాలని, రైతులకు మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సంఘం దేశవ్యాప్తంగా రైతాంగం ఎదురుకుంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేపడుతుందని, కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై, గిట్టుబాటు ధరకై, సబ్సిడీ విత్తనాల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల పైన చర్చించడానికి, దేశవ్యాప్త ఉద్యమాలు రూపొందించడం కోసం నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుండి 18 వరకు జాతీయ మహాసభలు జరుగుచున్నాయని ఈ సందర్భంగా నవంబర్ 15వ తేదీన లక్షల మందితో గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభలో జాతీయ నాయకులతో పాటు వ్యవసాయ రంగ నిపుణులు కూడా పాల్గొంటున్నారని ఈ బహిరంగ సభలో రైతాంగం వారికి మద్దతుగా వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బిక్షం కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తుమ్మల గూడెం యాదయ్య కూరెళ్ల నాగయ్య సోమయ్య రైతులు బత్తిని లింగయ్య తండా రమేష కే నర్సిరెడ్డి అడిగే సాలయ్య బత్తిని నరసింహం ఏపూరి కిష్టయ్య తండా ఏక స్వామి బత్తిని పుష్పమ్మతండా సుజాత నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ ఎం ఉద్యోగుల పోరాటానికి
బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది
మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి


ఆలేరు ఆర్సీ, నవంబరు02/మీడియా టుడే:




యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం రోజు ఎన్ హెచ్ ఎం జాక్ ఆధ్వర్యంలో ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పాల్గొని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం అవసరమైతే వారితో కలిసి తాను కూడా సమ్మెలో పాల్గొంటానని గొంగిడి సునిత మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం జరిగే ఈ పోరాటంలో వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోండి
టీపీడీఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి

ఆలేరు ఆర్సీ,నవంబరు02/మీడియా టుడే:



తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, విద్యా వేత్త డా.సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ప్రతి పట్టభద్రుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపించేందుకు, విద్యావంతుల గొంతుకను బలంగా వినిపించేందుకు పట్టభద్రుల ఓటు కీలకమని పేర్కొన్నారు. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ పట్టభద్రులు సహా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, బలోపేతంలో ప్రతి పట్టభద్రుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.



డిల్లీలోని శివాలయాన్ని దర్శించుకొని శివ్వయ్యకు ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, నవంబరు02/మీడియా టుడే:

ఢిల్లీలోని శివాలయాన్ని దర్శించుకుని, శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొంది,ప్రజలందరూ సుఖసంతోషాలతో ,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.

ఎంఎస్ఎఫ్ గుండాల నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు ఆర్సీ, నవంబరు02/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం గుండాల మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అన్నేపర్తి ఆంజనేయులు ,సీనియర్ నాయకులు అన్నేపర్తి రాములు మాదిగ, సీసీ బ్యాంక్ డైరెక్టర్ అన్నేపర్తి యాదగిరి,గ్రామ పెద్ద సత్యం మాదిగ ఆధ్వర్యంలో ఎంఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఎమ్మెస్ ఎఫ్ నూతన కమిటీ అధ్యక్షులుగా గోపాల్ దాస్ మహేష్ మాదిగ,ఉపాధ్యక్షులు అన్నేపర్తి చింటూ మాదిగ, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల శ్రీకాంత్ మాదిగ,కార్యవర్గ సభ్యులుగా వసపర్తి ఉదయ్ మాదిగ,వంశీ యాదగిరి మాదిగ,పి కుమార్ మాదిగ, అభిసిరి నాగరాజ్, ఉపేందర్, శ్రావణ్, రాజు, ఉపేందర్, దుర్గ ప్రసాద్, మనోహర్, శ్రావణ్ లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో బిక్షం ఎల్లయ్య కొండయ్య బిక్షం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 6తో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు ముగింపు
అర్హులైన పట్టభద్రులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

ఆలేరు ఆర్సీ, నవంబరు02/మీడియా టుడే:



వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఓటరుగా నమోదు చేసుకోవడానికి నవంబర్ 6వ తేదీ చివరి గడువు కావడంతో అర్హులైన పట్టభద్రులందరూ గడువులోగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరుతున్నాము.ఓటు హక్కు అత్యంత విలువైనది. పట్టభద్రుల సమస్యలు, హక్కులు, ఆకాంక్షలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి ఇప్పటివరకు ఓటరుగా నమోదు చేసుకోని అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6వ తేదీలోగా అధికారిక మార్గదర్శకాల ప్రకారం తమ పేర్లను నమోదు చేసుకోవాలి. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి పట్టభద్రులకు ఈ విషయాన్ని తెలియజేసి, వారిని కూడా ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలి.అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం కావడమే కాకుండా, మనందరి బాధ్యత కూడా అంటున్న ఎన్ఎస్యూఐ మండల నాయకులు లోడి మహేష్ గౌడ్.

అఖిల భారత కిసాన్ సభ
36వ మహాసభలను విజయవంతం చేయండి.
రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశ్యనాయక్.

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 2):



అఖిల భారత కిసాన్ సభ ఆల్ ఇండియా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రజలకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశ్యనాయక్ పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో రైతు సంఘం మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేశ్యనాయక్ మాట్లాడుతూ అఖిలభారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నల్లగొండ పట్టణంలో నవంబర్ 15, 16, 17, 18 తేదీల్లో జరగనున్నాయని 15వ తేదీన లక్షలాది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని వారు అన్నారు.ఈ సభలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అఖిలభారత మహాసభల్లో దేశంలోనీ 1000 మంది పైగా అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులుపాల్గొంటున్నారని ఆయా రాష్ట్రాల్లో ఉన్న రైతు ప్రతినిధులు పాల్గొంటున్నారని వారు గుర్తు చేశారు. రాష్ట్రాలలో ఉన్న రైతు సమస్య లు వ్యవసాయ రంగంలో సమస్యలు దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు పలు రకాల సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందని వారు అన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద రైతు సంఘం అఖిలభారత కిసాన్ సభ కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అఖిలభారత మహాసభ 36వ మహాసభలు నల్లగొండ పట్టణంలో జరగడం ఒక చరిత్రత్మక మనీ వారు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన గడ్డమీద అఖిల భారత మహాసభలు జరగడం భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రైతు సంఘ ఉద్యమాన్ని కి బలోపేతం చేయడానికి నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహకార దర్శి వర్ధశీ సైదులు,ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఎస్. మల్లేష్, శంకర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం నాగరాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పేరపు ఆనంద్‌ను సన్మానించిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవ సంస్థ

ఆలేరు ఆర్సీ, నవంబరు02/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా పేరపు ఆనంద్ కు చోటు దక్కినందుకు ఆలేరులో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవ సంస్థ ఆలేరు ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు మైదం భాస్కర్ నూతనంగా ఎన్నుకున్న బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పేరపు ఆనంద్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో చత్రపతి శివాజీ మెమొంటోతో ఘన సన్మానం చేశారు.సన్మాన కార్యక్రమం సందర్భంగా మైదం భాస్కర్ మాట్లాడుతూ ఆనంద్ జిల్లా స్థాయి లీడర్ అయినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే రాబోయే రోజులలో కూడా యువజన సమస్యలపై పోరాడాలని ఆనంద్ కి తెలియచెప్పారు.అలాగే ఆనాడు దీన్ దయాల్ ఉపాధ్యాయ జన సంఘ్ పార్టీని స్థాపించిన వారిలో ఒకరు అని అన్నారు.పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను భారతదేశం మొత్తం విస్తరణ చేయాలని అన్నారు.కాలక్రమంలో భారతీయ జనతా పార్టీగా నేడు భారతదేశ చరిత్రను మూలాలను ప్రపంచ దేశాలకు తెలియజేసే విధంగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషిని భారతదేశ ప్రజలు గర్వించే విధంగా ఈరోజు మన దేశం ప్రపంచ దేశాలకు పోటీపడే విధంగా మన దేశం ఉనందున గర్వకారణంగా అనిపిస్తుంది అని అన్నారు.మునుముందు మన తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసి అధికారం చేపట్టే రోజులు త్వరలోనే రాబోతున్నావని అన్నారు. అలాగే ఆలేరు మున్సిపాలిటీ ఐదో వార్డ్ కౌన్సిలర్ పాశికంటి సంపత్ ఆనందుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘన సన్మానం చేశారు.జనని స్వచ్ఛంద సేవ సంస్థ గౌరవ సలహాదారుడు జూకంటి సిద్ధులు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జ ఉదయ్, ఆలేటి శ్రీకాంత్,వాల్లోజు సురేష్, చింతకింది వినయ్, కొమ్ము శ్రవణ్, చింతకింది రవి, అంబటి సతీష్, జిల్లా రమేష్, కావతారపు సాయి కృష్ణ, కందుకూరి శరత్, చింతకింది వెంకటేష్, పేరపు యశ్వంత్, సాయి గణేష్,సన్నీ వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

పటాన్ చెరు పారిశుధ్యంలో నవశకం

ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవతో 12 కోట్ల రూపాయలతో 10 స్వీపింగ్ మిషన్లు, 10 టిప్పర్లు
తోషిబా సిఎస్ఆర్ నిధులతో కొనుగోలు -ప్రతి వార్డు పరిశుభ్రతకు చిరునామాగా నిలవాలి
ప్రతి డివిజన్ కి స్వీపింగ్ మిషన్, టిప్పర్, జెసిబి-ఎమ్మెల్యే జిఎంఆర్
పటాన్ చెరు మైత్రి మైదానం వేదికగా వాహనాల ప్రారంభం
పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా పారిశుద్ధ సిబ్బందిని పెంచాలి
ప్రభుత్వానికి ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, నవంబర్ 2 :

అనునిత్యం. అనుక్షణం పటాన్చెరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న స్థానిక శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పారిశుద్ధ్య నిర్వహణను పటిష్టం చేయడంలో భాగంగా సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. సైబరాబాద్ మున్సిపల్ పరిధిలోని పటాన్చెరు, అమీన్ పూర్ సర్కిళ్ల పరిధిలో పెరుగుతున్న జనాభాకు, కాలనీలకు అనుగుణంగా పారిశుధ్య అవసరాల కోసం తోషిబా పరిశ్రమ సహకారంతో 12 కోట్ల రూపాయలతో పారిశుద్ధ్య వాహనాలు కొనుగోలు చేసి అందించారు. సోమవారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్, తోషిబా పరిశ్రమ హెచ్ఆర్ డైరెక్టర్ మారు మోటో చేతుల మీదుగా తొలి విడతలో కొనుగోలు చేసిన 5 టిప్పర్లు, 5 స్వీపింగ్ మెషిన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014 నుండి 2023 వరకు పటాన్ చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మూలంగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందడంతో పాటు వందల సంఖ్యలో నూతన కాలనీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఇందుకు అనుగుణంగా సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పటాన్చెరు, అమీన్పూర్ సర్కిల్స్ పరిధిలోగల తొమ్మిది డివిజన్లలో గల ప్రజలకు పారిశుద్ధ్య అంశంలో మెరుగైన సేవలు అందించడంలో భాగంగా నూతన వాహనాల కొనుగోలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పటాన్చెరు పరిధిలోని తోషిబా పరిశ్రమ అందించిన 12 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో 10 స్వీపింగ్ మెషీన్లు, పది టిప్పర్లు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక టెక్నాలజీ వీటిలో పొందుపరచడం జరిగిందని పేర్కొన్నారు. మొదటి విడతలో కొనుగోలు చేసిన వాటిలో అమీన్పూర్ సర్కిల్ కు 3 స్వీపింగ్ మిషన్లు, మూడు టిప్పర్లు, పటాన్చెరు సర్కిల్ కు 2 స్వీపింగ్ మిషన్లు, 2 టిప్పర్లు అందించడం జరిగిందని తెలిపారు. బిహెచ్ఎల్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ చౌరస్తా వరకు గల జాతీయ రహదారి పరిశుభ్రత కోసం ప్రత్యేకంగా మరో స్వీపింగ్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కాలనీ పారిశుద్ధ అంశంలో ప్రగతి సాధించాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకమని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వెయ్యకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన చెత్త వాహనాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య వాహనాలు కొనుగోలు కోసం 12 కోట్ల రూపాయలు అందించిన తోషిబా పరిశ్రమ యాజమాన్యానికి నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బందిని నియమించండి. 9 డివిజన్ల పరిధిలో పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా సరిపడా పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. చనిపోయిన కార్మికుల స్థానంలో నూతన సిబ్బంది నియామకాలు చేపట్టకపోవడం మూలంగా ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రతిరోజు చెట్ల సేకరించకపోవడం మూలంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి డివిజన్ పరిధిలో నూతన పారిశుద్ధ సిబ్బందిని తక్షణమే నియమించాలని కోరారు. పారిశుద్ధ్య వాహనాలతో పాటు జెసిబిలు సైతం అందిస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధిలో తమను భాగస్వాములను చేసినందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తోషిబా పరిశ్రమ ఎండి మారు మోటో తెలిపారు. అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సీఎంసీ పరిధిలోని తొమ్మిది డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ కోసం సి ఎస్ ఆర్ నిధులతో వాహనాలు కొనుగోలు చేసి అందించడంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవ ప్రశంసనీయమని శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కావ్య, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లలిత శ్రావణి, తోషిబా పరిశ్రమ జనరల్ మేనేజర్ రామకృష్ణ, సీనియర్ మేనేజర్ రాజా, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, కుమార్ యాదవ్, సింధు రెడ్డి, అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మాజీ డిసి ప్రదీప్ కుమార్, బల్దియా అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఆర్సినివెంటనేఅమలుచేయాలి
టీఎస్.యుటిఎఫ్.రాష్ట్రకార్యదర్శి -పారుపల్లినాగేశ్వరరావుడిమాండ్



నేలకొండపల్లి నవంబర్2 మీడియా టుడే ప్రతినిధి

ప్రభుత్వం తెలంగాణ రెండవ పిఆర్సి అమలుపై విపరీతమైన కాలయాపన చేస్తుందని వెంటనే పిఆర్సి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.సోమవారంనేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి ఇవ్వకపోతే తగినమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. అసంతృప్తి తొలగాలంటే పిఆర్సినీ ప్రకటిం చడంతప్ప ప్రభుత్వానికివేరేమార్గం లేదన్నారు .40నెలలుగా ఆలస్యమైన పిఆర్సిగతంలో ఎన్నడూ లేదని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మీనమేశాలు లెక్కిస్తుందని, ఉద్యోగులు కూడా సమాజంలో భాగమేనని గ్రహించాలని హితవు పలికారు .ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో కాలయాపన చేస్తే వచ్చే ఎన్నికల్లో తగినమూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే పిఆర్సిని ప్రకటించడంతోపాటుసిపిఎస్ నురద్దుచేయడం ,పెండింగ్లో ఉన్నఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిర్దిష్టకాలపట్టిక రూపొందించాలని ఆయన డిమాండ్ చేశారుతెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు పేరుతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయడం సమంజసం కాదన్నారు.ప్రభుత్వం విద్యారంగానికి తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయాలని కోరారు. ఆన్లైన్ యాప్ భారం తగ్గించి ఉపాధ్యాయులను బోధనకు పరిమితంచేయాలనికోరారు. జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు వెంటనే పిఆర్సి నివేదిక తెప్పించాలని, సిపిఎస్ విధానాలు రద్దు చేయాలని, 2003డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలని,అన్ని యాజమాన్యాలఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని ,సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి డైట్ లెక్చరర్లు ఎంఈఓ డిప్యూటీ ఈవో పదోన్నతులు ఇవ్వాలని, నెలకు 2 వేల కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, పాఠశాలలకు కంప్యూటర్లను నియమి ంచాలని విద్యార్థులకు సరిపడా నోటి పుస్తకాలు వర్క్ బుక్స్ టెక్ట్ పుస్తకాన్ని అందించాలని తదితర డిమాండ్లను మహాసభ ఆమోదించి ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా జ్యోతి, టి గురువయ్య ఉపాధ్యక్షులుగా ఏ విజయ్ కుమార్, కే వెంకటరమణ, కోశాధికారిగా టి కోటేశ్వరరావు, ఎఫ్ డబ్ల్యూ ఎస్ కన్వీనర్ గా ఎస్కే నవాబ్ సాహెబ్ కార్యదర్శులుగా వి మురళి, వీ ఉపేందర్, అరుణ, ప్రతిమ, మనోశ్రీ ఆడిటర్ గా ఎస్ కె మౌలాలిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలి
- డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ.
- ఏరియా అధికారులకు డైరెక్టర్ (ఆపరేషన్స్) సూచన.



మణుగూరు,నవంబర్02(మీడియా టుడే):

సింగరేణి మణుగూరు ఏరియాలో రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ అధికారులకు సూచించారు. సోమవారం ఏరియాలో పర్యటించిన ఆయన జీఎం (ఓసీపీలు) ఎలిష, జీఎం (ఎంఎస్) బి. రవి, ఇన్‌చార్జి ఏరియా జీఎం డి. వెంకట రామారావుతో కలిసి ఏరియా జీఎం కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 122.10 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ అవసరాలు, బొగ్గు వినియోగం పెరిగే అవకాశాల నేపథ్యంలో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తిని పెంచాలని తెలిపారు. అందుబాటులో ఉన్న భారీ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంతో పాటు, ముఖ్యంగా షావెల్స్ పని గంటలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.అనంతరం ఓసీ-4 గనిలోని బొగ్గు బెంచ్‌ను సందర్శించి ఉత్పత్తి పనులను పరిశీలించారు. యంత్రాల వినియోగ సామర్థ్యాన్ని పెంచుతూ, ఉత్పత్తి ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో పీకేఓసీ ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాస చారి, ఏజీఎం (ఐఈడీ) సి.హెచ్. రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ పి. రామకృష్ణ, డీజీఎం (సర్వే) ఎల్. దయాకర్, క్వాలిటీ హెచ్‌ఓడీ నాగరమేష్, మేనేజర్ (ఆపరేషన్స్) డి. రమణ రెడ్డి, జూనియర్ సర్వే అధికారి సర్వర్ నబీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి
- అధికారులు వ్యక్తిగత పర్యవేక్షణ చేయాలి
సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ.

భద్రాచలం,నవంబర్02(మీడియా టుడే):

ప్రజావాణిలో ప్రజలు సమర్పించే అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజావాణిలో తెలియజేసి పరిష్కారం పొందాలని సూచించారు.సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. రెవెన్యూ, భూ సమస్యలు, పింఛన్లు, వ్యక్తిగత సమస్యలు, నిరుద్యోగుల వినతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపించారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా, సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపాలని, ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నిర్దిష్ట గడువులోగా సమస్యలను పరిష్కరించి, ఎలాంటి అర్జీలు పెండింగ్‌లో ఉండకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఏఓ భగవాన్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ వినయ్ శీల శ్రీరామ్, వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దాడి శివ

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్



పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ ఆధ్వర్యంలో ఊకల్ హవేలీ గ్రామంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులు రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటును నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి నకినబోయిన నాగరాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాపిత రఘు,ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఆపరేటర్ జన్ను సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల స్థితిగతులపై గ్రామస్థాయి సర్వే

పశుపోషకుల సమస్యల గుర్తింపే లక్ష్యంగా రాష్ట్ర కమిటీ కార్యక్రమం

మీడియా టుడే 2-11-2026 టీవీ రమణ మహబూబాబాద్

జిల్లా : ములకలపల్లి..



రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గొర్రెలు, మేకల పెంపకందారుల గ్రామాల స్థితిగతులను తెలుసుకునేందుకు చేపట్టిన సర్వే కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల వివరాలు, వారి జీవన పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరమైన ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పశుపోషకుల వాస్తవ పరిస్థితులను గుర్తించి వారి సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమ్మడి గోవిందు, డోర్నకల్ మండల కార్యదర్శి సత్తి ఉపేందర్, ములకలపల్లి గ్రామ అధ్యక్షుడు జిక్కుల రాంబాబు,ఉదర వెంకన్న, సత్తి ధోని, బట్టు తుమ్మలయ్య, గోళ్ళ ఉపేందర్, సత్తి యలమంచి, కోడి లింగయ్య, జిక్కుల వీరబాబు, బట్టు రాంబాబు, జిక్కుల అప్పారావు బట్టు సైదులు, సత్తి ధరగయ్య జిక్కుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమం కోసం వారి సమస్యలను గుర్తించి, హక్కుల సాధన దిశగా ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

వసంత్ నగర్ నుంచి సంఘీభావ ర్యాలీకి బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి, నవంబర్ 02(మీడియా టుడే ప్రతినిధి)



"లోకతంత్ర బచావో -- అరాజకత హఠావో" నినాదంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు మద్దతుగా నిర్వహిస్తున్న సంఘీభావ ర్యాలీలో పాల్గొనేందుకు వసంత్ నగర్ 251వ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, సీనియర్ నాయకులు మధు గౌడ్, మోహన్ కృష్ణతో పాటు పలువురు కార్యకర్తలు వసంత్ నగర్ బస్టాండ్ నుంచి ర్యాలీకి తరలివెళ్లారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ప్రయాణించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దాడి శివ

ఢిల్లీ నిరసన కార్యక్రమం ముగించుకొని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,

వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్



ఢిల్లీలో నిర్వహించిన ఓటు చోరీ నిరసన కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణమైన కాంగ్రెస్ నాయకుడికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కలిసి ప్రయాణించే అవకాశం లభించింది .ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సమయంలో ముఖ్యమంత్రితో కలిసి ప్రయాణించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ అవకాశం కల్పించిన పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రోత్సహిస్తూ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ముందు మా హద్దుల లెక్క తేల్చండి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన శివార్ వెంకటాపూర్ గ్రామస్తులు



మర్కుక్ నవంబర్ 02మీడియా టూ డే

భూ రి సర్వేలో భాగంగా తమ గ్రామానికి న్యాయం చేయాలని కోరుతూ మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామస్తులు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు.శివార్ వెంకటాపూర్ శివారు హద్దులను పాత నక్షా ప్రకారం తమకు చూపించిన తర్వాతనే భూ సర్వే నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రికి వినతిపత్రం అందజేశారు. గ్రామ హద్దుల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని పాత రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

జనగామ జిల్లా మీడియా టుడే నవంబర్ 02:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో, పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఓటరు నమోదు కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వీలైనంత ఎక్కువ మందిని ఓటర్లుగా నమోదు చేయించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పిస్తూ, ఓటరు నమోదు ప్రక్రియలో ఎవరూ వెనుకబడిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఓటరు నమోదు కోసం గడువు సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అర్హులైన పట్టభద్రులందరూ నిర్దీత గడువులోగా దరఖాస్తు చేసుకునేలా కృషి చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.

ఘనంగా చిట్యాలలో 50వ ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను గ్రామాల్లోకి తీసుకెళ్లే ప్రజలను చైతన్య వంతులను చేయాలి

అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ , అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత పుల్ల మల్లయ్య



భూపాలపల్లి/ చిట్యాల మీడియా టుడే నవంబర్ 2

చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నె యుగెందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ సృష్టి కర్త, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయా సాధన కోసం గత 50 సంవత్సరాలుగా ఆవిరామంగా కృషి చేస్తున్నా అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జాతీయ అవార్డు గ్రహీత పుల్ల మల్లయ్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి కేక్ కట్ చేయగా మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైయస్సార్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ లు మాట్లాడుతూ 1976వ సంవత్సరములో అణగారిన వర్గాల ఆత్మ గౌరవం కోసం అంబేద్కర్ ఆలోచనలు సిద్ధాంతాలను యువతలోకి తీసుకెళ్ళాలనే లక్ష్యంతో స్థాపించబడిన అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకోవడం చరిత్రలో ఒక మైలు రాయిదాటిందన్నారు. నాటి నుండి నేటి వరకు దళితుల విద్యా ఉద్యోగ సామజిక ఆర్థిక రాజకీయ మన హక్కుల కోసం రిజర్వేషన్ల పరిరక్షణ కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశ రాష్ట్ర వ్యాప్తంగా దళితుల పై మహిళల పై జరుగుతున్న అనేక సంఘటనలపై సంఘం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఈ నెల 14న హైదరబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను దళిత బహుజన నాయకులు మేదావులు విద్యావంతులు ఉద్యోగులు శ్రేయోభిలాషులు మిత్రులు వివిధ సంఘాల నాయకులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ వాదులు మహిళలు కుల మతాలకు రాజాకీయ పార్టీలకు అతీతంగా అందరూ విచ్చసి ఉత్సవాలను విజయ వంతం చేయాలని వైయస్సార్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం భూపాల్ పల్లి నియోజకవర్గ కన్వీనర్ అరకొండ రాజయ్య చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు మంగళపెల్లి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల భద్రయ్య ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు ఎంఎస్పి మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ వార్డు సభ్యులు పుల్ల నిర్మల సతీష్ కుమార్ శనిగరపు మొగిలి మైదానం కావ్య శ్రీకాంత్ అంబేద్కర్ వాదులు గురుకుంట్ల కిరణ్ మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు గుర్రపు రాజమౌళి గడ్డం సదానందం పార్లపల్లి కుమార్ కొర్రి సాంబశివుడు గుర్రపు శంకర్ అరకొండ రాకేష్ కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

అక్షర తూటా-మలిదశ ఉద్యమ తొలిపొద్దు గూడ అంజన్న

-ఘనంగా ప్రజాకవి 71వ జయంతివేడుకలు,అమరవీరుల -స్తూపం వద్ద ఘన నివాళులు



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి

తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో తన పాటలతో ప్రజలను చైతన్యపరిచిన ప్రముఖ ప్రజాకవి గూడ అంజన్న 71వ జయంతి వేడుకలను ఖమ్మం నగరంలోని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. గూడ అంజన్న మిత్రుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షులు పాగి వెంకన్న అధ్యక్షత వహించారు. ఉద్యమకారులు, మేధావులు, కవులు, సాంస్కృతిక సారథులు, జానపద కళాకారులు, రచయితలు, ప్రజాసంఘాల నాయకులు,అభ్యుదయవాదులు, సాహితీవేత్తలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.1955లో ఆదిలాబాద్ జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో లక్ష్మయ్య, లక్ష్మమ్మ దంపతులకు గూడ అంజన్న జన్మించారు. తొలినాళ్లలో జనశక్తి పార్టీలో పనిచేసిన ఆయన, 'ఊరెడిసినే బోదనయ్యా.. ఉరిపోసుకుని సద్దునా' అనే పాటతో ప్రజలకు పరిచయమయ్యారు. అనంతరం ఆయన రచించిన వందలాది పాటలు ప్రజా ఉద్యమాలకు ఊపిరిగా నిలిచాయి.'ఊరు మనదిరా.. ఈ వాడ మనదిరా.. పల్లె మనదిరా.. ప్రతి పనికి మనం రా', 'భద్రం కొడుకో.. నా కొడుకో.. కొమురన్న జర పైలం కొడుకో', 'నాంపల్లి స్టేషన్ కాడ రాజాలింగో రాజాలింగ', 'తెలంగాణకు తోటి పాలు నీవా' వంటి పాటలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయి. అలాగే తెలంగాణ జెండా ఎత్తాలంటూ పిలుపునిచ్చిన ఆయన గీతాలు ఉద్యమకారుల్లో చైతన్యాన్ని నింపాయి.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గూడ అంజన్న వంటి ప్రజాకవులను స్మరించుకోవడం, వారి సాహిత్యాన్ని భావితరాలకు పరిచయం చేయడం మనందరి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన పాటలు ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై గూడ అంజన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.భావితరాలకు గూడ అంజన్న పాటలు, ఆశయాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, ఖమ్మం జిల్లాలో ప్రజాకవులు, కళాకారులు, సాహితీవేత్తలను స్మరించుకునే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని వక్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గేయ రచయిత, ప్రజాకవి యశ్‌పాల్, గుంతేటి వీరభద్రం, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఐలన్న, దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, చిర్రా రవి, సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ శ్రీనివాస్, దేవిరెడ్డి విజయ్, కోరిపల్లి శ్రీను, పెళ్లూరు విజయ్, పమ్మి రవి, మిమిక్రీ సుధాకర్, రేలా జాన్, నకిరికంటి వెంకట్, బంక భద్రయ్య, మేడ ముత్తయ్య, గుడిపల్లి పుల్లారావు, నాగేంద్రబాబు, చిలకపత్తిని కనకయ్య, నారమళ్ల వెంకట్పర్లు, తెలగమల్ల గోవిందు, సోమరాజు, మహిళా ప్రతినిధులు ఉపేంద్ర భాయ్, బొబ్బిలి భరత్ చంద్ర, వి 5 కె.వి., టీవీన్జీవో ప్రభాకర్ చారి తదితర ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

కొడకండ్ల మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయాలి!

మొహమ్మద్ షన్నా, కొడకండ్ల ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో వినతి

కొడకండ్ల, జనగామ జిల్లా:

పాలకుర్తి నియోజకవర్గంలోని జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ, కొడకండ్ల ఉపసర్పంచ్ ఎండీ షన్నా ఆధ్వర్యంలో స్థానిక ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్ ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొడకండ్ల మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం ద్వారా మండలంలోని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు లభించడంతో పాటు, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు .మండలంలోని విద్యార్థుల విద్యా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, కొడకండ్ల మండల కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

స్థలాల సర్వే చేపట్టి వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తాం

ఈ సందర్భంగా తాసిల్దార్ అనిల్ బాబు స్పందిస్తూ.. గతంలో కొడకండ్ల మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న రెండు స్థలాలకు సంబంధించిన వివరాలను అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మరోసారి అందుబాటులో ఉన్న స్థలాలను సర్వే చేయిస్తున్నామని, సర్వే మ్యాప్‌తో పాటు సంబంధిత వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామని వివరించారు.కొడకండ్ల మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు జరిగితే మండలంలోని అనేక గ్రామాల విద్యార్థులకు



ప్రయోజనం చేకూరుతుందని, అందువల్ల ఈ అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొని కొడకండ్ల మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌కు మద్దతు తెలిపారు.

గద్వాల జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సాప్ ఖాతా

డబ్బులు అడిగితే నమ్మవద్దు: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ -సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డబ్బుల డిమాండ్ చేసిన వారిపై సైబర్ క్రైమ్ కేసు నమోదు -అధికారుల పేరుతో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి

నాగరాజు నవంబర్ (02)

జిల్లా కలెక్టర్ పేరు,ఫొటోతో నకిలీ వాట్సాప్ ఖాతాల ద్వారా డబ్బులు కోరుతున్న సందేశాలను నమ్మవద్దని, ఎవరూ డబ్బులు పంపి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లా కలెక్టర్ పేరు,ఫొటోను వాట్సాప్ డీపీగా పెట్టుకుని, ఆయన పేరుతో ముఖ్యంగా 8974808916 నంబర్‌తో ప్రజలకు సందేశాలు పంపిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. తన పేరుతో డబ్బులు కోరుతూ వచ్చే ఇటువంటి సందేశాలు పూర్తిగా నకిలీవని, వాటిని ఎవరూ నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు పంపి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు.ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న వారిపై ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించినట్లు వెల్లడించారు.వాట్సాప్‌లో లేదా సోషల్ మీడియాలో కలెక్టర్ ప్రభుత్వ అధికారుల ఫొటోలు,పేర్లు, హోదాలు కనిపించినంత మాత్రాన అవి నిజమైన ఖాతాలని నమ్మవద్దని తెలిపారు. ప్రభుత్వ అధికారులు,జిల్లా కలెక్టర్ పేర్లను దుర్వినియోగం చేస్తూ ప్రజలను మోసం చేయడం తీవ్రమైన నేరమని,ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .జిల్లా కలెక్టర్ లేదా ఇతర అధికారుల పేరుతో డబ్బులు అడిగే వ్యక్తులను నమ్మవద్దని, ఎవరూ మోసపోవద్దని ఇలాంటి నకిలీ ఖాతాలు లేదా సందేశాలు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కరాటేలో కోదాడ విద్యార్థుల పతకాల పంట



కోదాడ, నవంబర్ 02 (మీడియా టుడే)-:

ఖమ్మం పట్టణంలోని వర్తక సంఘం భవనం నందు 32వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్ జల్లెల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగినటువంటి ఈ పోటీలలో నేతాజీ కరాటే అకాడమీ కోదాడకు చెందిన కుందూరు రూపక్,గోలి కార్తిక,మామిడి అశ్విక్,గోలి గుణసింహ, అనిపంగు కాంక్ష, కొన్నే ప్రణవ్, మామిడి ధార్మిక విద్యార్థులు కరాటేలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు,వెండి పతకాలను గెలుపొందారు.ఈ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి గ్రాండ్ మాస్టర్,ప్రముఖ సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ విద్యార్థినిలకు ఆత్మ రక్షణకై కరాటే నేర్చుకుని ఉండాలని, ముఖ్యంగా నేటి మహిళలపై జరుగుతున్న అగత్యాలకు ధీటుగా ఎదుర్కొనేందుకు వారి ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని సూచించారు.కరాటే ద్వారా శారీరక దృఢత్వం మానసిక స్థితి ఏకాగ్రత పెంపొందించుకొనుటకై కరాటే ఎంతో పడుతుందని తెలిపారు. తదనంతరం ఆయన నేతాజీ కరాటే అకాడమీ (జే కే ఏ డబ్ల్యూ ఎఫ్) మాస్టర్ కుందూరు సూర్యను మెమెంటుతో సత్కరించి అభినందించారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: నవంబర్ 02

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ,హౌజింగ్, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 147 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



చిగురుమామిడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి డిమాండ్..

తహసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ మహాధర్నా..

కరువు మండలంగా ప్రకటించని ఎడల మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్...

దశాబ్దాల మెట్ట ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం దారుణమని ఆవేదన...

ప్రకృతి కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ నాయకుల ఆగ్రహం...



చిగురుమామిడి: మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 02

: దశాబ్దాల కాలంగా కరువుతో అల్లాడుతున్న చిగురుమామిడి మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న చిగురుమామిడి మండలంలో ఇంతటి తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నా,ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. దశాబ్దాలుగా మెట్ట ప్రాంతంగా ఉన్న ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,రైతులకు న్యాయం చేయలేని పక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే ఈర్ష్యతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని నాయకులు ఆరోపించారు. ఒకవైపు ప్రాజెక్టులను గాలికొదిలేసి, మరోవైపు వరి వేయవద్దంటూ రైతులను భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం మండలంలో నెలకొన్న పరిస్థితులు ప్రకృతి ఇచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల తెచ్చిన కరువు అని వారు స్పష్టం చేశారు. చిగురుమామిడి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని,మండలానికి కరువు సహాయం కింద పెద్ద ఎత్తున ప్రత్యేక నిధులు మంజూరు చేసి, వెంటనే విడుదల చేయాలన్నారు. 420అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే వెంటనే దిగిపోవాలన్నారు.రైతులకు న్యాయం జరిగే వరకు, మండల ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కనకయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి,సర్పంచ్ బోయిని రమేష్,మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, మాజీసర్పంచ్ లు సన్నీల్ల వెంకటేష్,బెజ్జంకి లక్ష్మణ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు మిట్టపల్లి మల్లేశం,కత్తుల రమేష్ యాదవ్, పెసరి రాజేశం,హనుమడ్ల సత్యనారాయణ,బుర్ర తిరుపతి గౌడ్,ఎస్ కే సిరాజ్,ఉపసర్పంచ్ లు మేడబోయిన రాజు,కాసర్ల హరీష్,కాశబోయిన రాజు యాదవ్,శ్యామకూర సంపత్ రెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి,చెప్యాల నారాయణరెడ్డి,తాటికొండ సందీప్ రెడ్డి,కత్తుల ప్రశాంత్,అంజిరెడ్డి,సిద్దెంకి రాయమల్లు,తోట శ్రీనివాస్,చెరుకు సంజీవ్,కిష్టారెడ్డి, వార్డ్ సభ్యుడు లక్ష్మయ్య,పరిపాటి రవీందర్ రెడ్డి, బండారి మల్లేశం,పాండావుల సంపత్,మ్యాదరవేణి ప్రవీణ్ యాదవ్,బిళ్ళ చంద్రరెడ్డి,మహంకాళి కొమురయ్య,కాలువల సంపత్ రెడ్డి,మల్లికార్జున్,షరీఫ్,చెరుకు హరీష్,సతీష్,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీసుల కుటుంబాలకు డిజిపి వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ. 5.10 లక్షల గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



విధుల్లో ఉండగా రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని పోలీసు కానిస్టేబుల్స్ కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర పోలీసు సంక్షేమ విభాగం నుండి మంజూరైన గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పరిహారం చెక్కులను ఈరోజు సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. విధుల్లో మరణించిన కానిస్టేబుళ్లు వి. పరంధాములు, పి. వెంకటేశం, పి. నవీన్ కుమార్ గార్ల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 5.10 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులను కమిషనర్ కార్యాలయంలో సీపీ అందజేశారు. సీపీ గారు మాట్లాడుతూ...పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన సిబ్బంది కుటుంబాలను ఆదుకోవడంలో పోలీసు సంక్షేమ విభాగం ఎల్లప్పుడూ ముందుంటుంది. మరణించిన సిబ్బంది సేవలు వెలకట్టలేనివి. వారి కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, వారికి రావాల్సిన అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ ఫలాలను, డిపార్ట్మెంట్ సహాయక చర్యలను త్వరితగతిన అందిస్తాం అని తెలిపారు. ఏఓ రమాదేవి , సూపరిండెంట్ అలీషా నిమ్మల, జూనియర్ అసిస్టెంట్ రవి రాజు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేసియో చెక్ లు అందజేసిన జిల్లా ఎస్పీటి. శ్రీనివాస రావు,

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు నవంబర్ (02)



విధి నిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో 2025 సంవత్సరం లో అనారోగ్యం తో మృతి చెందిన హోమ్ గార్డ్ అధికారి ఏ.స్వాములు, 2024 సంవత్సరం లో రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన హోమ్ గార్డ్ అధికారి కె.ధన్ రాజ్ రాథోడ్ ల కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేసియో ఫండ్స్ క్రింద తల 5 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధి నిర్వహణలో మృతి చెందిన సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మృతిచెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ద్వారా అందాల్సిన సంక్షేమ ప్రయోజనాలు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారికి అందాల్సిన మిగిలిన ప్రయోజనాలు కూడా త్వరితగతిన అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల పోలీస్ శాఖ నిరంతరం బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో సాయి కృష్ణ, ఆర్.ఐ వెంకట్,స్వాములు కుటుంబ సభ్యులు కళావతి,దన్ రాజ్ రాథోడ్ భార్య భావన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

2027ఎమ్మెల్సీ ఎన్నికలు.. గ్రాడ్యుయేట్ల ఓటు నమోదు కోసం అవగాహన

గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

ఎలుకూరు, నవంబర్ 2 మీడియా టుడే



2027 సంవత్సరంలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 2023 సంవత్సరం వరకు డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని కోరుతూ సోమవారం చిలుకూరు మండల పరిధిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాల అధ్యాపకులను ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈఓ ఎస్.ఎస్.రావు కలిసి అవగాహన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ కళాశాల ఇన్చార్జి నరేందర్‌తో పాటు అధ్యాపకులను కలిసి ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ, 2027లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు తమ ఎంఎస్ కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఫార్మసీ కళాశాల ఇన్చార్జి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

-ప్రజావాణికి 99 పిర్యాదుల స్వీకరణ



మహబూబ్ నగర్. నవంబర్02(మీడియా టుడే ప్రతినిధి):- ప్రజావాణిలో అర్జిదారుల నుండి అందిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని, అలాగే పెండింగ్ దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, వచ్చే ప్రజావాణి నాటికి అన్ని పెండింగ్ దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను అదనపు కలెక్టర్ సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , మైనింగ్, అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 99 వినతులను అధికారులు స్వీకరించారు.

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం.

ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ప్రజావాణికి అధికారులు సమయపాలన పాటించాలని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో ప్రజావాణికి గైర్హాజరు కావద్దని అన్నారు. అత్యవసర పనుల నిమిత్తం బయటకు వెళ్లాల్సి వస్తే జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష.

జిల్లా కలెక్టర్‌కు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు జిల్లా స్థాయి అధికారుల వద్ద మొత్తం 253 పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నవి 121 ఉన్నాయని తెలిపారు. ఆర్.డి.ఓ, తహసీల్దార్ల వద్ద 300 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 174 దరఖాస్తులు 30 రోజులకు పైగా పరిష్కారం కాకుండా ఉన్నాయని వెల్లడించారు. ఎంపీడీఓల వద్ద 18 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో తొమ్మిది 30 రోజులు దాటినవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇతర మండల స్థాయి శాఖల అధికారుల వద్ద 127 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 95 దరఖాస్తులు 30 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల పరిధిలో 92 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 60 దరఖాస్తులు 30 రోజులకు పైగా పరిష్కారం కాలేదని చెప్పారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఇప్పటికే పలుమార్లు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆశించిన పురోగతి కనిపించడం లేదని అన్నారు. అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తమ పరిధిలో లేని సమస్యలపై సంబంధిత శాఖలకు స్పష్టమైన ఎండార్స్‌మెంట్ జారీ చేయాలని సూచించారు. వచ్చే ప్రజావాణి నాటికి పెండింగ్ దరఖాస్తుల సంఖ్య '0' కు తీసుకురావాలని ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు, కౌంటర్ అఫిడవిట్లు, ప్రభుత్వ ఉత్తర్వులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌కు సంబంధించిన కేసుల్లో ఆయా శాఖల అధికారులు సమయానికి అవసరమైన సమాచారాన్ని అందించి, కౌంటర్లు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాఖలవారీగా, మండలాలవారీగా కోర్టు కేసుల వివరాలను సేకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారికి సూచించారు.

మండల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ.

మండల స్థాయి ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాలను సందర్శించి, ఎం.పి.డి.ఓ లు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు, శాఖలవారీ లక్ష్యాల అమలుపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను విభజించుకుని, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. వీబీజీ రామ్ జీ, ఎల్‌నినో ప్రభావం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన 55 అంశాలపై ఎం.పి.డి.ఓలు ₹6:39 జూఎ, 2/11/2026₹ ౦91 90003 33035: పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ప్రతి అంశంలో సాధించిన పురోగతిని పరిశీలిస్తానని, లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఎం.పి.డి.ఓలతో పాటు ఏ.పి.ఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తానని తెలిపారు. ఇకపై ఎ. పి.డీ.ఓ లతో ప్రతిరోజూ టెలీ కాన్ఫరెన్స్ లేదా వెబ్ సమావేశాలు నిర్వహించి, లక్ష్యాల సాధనపై సమీక్షిస్తానని వెల్లడించారు. ఇతర జిల్లాల్లో పురోగతి సాధిస్తున్నప్పటికీ మహబూబ్‌నగర్ జిల్లాలో ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం క్షేత్రస్థాయి పర్యటనల ఫోటోలు పంపించడం కాకుండా, వాస్తవంగా పనులు పూర్తిచేసి పురోగతి చూపించాలని స్పష్టం చేశారు.

ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు చర్యలు.

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తాగునీరు, పశువులకు నీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్లు, నీటి కుంటలు, యుద్ధ ప్రాతిపదికన నిర్మించి నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. పశువులకు పచ్చిమేత పెంపకానికి ప్రోత్సాహకం అందించే పథకంపై పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో నిర్మించిన పశువుల తొట్టెల మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త తొట్టెల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఇప్పటికే మంజూరైన పనులను కూడా వేగవంతం చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి.

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎం.పి.డి.ఓలను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు పంపించడంతో సరిపెట్టకుండా, మంజూరైన ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్లలో ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న నేపథ్యంలో అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కల్పించి, నిర్మాణాలు ప్రారంభించేలా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వార్డు సభ్యులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో గుడిసెలు లేకుండా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి.

మురసు తుఫాన్ కారణంగా రానున్న మూడు రోజుల్లో మహబూబ్ నగర్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మధుసూదన్ నాయక్ సూచించారు. మండలాలలో తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓలు తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ అధికారులకు ముందస్తు సూచనలు జారీ చేయాలన్నారు. గతంలో వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇబ్బందులు ఎదురైన లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు సోమవారం ఉదయమే తమకు కేటాయించిన మండలాలకు వెళ్లి, అక్కడి అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో ప్రాణనష్టం, పశువుల నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కాజ్ వేల పై వర్షపు నీరు పొంగి ప్రవహించే అవకాశం ఉందని,అట్టి ప్రాంతాల్లో తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా మురుసు తుఫాను కారణంగా జిల్లాలోని రైతుల పంట పొలాలు నష్టపోయే అవకాశం ఉన్నందున, నవంబర్ 3, 4 తేదీలలో రైతులు ఎటువంటి పంట కోతలు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించాలని అన్నారు. ఇప్పటికే కోతలు పూర్తయిన పంటలను ఎత్తైన, నీళ్ల నిలువ ఉండని ప్రదేశంలో టార్పాలిన్ కవర్లతో కప్పి సురక్షితంగా ఉంచుకోవాలని అన్నారు. తుఫాన్ వల్ల భీకర గాలులు , పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు చెట్ల కింద, కరెంటు స్తంభాల వద్ద ఉండకూడదని రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు.

బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలి: రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . ఎల్.బి. హరిప్రియ.

అధికారులతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . ఎల్.బి. హరిప్రియ మాట్లాడుతూ, జిల్లా లోని అన్ని శాఖల్లో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని మొత్తం 78 శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అందించాలని కోరగా, ఇప్పటివరకు 36 శాఖల నుంచి మాత్రమే ధ్రువీకరణ సమాచారం అందిందని, మరో 42 శాఖల నుంచి సమాచారం రావాల్సి ఉందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లోని సిబ్బంది వివరాలు, ఖాళీల స్థితిగతులు, రోస్టర్ పాయింట్లను సరిచూసుకుని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నివేదికలు పంపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ, డి.ఆర్.ఓ ఎ.నిర్మల, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ యాదగిరి, జెడ్ . పి.సి.ఈ.ఓ, ఇన్చార్జి డి. పి.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రూ.18 వేల వేతన హామీని నిలబెట్టుకోవాలి

- రూ.13 వేలతో కుటుంబం గడవడం ఎలా సాధ్యం: కూనంనేని

- కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహాధర్నా.

భద్రాద్రి కొత్తగూడెం ,నవంబర్02(మీడియా టుడే): అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన రూ.18,000 వేతన పెంపు హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట వందలాది మంది అంగన్వాడీ కార్యకర్తలతో కలెక్టరేట్ ముట్టడి, మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కూనంనేని మాట్లాడుతూ, అంగన్వాడీలు ఏళ్లుగా గ్రామీణ, పట్టణ ప్రగతిలో భాగస్వాములవుతూ మాతాశిశు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని, శిశు, గర్భిణుల మరణాల నివారణకు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఇస్తున్న రూ.13 వేల వేతనంతో కుటుంబం బ్రతకడం సాధ్యం కాదని, సామాన్య కార్మికుల వేతనాల పెంపుపై నిర్లక్ష్యం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీ నెరవేర్చకపోతే పోరాటం తప్పదని, అదనపు పనిభారం మోపితే ఊరుకోబోమని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్రాల అద్దెలు, గ్యాస్, ఆరోగ్యలక్ష్మి పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయకుండా తాత్సారం చేయడం దుర్మార్గమన్నారు. కేంద్రాలకు నాణ్యత లేని సరుకులు సరఫరా చేస్తున్న టెండర్లను రద్దు చేసి, శనగలు, కారం, చింతపండు, గుడ్లు నాణ్యమైనవి పంపిణీ చేయాలని, టీచర్లపై బలవంతంగా రుద్దుతున్న బీఎల్‌వో డ్యూటీలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు పీఎఫ్, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పిస్తూ, ఆయాలకు కనీసం రూ.10 వేల వేతనం అందించాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఖాళీగా ఉన్న గ్రేడ్-2 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని స్పష్టం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా సంక్షేమ శాఖ అధికారి తారకు అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, వేల్పుల మల్లికార్జున్, భూక్యా శ్రీనివాస్, రెడ్డి అరుణ, విజయ, భారతి, సంధ్య, ఇందిర, మీనాకుమారి, కృష్ణకుమారి, సమ్మక్క, చిన్నారి, శ్రీదేవి, సునీత, సరస్వతి, సుజాత, శోభారాణి, గుర్రం వెంకటేశ్వర్లు, ప్రసాద్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రైతు మహాసభలకు ఇంటికొకరు.. ఊరుకో బండి!

నవంబర్ 15న లక్షలాది మంది రైతులతో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి

మాధవగూడెంలో ఏఐకేఎస్ జెండా ఆవిష్కరణ



చిలుకూరు, నవంబర్ 2 మీడియా టుడే

నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరగనున్న అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా చిలు కూరు మండలం మాధవ గూడెం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఏఐకేఎస్ జెండాను ఆవిష్కరించి, మహాసభల ప్రచార కార్య(కమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేద రమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. నల్లగొండలో జరిగే రైతు సంఘం 36వ జాతీయ మహా సభలకు దేశవ్యాప్తంగా సుమారు 1,000 మంది ప్రతినిధులు, వ్యవసాయ రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు. నవంబర్ 15న లక్షలాది మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు, ప్రతి ఊరి నుంచి ఒక బండి నల్లగొండకు తరలిరావాలని పిలుపు నిచ్చారు. దేశ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, రైతుల సంక్షేమం, వ్యవసాయ విధానాల్లో మార్పులు, విత్తనాలు, మార్కెటింగ్, వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించి తీర్మానాలు, డాక్యుమెంట్లు ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. దేశ రైతాంగ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఈ మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని చాటిన నల్లగొండ గడ్డపై తొలిసారిగా అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, ఈ మహాసభలు రైతుల ఐక్యతకు, ఉద్యమ బలోపేతానికి దోహదపడతాయని తెలిపారు. అందువల్ల చిలుకూరు మండలంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నవంబర్ 15న జరిగే బహిరంగ సభను, 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జె. నరసింహారావు, దేవారం వెంకటరెడ్డి, నాగేటి రాములు, అంజయ్య, కోటేశ్వరరావు, రామారావు, కోటయ్య, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మహిళ మోర్చ మండల నూతన కమిటీ ఎన్నిక

ఉపాధ్యక్షురాలు గూడెల్లి స్వప్న - ప్రధాన కార్యదర్శిరాలు ఎండ్ర ప్రమోద

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడి

ఇల్లంతకుంట మండల రిపోర్టర్

మీడియా టుడే , నవంబర్ 02



ఇల్లంతకుంట బీజేపీ మహిళ మోర్చ అధ్యక్షురాలు మారవేణి దివ్య ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మండల మహిళ మోర్చ కమిటీ ఏర్పాటు చేసారు మండలం బిజెపి మహిళ మోర్చ ఉపాధ్యక్షురాలు గూడెల్లి స్వప్న , ప్రధానకార్యదర్శిరాలు ఎండ్ర ప్రమోద, లకు నియామక పత్రాలను సీనియర్ నాయకులు తో కలిసి అందించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్వప్న , ప్రమోద , మాట్లాడుతూ మా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బిజెపి పార్టీ మండల కేంద్రంలో మహిళలను ఐకమత్యం చేసి పార్టీ కోసం నిరంతరం కృషి చేసి పటిష్టంగా బలోపేతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు ముత్తక్క మండల, కార్యదర్శిరాలు అలువాల భారతి , రాష్ట్ర నాయకుడు మ్యాకల మల్లేశం, జిల్లా ఏసీ మోర్చ జనరల్ సెక్రటరీ మామిడి హరీష్ , మండల నాయకులు మారవేణి శ్రీశైలం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత

- గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడిన జిల్లా ఎస్పీ డి.జానకి.

ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి.

-- అధికారులకు ఎస్పీ ఆదేశం.



మహబూబ్ నగర్. నవంబర్ 02(మీడియా టుడే ప్రతినిధి):- ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ .జానకి, నేరుగా మాట్లాడి వారి సమస్యలు,ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వయంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడంతో పాటు, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని ఫిర్యాదులను స్వీకరించాలని సూచించారు.ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, చట్టపరిధిలో వేగంగా స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

నారాయణపేట పట్టణంలోని ప్రతి వార్డుకు రూ.10 లక్షలు కేటాయించాలి

ప్రజాధనాన్ని ప్రజల అవసరాల కోసం వినియోగించాలి

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటేష్ గౌడ్



నారాయణపేట, అక్టోబర్ 2, మీడియా టుడే ప్రతినిధి

బీజేపీ మున్సిపల్ చైర్మన్ కొండా శ్వేత సత్య యాదవ్ గారు బాధ్యతలు చేపట్టి 9 నెలలు గడుస్తున్నా, ఇప్పటికే 4 కౌన్సిల్ సమావేశాలు జరిగినప్పటికీ పట్టణంలోని ఏ ఒక్క వార్డులోనూ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకపోవడం విచారకరమని నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటేష్ గౌడ్ విమర్శించారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలోనూ బిల్లుల ఆమోదానికే ప్రాధాన్యత ఇస్తున్నారే తప్ప, వార్డుల అభివృద్ధిని, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. వార్డుల అభివృద్ధి కోసం నిధులు అడిగితే మున్సిపాలిటీలో డబ్బులు లేవని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పట్టణం లో అనేక వార్డుల్లో చిన్న చిన్న సమస్యలు చాలా ఉన్నాయి 9 నెలలు గడుస్తున్నా పరిష్కరించడంలో విఫలం అయ్యారు. పట్టణంలోని వార్డుల అభివృద్ధిపై శ్రద్ధ చూపించాలని, ప్రజాధనాన్ని ప్రజల అవసరాల కోసం వినియోగించాలని సూచించారు.కనీసం ఈ కౌన్సిల్ సమావేశంలోనైనా వార్డుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, నారాయణపేట పట్టణంలోని ప్రతి వార్డుకు రూ.10 లక్షల చొప్పున అభివృద్ధి నిధులు కేటాయించాలని నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

చెరువు భూములు కాపాడాలని ఎమ్మార్వో కి వినతి

చిలుకూరు, నవంబర్ 2 మీడియా టుడే



చిలుకూరు మండలంలోని నారాయణపురం చెరువును పలువురు ఆక్రమిస్తున్నారని, ఆ చెరువు భూములను కాపాడాలని కోరుతూ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.చెరువు ఆక్రమణల వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, మత్స్యకారుల జీవనానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. చెరువు ఆక్రమణలను అరికట్టి, చెరువు భూములను పరిరక్షించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

17 ఏళ్లుగా సమస్యల చీకట్లోనే రాజీవ్ గృహకల్ప!

అభివృద్ధి హామీలు నీటిమూటలేనా? అధికారుల నిర్లక్ష్యంపై సంక్షేమ సంఘం సమరశంఖం!

సీఎంసీ కార్యాలయం ఎదుట కాలనీవాసుల భారీ నిరసన

డ్రైనేజీ నుంచి వీధి దీపాల వరకు సమస్యల సుడిగుండం.. ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్

డీసీ లక్ష్మీ ప్రసన్నకు వినతిపత్రం.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



కుత్బుల్లాపూర్, ప్రతినిధి మీడియా టుడే నవంబర్ 2

రాజీవ్ గృహకల్ప కాలనీ సమస్యలపై మరోసారి నిరసన గళం వినిపించింది. 17 ఏళ్లు గడిచినా కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలమైందంటూ కాలనీ సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. అభివృద్ధి మాటలకే పరిమితమైందని, సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని మండిపడింది. ఈ నేపథ్యంలో సోమవారం చింతల్ సీఎంసీ సర్కిల్ కార్యాలయం ఎదుట కాలనీవాసులతో కలిసి భారీ నిరసన చేపట్టి అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లింది.

పదివేల మందికి పైగా జనాభా.. అభివృద్ధి మాత్రం శూన్యం!

రాజీవ్ గృహకల్ప ఏర్పాటై సుమారు 17 ఏళ్లు గడుస్తున్నా కాలనీలో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పదివేల మందికి పైగా నివసిస్తున్న ప్రాంతంలో జనాభాకు తగినట్లుగా అభివృద్ధి జరగకపోవడం విచారకరమన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, మహిళా భవనం, సంక్షేమ సంఘం కార్యాలయం, పార్కుల అభివృద్ధి, విద్యుత్ సదుపాయాలు, వీధి దీపాలు, పోలింగ్ బూత్ ఏర్పాటు వంటి కీలక సమస్యలు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రత్యేక నిధులు కేటాయించాలి.. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి!

ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మారం అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధిపై అధికారులు ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎన్నిసార్లు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించడం లేదని అసహనం వ్యక్తం చేశారు.అనంతరం ప్రజావాణిలో డీసీ లక్ష్మీ ప్రసన్నను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపై డీసీ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి నర్సింహారెడ్డి, జగదీశ్, బాన్సువాడ వెంకటేష్, నాగభూషణం, సంక్షేమ సంఘం నాయకులు, మహిళా సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

"పొదుపు చేసిన విద్యుత్తు -ఉత్పత్తి చేసిన విద్యుత్‌తో సమానం"

-సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత.

-అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్లు, టీవీలను తప్పనిసరిగా స్విచ్ ఆఫ్ చేయాలి.

-బీఈఈ స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ ఉపకరణాలను వినియోగించాలి.

-విద్యుత్ పొదుపుపై అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించి, విద్యుత్‌ను పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్‌తో కలిసి విద్యుత్ పొదుపుపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడం ఎంతో అవసరమని తెలిపారు. ఇళ్లలో, కార్యాలయాల్లో అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్లు ఆఫ్ చేయాలని, టీవీలను వినియోగించని సమయంలో పూర్తిగా స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. పొదుపు చేసిన విద్యుత్తు ఉత్పత్తి చేసిన విద్యుత్తుతో సమానమని, విద్యుత్ ఆదా చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడిన వారమవుతామని తెలిపారు.లైఫ్ మిషన్‌లో భాగంగా పర్యావరణహిత జీవనశైలిని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. చిన్న చిన్న మార్పులు, అలవాట్ల ద్వారా పెద్ద మొత్తంలో విద్యుత్‌ను ఆదా చేయవచ్చని పేర్కొన్నారు.విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు బీఈఈ స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ ఉపకరణాలు, ఇంధన సామర్థ్యం కలిగిన పరికరాలను వినియోగించాలని సూచించారు. వీటి ద్వారా విద్యుత్ వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్ బిల్లులు కూడా తగ్గు తాయని తెలిపారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించడం ద్వారా వాహనాల నుంచి వెలువడే కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల ఇంధన ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.వేసవిలో ఏసీలను 25 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉంచడం ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించవచ్చని, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల్లో ఎనర్జీ సేవింగ్ మోడ్‌ను వినియోగించాలని సూచించారు. దీనివల్ల విద్యుత్ ఆదా కావడంతో పాటు పరికరాల బ్యాటరీ సామర్థ్యం, జీవితకాలం పెరుగుతాయని తెలిపారు.విద్యుత్ పొదుపు వల్ల విద్యుత్ బిల్లుల తగ్గింపు, ఇంధన భద్రత, మెరుగైన ఆరోగ్యం, స్వచ్ఛమైన పర్యావరణం, సహజ వనరుల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్థిరమైన పర్యావరణాన్ని అందించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్‌తో పాటు అధికారులు, సిబ్బంది విద్యుత్ పొదుపుపై ప్రతిజ్ఞ చేశారు. విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తామని, అనవసర విద్యుత్ వినియోగాన్ని నివారిస్తామని, విద్యుత్ ఆదా చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపును తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకొని, విద్యుత్ ఆదా చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం విద్యుత్ ఆదాకు సంబంధించిన గోడ ప్రతిని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలయ్య నగర్ అభివృద్ధికి కేపీ. వివేకానంద్ అభయహస్తం!

బస్తీల అభివృద్ధే ధ్యేయం.. ప్రజల సంక్షేమమే లక్ష్యం!



కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే నవంబర్ 2

రూ.47.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభం.. మరిన్ని అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే హామీకమ్యూనిటీ హాల్, బతుకమ్మ ఘాట్, ఛత్ పూజ ఘాట్ల నిర్మాణానికి ప్రత్యేక కృషివివేకన్నకు జన నీరాజనం.. జై బీఆర్ఎస్, జై వివేకన్న నినాదాలతో మార్మోగిన బాలయ్య నగర్ బస్తీల అభివృద్ధికి నిధుల వరద పారిస్తూ.. ప్రజల మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ ఎల్బీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ బాలయ్య నగర్ అభివృద్ధికి మరోసారి భరోసా ఇచ్చారు. అభివృద్ధి విషయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని స్పష్టం చేశారు. 125వ గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్‌లో రూ.47.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్లను ఆదివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు.

అభివృద్ధి పనులతో ప్రజలకు భరోసా.. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం!

బాలయ్య నగర్‌కు చేరుకున్న ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు స్థానిక ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. పూలమాలలు, ఘన స్వాగతాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. జై బీఆర్ఎస్.. జైజై వివేకన్న అంటూ చేసిన నినాదాలతో బస్తీ మార్మోగింది. ఎమ్మెల్యేపై ప్రజలు చూపిన అభిమానం, ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

బాలయ్య నగర్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలు అధికంగా నివసించే బాలయ్య నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. బస్తీ అభివృద్ధి కోసం వ్యవస్థాపకులు ఎల్లయ్య చేసిన కృషి, త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. గత పన్నెండేళ్లుగా కోట్లాది రూపాయల నిధులతో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు కల్పించినట్లు వివరించారు.

మాటలకే పరిమితం కాదు.. చేతల్లో అభివృద్ధి!

బాలయ్య నగర్ అభివృద్ధి ప్రస్థానం ఇక్కడితో ఆగదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల చిరకాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు బతుకమ్మ ఘాట్, ఛత్ పూజ ఘాట్ల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం పనిచేస్తానని భరోసా ఇచ్చారు.

ప్రజల ఆదరణే కొండంత బలం.. అభివృద్ధే నా బాధ్యత!

ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, బాలయ్య నగర్ అభివృద్ధి విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయబోనని కేపీ. వివేకానంద్ స్పష్టం చేశారు. ప్రజల ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో స్థానికులను భాగస్వాములను చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ. నాగేష్, ఉపాధ్యక్షులు సిఎస్ఐ, ప్రధాన కార్యదర్శి ఈ. పార్వతి శ్యాంసుందర్, గంగయ్య, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఫాజ్ హత్యకు కుట్ర.. ఐదుగురు అరెస్ట్

- పాత కక్షలతో ప్రతీకార పథకం - బీహార్ నుంచి ఆయుధాల కొనుగోలు.. రెండు నాటు తుపాకులు, 8 తూటాలు స్వాధీనం

- మూసీ పరివాహక ప్రాంతంలో పోలీసుల తనిఖీలు







మీడియా టుడే,ఉప్పల్, నవంబర్ 2:

పాత కక్షల నేపథ్యంలో ఆర్ఫాజ్ అనే వ్యక్తిని హత్య చేసేందుకు కుట్ర పన్నిన ఐదుగురిని మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఉప్పల్ పోలీసులు, ఎస్‌వోటీ ఎల్బీనగర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన చర్యల్లో ఈ కుట్ర వెలుగులోకి వచ్చింది. నిందితుల నుంచి రెండు నాటు తుపాకులు, 8 తూటాలు, మూడు కత్తులు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

మూసీ పరివాహక ప్రాంతంలో పట్టివేత

నవంబర్ 2న ఉదయం ఉప్పల్ మినీ శిల్పారామం వెనుక మూసీ నది సమీపంలోని ఖాళీ ప్రదేశంలో పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోతో ఐదుగురు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా రెండు నాటు తుపాకులు, 8 తూటాలు, మూడు కత్తులు లభించాయి. విచారణలో ఆర్ఫాజ్‌ను హత్య చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పోలీసులు గుర్తించారు.

ప్రతీకారంతో హత్యకు ప్రణాళిక

పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. దాసరి సురేందర్ అలియాస్ సూరి తన భార్య షబానును హత్య చేసినట్లు ఆరోపణలున్నాయి. అనంతరం 2024లో షబా సోదరుడు సల్మాన్ కూడా హత్యకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో షబా మరో సోదరుడు ఆర్ఫాజ్ 2026 జూలైలో సురేందర్‌ను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో జైలుకు వెళ్లిన ఆర్ఫాజ్ ఇటీవల విడుదలయ్యాడు. దీంతో సురేందర్ అనుచరులుగా ఉన్న ఐదుగురు అతడిపై ప్రతీకారం తీర్చుకునేందుకు హత్యకు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది.

బీహార్ నుంచి ఆయుధాల సేకరణ

కుట్రలో భాగంగా తనయ్ కుమార్ అలియాస్ కన్నా, షేక్ అక్బర్ కలిసి ఆదిత్య కుమార్ ఠాకూర్‌కు ఫోన్‌పే ద్వారా రూ.35 వేలు పంపినట్లు పోలీసులు గుర్తించారు. ఆదిత్య బీహార్‌లోని భాగల్పూర్ జిల్లా సైద్‌పూర్ దభ్రా ప్రాంతానికి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తి నుంచి రూ.30 వేలకు రెండు నాటు తుపాకులు, ఆరు తూటాలు కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. వీటితో పాటు మూడు కత్తులను కూడా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

నిందితుల వివరాలు

1. తొకట తనయ్ కుమార్ అలియాస్ కన్నా (26) -- లోన్ రికవరీ ఏజెంట్, ఉప్పల్.2. షేక్ అక్బర్ (26) -- ఆటో డ్రైవర్, మీర్‌పేట.3. ఆదిత్య కుమార్ ఠాకూర్ (33) -- సెక్యూరిటీ గార్డు, ఉప్పల్.4. దుడాని లక్ష్మణ్ సింగ్ అలియాస్ సోను (27) -- వెల్డింగ్ కార్మికుడు, కొత్తపేట.5. వడ్డ్యా వెంకటేశ్ అలియాస్ నాని (22) -- ఆటో డ్రైవర్, అల్మాస్‌గూడ.వీరిలో లక్ష్మణ్ సింగ్ చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్నట్లు, అతడిపై గతంలో 30 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, వాటిలో రెండు హత్య కేసులు కూడా ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు

రెండు నాటు తుపాకులు, 8 తూటాలు (6 ఖఖీ 7.65, 2 ఖఖీ 8 వీవీ), మూడు కత్తులు, రెండు హోండా యాక్టివా వాహనాలు, ఒక ఆటో, నాలుగు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ వివరాలను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు. అక్రమ ఆయుధాలు కలిగి ఉండటం, వ్యక్తిగత కక్షలతో హత్యలకు కుట్ర పన్నడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే సమీప పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పాత హద్దులు తేల్చకుండా కొత్త సర్వేనా

శివారు వెంకటాపూర్ గ్రామస్థుల ప్రశ్న

పాత నక్షా చూపించాల్సిందే.నోటీసు బోర్డులపై శివారు వెంకటాపూర్ గ్రామస్థుల ఆగ్రహం



మర్కుక్ నవంబర్ 02మీడియా టూ డే

మర్కూక్ మండల పరిధిలోని శివారు వెంకటాపూర్, ఎర్రవల్లి గ్రామాల మధ్య భూ సరిహద్దుల సర్వే వివాదానికి దారితీసింది. జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు గత నాలుగు రోజులుగా గ్రామాల శివారు సరిహద్దుల సర్వే నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రెండు గ్రామాల సరిహద్దులో ఉన్న సర్వే నంబర్ 325లో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధికారులు నోటీసు బోర్డులు ఏర్పాటు చేశారని శివారు వెంకటాపూర్ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ముందుగా పాత నక్షప్రకారం శివారు హద్దులు తేల్చిన తర్వాతనే సర్వే నిర్వహించాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సర్వే నంబర్ 325లో ఉన్న 136 ఎకరాల భూములకు సంబంధించి పూర్తిస్థాయి లెక్కలు తేల్చాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 38, 41, 45, 47, 85, 88, 100ల భూములకు కూడా సమగ్రంగా సర్వే నిర్వహించాలని కోరుతున్నారు. సర్వే నంబర్ 325లోని 136 ఎకరాల భూముల లెక్కలు తేల్చకుండా సర్వే కొనసాగిస్తే అడ్డుకుంటామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. దీంతో భూముల సర్వే విషయంలో రెవెన్యూ అధికారులకు, గ్రామస్థులకు మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో మర్కూక్ తహసీల్దార్ సరిత గ్రామస్థులతో చర్చలు జరుపుతూ, సర్వే ప్రక్రియకు సహకరించాలని కోరుతున్నారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం సర్వే నంబర్ 325లోని 136 ఎకరాల భూముల లెక్కలపై స్పష్టత రావాల్సి ఉండటంతో ఈ వివాదం ఎలాంటి మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

అమిత్ షా మహా పాదయాత్రలో ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాదు నవంబర్ 02(మీడియా టుడే ప్రతినిధి):



హైదరాబాదులో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా సోమవారం చేపట్టిన మహా పాదయాత్రలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఆయనతో కలిసి నిజాం కళాశాల నుంచి మోజాంజాహీ మార్కెట్ వరకు నడిచారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భాగ్యనగరానికి రావడంతో తెలంగాణ బీజేపీలో ఉత్సాహం ఉరకలెత్తిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఎస్ ఐఆర్ పై రాహుల్ గాంధీ అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టేందుకే అమిత్ షా భాగ్యనగరానికి విచ్చేశారన్నారు.

క్రికెట్‌లో ఉత్తమ ప్రతిభ చూపాలి ఉన్నత స్థానాలకు ఎదగాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

యువ క్రికెట్ క్రీడాకారిణికి క్రికెట్ కిట్, సామగ్రి అందించిన జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, నవంబర్ 02

క్రికెట్ పోటీల్లో గూడెపు వంశిక ఉత్తమ ప్రతిభ చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఈ నెల 12 వ తేదీ నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయిలో జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్లో రాష్ట్రం తరఫున జిల్లా నుంచి ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన గూడెపు వంశిక పాల్గొననున్నది. ఆ క్రీడాకారిణికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పోర్ట్స్ కిట్, సామగ్రి అందజేసి.. అభినందించారు. నిత్యం సాధన చేయాలని, మంచి ప్రతిభ చూపి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాసు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన బుంగమట్ల కిష్టయ్య కు సన్మానం చేసిన బాల్య మిత్రులు

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 02



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని అతని నివాసంలో బాల్యమిత్రులు కలిసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన గత 30 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉద్యోగం చేసి అక్టోబర్ 31న పదవీ విరమణ పొందిన బుంగమట్ల కిష్టయ్య దంపతులను వారి బాల్య మిత్రులు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు. ఆయన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యాదగిరిగుట్ట డిపోలో ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ పొందారు. పదవి విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారి బాల్య మిత్రులు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, సుంకోజు శ్రీరాములు, బంధారపు లింగస్వామి, బుంగమట్ల లక్ష్మయ్య, మైసోళ్ళ నరసింహ, మైసోళ్ళ శంకరయ్య వెంకటేశం తదితరులు పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్ బాండ్ అందజేత

9 మందికి రూ.2,50,000 చొప్పున బాండ్లను

పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే, నవంబర్ 02

ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్ బాండ్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన 9 మంది కులాంతర వివాహం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షేమ శాఖ నుంచి ఒక్కో జంటకు మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్ బాండ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

షీ టీం జిల్లా ఇన్ చార్జీ ఎస్సై ఇందిర.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 2):



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా షీ టీం ఇన్చార్జి ఎస్ఐ ఇందిర అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఇందిరా మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవడం వల్ల జీవితాలను నాశనం అవుతాయని అన్నారు. మైనర్లు వాహనాలు నడపవద్దని మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై ప్రమాదం ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల దినచర్య పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అట్టివారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తుందన్నారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం డివిజన్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ పద్మ, మల్లేష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బియ్యం వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

ఉల్లంగిస్తే కఠిన చర్యలు



జగిత్యాల మీడియా టుడే-నవంబర్ 2

జగిత్యాల జిల్లా పరిధిలోని రైస్ మిల్లులు, హోల్‌సేల్ మరియు రిటైల్ బియ్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల అధికారి, జగిత్యాల గారు స్పష్టం చేశారు. మార్కెట్‌లో బియ్యం కృత్రిమ కొరత సృష్టించకుండా, అధిక ధరలకు విక్రయించకుండా పౌరసరఫరాల శాఖ క్షేత్రస్థాయి యంత్రాంగం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు .వ్యాపారులు పాటించవలసిన ముఖ్య నిబంధనలు:మిల్లులు, గోదాములు, దుకాణాలలో అక్రమంగా బియ్యాన్ని నిల్వ ఉంచరాదు.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలి. వీక్రాలేబుళ్లను మార్చడం చట్టరీత్యా నేరం.బాండెడ్ బ్యాగులలో తక్కువ నాణ్యత కలిగిన బియ్యాన్ని నింపి వినియోగదారులను మోసం చేయరాదు.నిర్దేశిత పరిమాణం ప్రకారం తూకం ఉండాలి. 26 కిలోల పేరుతో 24 లేదా 25 కిలోల బస్తాలను విక్రయిస్తే మోసపూరిత కొలతల చట్టం ప్రకారం చర్యలు ఉంటాయి.జిల్లాలోని ప్రతి రైస్ మిల్లు, హోల్‌సేల్, రిటైల్ షాపు ఎదుట స్పష్టంగా కనిపించేలా క్రింది వివరాలు ప్రదర్శించాలి మరియు పత్రాలను సిద్ధంగా ఉంచాలి:1. రోజువారీ నిల్వ వివరాలు, ప్రభుత్వం నిర్ణయించిన విక్రయ ధరల బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.. ట్రేడ్ లైసెన్స్ , జీఎస్టీ ఆహార భద్రతా లైసెన్స్ 3. రోజువారీ కొనుగోలు, అమ్మకాల వివరాలతో కూడిన స్టాక్ రిజిస్టర్. జిల్లాలోని డిప్యూటీ తహశీల్దార్లు , ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. షాపులు, మిల్లుల వద్ద ధరల బోర్డుల ప్రదర్శనను తనిఖీ చేయడంతో పాటు గోదాముల్లో నిల్వలను లెక్కించాలని స్పష్టం చేశారు. ఏదైనా మిల్లు లేదా దుకాణంలో అక్రమ నిల్వలు, ధరల ట్యాంపరింగ్, తూకంలో తేడాలు గమనించినా, రికార్డులు సక్రమంగా లేకున్నా సంబంధిత వ్యాపారులపై నిత్యావసర సరుకుల చట ప్రకారం క్రిమినల్ కేసులు మరియు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చీకట్లకు చెక్.. అభివృద్ధికి వెలుగులు! అభివృద్ధే లక్ష్యం!

గాజుల రామారం మల్లారెడ్డి నగర్‌లో హైమాస్ట్ లైట్ ప్రారంభం

రూ.4.50 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్: ప్రతినిధి మీడియా టుడే నవంబర్ 2

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా 125వ డివిజన్ పరిధిలోని గాజుల రామారం మల్లారెడ్డి నగర్‌లో రూ. 4.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను ఆదివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో ప్రధాన కూడళ్లు, రహదారులు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో మెరుగైన వెలుతురు అందుబాటులోకి వస్తుందని, రాత్రి వేళల్లో ప్రజలకు, వాహనదారులకు భద్రతతో పాటు సౌకర్యం కలుగుతుందని వివరించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వై.పి. గిరి, ప్రధాన కార్యదర్శి సికిందర్ రావు, సలహాదారులు దయాకర్ రెడ్డి, ఏ.వి. రావు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, ఇతర నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో తల్లిని పట్టించుకోని కుమారులు

న్యాయం చేయాలని ఆర్డీఓకు వృద్ధురాలి వినతి



తొర్రూర్,నవంబర్ 2 (మీడియా టుడే)

వృద్ధాప్యంలో తనను ఆదరించి పోషించాల్సిన కుమారులు పట్టించుకోవడం లేదని, కనీసం అన్నం పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఓ వృద్ధురాలు తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్‌ను ఆశ్రయించింది. తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించింది.వివరాల్లోకి వెళితే.. శ్రీరాం వీరమ్మ (78), భర్త వెంకట్ రాములు (లేటు)కు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. తన ఇద్దరు కుమారులు శ్రీరాం నాగేశ్వర్, శ్రీరాం నాగమని తొర్రూరు ఆర్టీసీ డిపోలో కండక్టర్లుగా పనిచేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెద్ద కుమారుడు ఉద్యోగ విరమణ పొందగా, చిన్న కుమారుడు ప్రస్తుతం కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తన జీవితకాలమంతా కష్టపడి పిల్లలను పెంచి పెద్దచేసి, వారికి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దినప్పటికీ, ప్రస్తుతం వృద్ధాప్యంలో తనను ఆదరించే వారు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త కష్టపడి సంపాదించి నిర్మించిన ఇంటిని కుమారులు తీసుకొని విక్రయించారని ఆరోపించారు. గత 32 సంవత్సరాలుగా తన పోషణ బాధ్యతలు తీసుకోకుండా, కనీసం అన్నం కూడా పెట్టడం లేదని కన్నీటిపర్యంతమయ్యారు.ప్రస్తుతం తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు, ఆదాయ వనరులు లేవని, తప్పనిసరి పరిస్థితుల్లో చిన్న కుమార్తె వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. వయోభారం కారణంగా ఆరోగ్యం క్షీణిస్తోందని, ఈ పరిస్థితుల్లో తనను ఆదుకునే వారు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.తన కుమారులను కార్యాలయానికి పిలిపించి విచారణ జరిపించాలని, తన పోషణ బాధ్యతల విషయంలో తగిన చట్టపరమైన చర్యలు తీసుకొని, వృద్ధాప్యంలో తనకు జీవన భద్రత కల్పించేలా న్యాయం చేయాలని ఆర్డీఓ గణేష్‌ను వీరమ్మ వేడుకున్నారు.

సైదాపూర్‌పై ఎందుకీ వివక్ష

పక్క మండలాలకు ప్రాధాన్యం- సైదాపూర్‌కు నిర్లక్ష్యమా?



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2

మండలంలోని ఒకే నియోజకవర్గంలో కొన్ని మండలాలకు అభివృద్ధి పనులు, ప్రభుత్వ సదుపాయాలు కల్పిస్తుండగా సైదాపూర్ మండలాన్ని ఎందుకు విస్మరిస్తున్నారని సర్పంచులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయం, రహదారులు, పర్యాటక అభివృద్ధి రంగాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రివర్యులను కోరుతున్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి: మాచమల్ల శ్రీకాంత్, గర్రెపల్లి సర్పంచ్

హుస్నాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా సైదాపూర్‌లో ఇప్పటివరకు మిల్లుల కేటాయింపు, బర్దన్ సరఫరా జరగలేదని పేర్కొన్నారు. కొనుగోళ్లపై అధికారులతో సన్నాహక సమావేశం కూడా నిర్వహించలేదన్నారు. హుస్నాబాద్, కోహెడ మండలాల్లో 100 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తుండగా సైదాపూర్ రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరాలోనూ సైదాపూర్ రైతులకు అన్యాయం జరుగుతోందని, సబ్‌స్టేషన్ల డే బుక్‌లను పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని తెలిపారు. మార్కెట్‌యార్డు నిర్మాణం చేపట్టి రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు.

రోడ్ల నిర్మాణం ఎప్పుడు చేపడతారు?: తొంట రజనీకాంత్, జగిరిపల్లి సర్పంచ్

సైదాపూర్ నుంచి భీమదేవరపల్లి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణం ఎప్పుడు చేపడతారని ప్రశ్నించారు. ఎలబోతారం నుంచి అమ్మనగుర్తి వరకు, బొమ్మకల్ నుంచి వంగర క్రాస్ వరకు రహదారులు అధ్వానంగా మారాయని పేర్కొన్నారు. రాయికల్ బస్టాండ్ నుంచి నల్లని తండా వరకు బీటీ రోడ్డు మంజూరై టెండర్ పూర్తయినా పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పలు తండాలకు బస్సు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు.

పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలి: చాడా అఖిల ప్రకాష్‌రెడ్డి, రాయికల్ సర్పంచ్

సర్వాయి పాపన్న గుట్ట అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, సహజసిద్ధమైన రాయికల్ జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. జలపాతానికి వెళ్లే ఐదు కిలోమీటర్ల రహదారి గుంతలమయంగా మారిందని, కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవన్నారు. రహదారి మరమ్మతులకు డీఎంఎఫ్‌టీ కింద రూ.10 లక్షలు మంజూరు చేయాలని కలెక్టర్‌కు సిఫారసు చేసినా నిధులు విడుదల కాలేదని పేర్కొన్నారు. జలపాతం దిగువన ఉన్న మోదిచెరువును సుందరీకరించాలని, అటవీ ప్రాంతంలో పర్యావరణహిత పర్యాటక సదుపాయాలు కల్పించాలని కోరారు. హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న తరహాలో రాయికల్ జలపాతం, సర్వాయి పాపన్న గుట్టకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి


ఒకే నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కేటాయింపులో సైదాపూర్ మండలానికి వివక్ష చూపుతున్నారనే విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయని సర్పంచులు పేర్కొన్నారు. మంత్రివర్యులు వెంటనే స్పందించి అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని, పెండింగ్ పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరారు.

బిఆర్ఎస్వి. బి. నరసింహకు అంబేద్కర్ జాతీయ పురస్కారం

- బహుజన సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపిక

- ఈ నెల 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం


మీడియా టుడే, ఉప్పల్,నవంబర్ 2:



డా. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు--2026కు బి.ఆర్.ఎస్.వి. బి. నరసింహ ఎంపికయ్యారు. ఈ మేరకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు, అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ హైదరాబాద్‌లోని అకాడమీ కార్యాలయంలో ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ప్రజా ఉద్యమకారులు, సామాజిక సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థల సేవలను గుర్తిస్తూ ఏటా జాతీయ పురస్కారాలు అందజేస్తున్నట్లు నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఈ నెల 15న న్యూఢిల్లీలో నిర్వహించనున్న అకాడమీ 20వ జాతీయ సదస్సులో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. దేశంలోని 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.ఈ కార్యక్రమంలో టేకి రాజశేఖర్, కసుకుంట్ల విజయ్ కుమార్, అవార్డు ఎంపిక కమిటీ సభ్యుడు బి.ఆర్. రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

భూపాలపల్లి / గణపురం మీడియా టుడే నవంబర్ 2



గణపురం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గణపురం (ములుగు) శాఖలో ఈ రోజు (అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) పథకం కింద రైతులకు వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ పథకం కింద 9% వడ్డీ రేటుతో రుణాలు అందించడంతో పాటు, అర్హత కలిగిన రైతులకు 3% వడ్డీ రాయితీ కూడా లభిస్తుంది. ఈ పథకం ద్వారా రైతులకు ట్రాక్టర్లు, డ్రోన్లు, హార్వెస్టర్లు వంటి ఆధునిక వ్యవసాయ పరికరాల కొనుగోలుకు రుణ సదుపాయం కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ జిపిఎస్ చైతన్య కుమార్ గణపురం శాఖ బ్రాంచ్ మేనేజర్ గంట రాజేందర్ రెడ్డి , బ్యాంక్ సిబ్బంది మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయ పరికరాలను వినియోగించడం ద్వారా రైతులు వ్యవసాయంలో ఉత్పాదకతను పెంచుకోవడంతో పాటు, శ్రమ మరియు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఏ ఐ ఎఫ్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రుణాలు పొందిన రైతులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న రుణ సదుపాయాలు వడ్డీ రాయితీ పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజా ఫిర్యాదుల పై వేగంగా పోలీస్ సేవలు

జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.



సూర్యాపేట, నవంబర్ 02. మీడియా టుడే: జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ రోజు సోమవారం పోలీసు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వినతులను పరిశీలించారు. ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా రక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

సైదాపూర్‌లో ప్రారంభానికి నోచుకోని ధాన్యం

కొనుగోలు కేంద్రాలుకొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న అన్నదాతలు



వర్షాలు పడితే ధాన్యం పరిస్థితి ఏమిటని ఆవేదన

మీడియా టుడే న్యూస్ సైదాపూర్

ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కోతలు కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు సరైన వసతులు లేకపోవడం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ధాన్యం ఆరబెట్టేందుకు అవసరమైన కల్లాలు, ఇతర సౌకర్యాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. వర్షం కురిసి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు.సైదాపూర్ మండలంలో మొత్తం 25 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని రైతులు తెలిపారు. వీటిలో వెన్నంపల్లి సహకార పరపతి సంఘం పరిధిలో 13, మరో సహకార పరపతి సంఘం పరిధిలో 4, ఐకేపీ ఆధ్వర్యంలో 9 కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు ఒక్క కేంద్రంలో కూడా కొనుగోళ్లు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుప్రారంభించాలని, రైతులకు ధాన్యం ఆరబెట్టుకునేందుకు అవసరమైన వసతులు కల్పించాలని మండల రైతులు కోరుతున్నారు

రైతును ఆదుకునేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారత్ కిసాన్ సంఘటన్ విజ్ఞప్తి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2

హైదరాబాద్, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, సాగునీటి కొరత ఏర్పడే ముప్పు ఉన్నందున రైతాంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని భారత్ కిసాన్ సంఘటన్ ఏపీ కో-కన్వీనర్ దారా రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు అండగా నిలిచి, విత్తనాలు-ఎరువుల పంపిణీ నుంచి దిగుబడుల విక్రయం వరకు పూర్తి భరోసా కల్పించాలని కోరారు.వర్షపాత లభ్యతను బట్టి ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, సూక్ష్మ సేద్యం, నీటి సంరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పంటల బీమా పరిహారాన్ని సకాలంలో అందిస్తూ, గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధి దెబ్బతినకుండా ఆర్థిక సహాయం, పశుసంవర్ధక రంగానికి మద్దతు మరియు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు చూపాలని పేర్కొన్నారు. 'రైతే రాజు' అనే నినాదం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాలని, దేశ ఆహార భద్రతను కాపాడే రైతును ఆదుకోవడమే ప్రభుత్వాల ప్రథమ ప్రాధాన్యం కావాలని ఆయన స్పష్టం చేశారు.

బాణసంచా దుకాణాల ఏర్పాటులో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

దీపావళి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా దుకాణాల ఏర్పాటు జరగకుండా చర్యలు తీసుకోవాలి..

జిల్లా కలెక్టర్‌కు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకుల వినతి..

జగిత్యాల మీడియా టుడే-నవంబర్ 2

దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లాలో టోకు (హోల్ సేల్)బాణసంచా దుకాణాల ఏర్పాటులో ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు బెజ్జంకి సతీష్ కోరారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాణసంచా దుకాణాల ఏర్పాటుకు సంబంధించి పేలుడు పదార్థాల నిబంధనలు -- 2008 ప్రకారం సంబంధిత అధికారుల నుంచి అవసరమైన అనుమతులు, విక్రయ అనుమతి పత్రాలు పొందడం తప్పనిసరి అని పేర్కొన్నారు. పెట్రోలియం మరియు పేలుడు పదార్థాల భద్రతా సంస్థ నిర్దేశించిన భద్రతా ప్రమాణాలు, అనుమతులకు సంబంధించిన నిబంధనలను వ్యాపారులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.జిల్లాలో దీపావళి సందర్భంగా హోల్సేల్ వ్యాపారస్తులు బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను సంబంధిత అధికారులు ముందస్తుగా పరిశీలించాలని కోరారు. ముఖ్యంగా పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ దుకాణాల ఏర్పాటుకు సంబంధించిన స్థలాలు, భద్రతా ఏర్పాట్లు, అనుమతులపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.అయితే హోల్సేల్ వ్యాపారస్తులకు ప్రస్తుతం అగ్నిమాపక శాఖ అనుమతులను ఇవ్వవలసిన అవసరం లేదని దానిని ఎక్స్ప్లోసివ్ అండ్ పెట్రోలియం ఆర్గనైజేషన్ సంస్థ ఇవ్వడం జరుగుతుంది.. అందువలన ప్రమాదవశాత్తు అనుకోని సంఘటనలు జరిగితే తీవ్ర ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరిగే ఆస్కారం ఉంది.. కావున హోల్సేల్ వ్యాపారస్తులు తప్పనిసరిగా అగ్ని మాపక శాఖ యొక్క అనుమతులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అనుమతులు లేకుండా వ్యాపారాల నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.. తమరికి విజ్ఞప్తి చేయడమైనది. అంతేకాకుండా రిటైలర్లు విక్రయించేబాణసంచా దుకాణాల ఏర్పాటు చేసే ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేని విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు ఏర్పాటు చేసే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులను కోరారు.దీపావళి పండుగను ప్రజలందరూ సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకునేలా సంబంధిత శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు బెజ్జంకి సతీష్ విజ్ఞప్తి చేశారు.



నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్యుడిపై భారం!

ధరల భారంతో పేద, మధ్యతరగతి కుటుంబాల సతమతం.. ఆదాయం పరిమితం.. ఖర్చులు అపరిమితం!



మీడియా టుడే:

రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలకు భారంగా మారుతున్నాయి. నిత్యం ఉపయోగించే బియ్యం, పప్పులు, వంటనూనె, పాలు, చక్కెర, గుడ్లు, కూరగాయలు వంటి వస్తువుల ధరలు పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు ఆదాయం అంతంతమాత్రంగానే ఉండగా, మరోవైపు ఇంటి ఖర్చులు పెరుగుతుండటంతో నెలవారీ బడ్జెట్‌ను సర్దుబాటు చేసుకోవడం సామాన్యులకు పెద్ద సవాలుగా మారింది. నిత్యావసరాల ధరల పెరుగుదలతో కుటుంబాన్ని నడిపించేందుకు గృహిణులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

పెరుగుతున్న ధరలు.. తగ్గని అవసరాలు!

ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల కొనుగోలు తప్పనిసరి. ప్రతిరోజూ వంట చేసుకోవాలంటే బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలు అవసరం. పిల్లలకు పాలు, గుడ్లు వంటి ఆహార పదార్థాలు అందించాలి. కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పోషకాహారం అందించాల్సి ఉంటుంది. అయితే వస్తువుల ధరలు పెరుగుతున్న కొద్దీ కుటుంబాలు కొనుగోళ్ల విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో కొంత మొత్తంతో సరిపెట్టుకునే సరుకులకే ఇప్పుడు ఎక్కువ డబ్బు వెచ్చించాల్సి వస్తోందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కుటుంబ బడ్జెట్‌పై అదనపు భారం

ఇంటి అద్దె, విద్యుత్ బిల్లులు, పిల్లల చదువుల ఖర్చులు, వైద్య ఖర్చులు, ప్రయాణ ఖర్చులు ఇప్పటికే కుటుంబాల ఆదాయంలో అధిక భాగాన్ని తీసుకుంటున్నాయి. వీటికి తోడు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కుటుంబ ఖర్చులు మరింత భారమవుతున్నాయి. ముఖ్యంగా రోజువారీ కూలీ పనులు చేసుకునే కార్మికులు, చిరు ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, తక్కువ వేతనాలతో పనిచేసే ఉద్యోగులు ధరల పెరుగుదల ప్రభావాన్ని ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. నెల ప్రారంభంలో జీతం లేదా సంపాదన చేతికి వచ్చినప్పటికీ, నెలాఖరుకు ఖర్చులు ఎలా సరిపెట్టుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంటోందని పలువురు వాపోతున్నారు.

వంటింటి నిర్వహణ గృహిణులకు సవాలుగా మారిందా?

నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పుడు ఆ ప్రభావం మొదట కనిపించేది వంటింటిపైనే. ఇంటికి కావాల్సిన సరుకులను కొనుగోలు చేసేటప్పుడు ఏది కొనాలి, ఎంత కొనాలి, ఏ ఖర్చును తగ్గించాలనే విషయాలపై గృహిణులు ఆలోచించాల్సి వస్తోంది. కూరగాయల ధరలు పెరిగితే తక్కువ ధరలో లభించే వాటిని ఎంచుకోవడం, పప్పులు, నూనె వంటి వస్తువులను పొదుపుగా వినియోగించడం వంటి మార్పులు చేసుకోవాల్సి వస్తోంది. పిల్లలకు కావాల్సిన ఆహార పదార్థాలను కొనుగోలు చేయడంతో పాటు ఇతర కుటుంబ అవసరాలను తీర్చడం కూడా భారంగా మారుతోంది.

పేద, మధ్యతరగతి ప్రజలపై అధిక ప్రభావం

ధరల పెరుగుదల ప్రభావం అన్ని వర్గాల ప్రజలపై ఉన్నప్పటికీ, పరిమిత ఆదాయంతో జీవించే కుటుంబాలకు అది మరింత భారంగా మారుతోంది. అధిక ఆదాయం ఉన్నవారు పెరిగిన ఖర్చులను కొంతవరకు భరించగలిగినా, రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబాలకు ప్రతి రూపాయి విలువైనదే. పనులు లభించిన రోజే ఆదాయం ఉండే కార్మికులకు ఒకవైపు ఉపాధి అనిశ్చితి, మరోవైపు పెరుగుతున్న ఖర్చులు ఆందోళన కలిగిస్తున్నాయి. అనుకోని అనారోగ్యం, పిల్లల విద్యా ఖర్చులు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైతే కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది.

గ్యాస్, నూనె, పప్పుల ధరలపై ప్రజల దృష్టి


వంటగ్యాస్ సిలిండర్, వంటనూనె, పప్పులు వంటి వస్తువులు ప్రతి కుటుంబానికి అవసరమైనవే. వీటి ధరల్లో మార్పులు వచ్చినప్పుడు నెలవారీ ఖర్చులపై ప్రత్యక్ష ప్రభావం పడుతుంది. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయాల్సిన సమయంలో కుటుంబ బడ్జెట్‌లో అదనపు మొత్తాన్ని కేటాయించాల్సి వస్తోంది. వంటనూనె, పప్పులు, ఇతర సరుకుల కొనుగోలుకు కూడా ఎక్కువ మొత్తం ఖర్చు చేయాల్సి వస్తే ఇతర అవసరాల కోసం కేటాయించే డబ్బును తగ్గించుకోవాల్సి వస్తోంది. దీంతో కుటుంబాలు తమ ఆదాయాన్ని మరింత జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ధరల నియంత్రణపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. మార్కెట్‌లో వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు కృత్రిమ కొరత సృష్టించడం, అక్రమ నిల్వలు ఉంచడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలు చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. రైతుల నుంచి వినియోగదారుల వరకు సరఫరా వ్యవస్థలో ఉన్న సమస్యలను గుర్తించి, అవసరమైన వస్తువులు ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు చేపట్టాలి.అలాగే తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు. ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సహాయం సక్రమంగా చేరేలా చూడాలి. రేషన్ దుకాణాల ద్వారా అందించే నిత్యావసర సరుకుల పంపిణీ, మార్కెట్ ధరల పర్యవేక్షణ, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంపై సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది.సామాన్యుడికి ఉపశమనం ఎప్పుడో?ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించినప్పుడే కుటుంబ ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. ధరలు పెరిగిన ప్రతిసారీ ప్రజలు తమ ఖర్చులను తగ్గించుకోవడం ఒక్కటే పరిష్కారం కాకూడదు. ప్రజల కొనుగోలు శక్తి, కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. మార్కెట్‌లో ధరల నియంత్రణకు పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలి. నిత్యావసర వస్తువుల ధరలపై పారదర్శక సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచాలి.మొత్తానికి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల సామాన్యుడి జీవితంపై అదనపు భారాన్ని మోపుతోంది. ఆదాయానికి, ఖర్చులకు మధ్య అంతరం పెరుగుతున్న నేపథ్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కల్పించే చర్యలు అత్యవసరం. ప్రభుత్వాలు, సంబంధిత అధికారులు స్పందించి నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి బాటలో కుత్బుల్లాపూర్.. ప్రతి బస్తీకీ మౌలిక వసతులే లక్ష్యం

బస్తీల సమగ్రాభివృద్ధే లక్ష్యం.. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట! - ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే

నవంబర్ 2

రూ.33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభం.కుత్బుల్లాపూర్:నియోజక వర్గం లోని ప్రతి బస్తీకి మెరుగైన మౌలిక వసతులు కల్పించి, ప్రజలకు సౌకర్యవం తమైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ స్పష్టం చేశారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా 125-గాజులరామారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్-బి కాలనీలో రూ.33 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే నిజమైన అభివృద్ధికి కొలమానమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, రూ.33 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని బస్తీలలో దశలవారీగా పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అభివృద్ధి మాటల్లో కాదు.. చేతల్లో చూపించడమే లక్ష్యం అన్న దిశగా ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు షేక్ ఇమ్రాన్ బెగ్, షేక్ జునైద్, మూసా ఖాన్, మహమ్మద్ తాజుద్దీన్, అబ్దుల్ హనీఫ్, మహమ్మద్ అఫ్రోజ్, మహమ్మద్ ఫరూక్, గోపీ, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నవాబుపేట ముదిరాజ్ కుల సంఘం పెద్దమనిషిగా గుళ్ళ రవి ఎన్నిక

సంఘం అభివృద్ధితోపాటు సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని వెల్లడి

చిగురుమామిడి మండల రిపోర్టర్

మీడియా టుడే , నవంబర్ 02

నవాబుపేట ముదిరాజ్ సంఘం అభివృద్ధికి సంఘం సభ్యుల సంక్షేమానికి నిరంతరం ఐక్యమత్యంతో కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కుల సంఘం పెద్దమనిషి గుళ్ళ రవి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట ముదిరాజ్ సంఘం భవనంలో అధ్యక్షుడు గుళ్ళ బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ఓటు ద్వారా గుళ్ళ రవిని సోమవారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పెద్దమనిషి గుళ్ళ రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.నవాబుపేట ముదిరాజ్ సంఘంలోని 220మంది సభ్యులను ఎల్లప్పుడూ సమన్వయం చేసుకుంటూ,అందరి ఐక్యతతో సంఘం మరింత ముందుకు సాగేలా చూస్తానని అన్నారు.సంఘం అభివృద్ధి సంక్షేమంతో పాటు,గ్రామంలోని ముదిరాజ్ కులదైవం పెద్దమ్మతల్లి ఆలయ సమగ్ర అభివృద్ధికి తన వంతుగా ప్రత్యేక కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గుళ్ళ బాలయ్య,సంఘం సభ్యులు నూతన పెద్దమనిషి గుళ్ళ రవికి శాలువా కప్పి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గూళ్ల బాలయ్య, సంఘం కార్యదర్శి పిల్లి కొమురయ్య,డైరెక్టర్లు పోలవేణి సంపత్,పిల్లి శ్రీను,పిల్లి వేణు, పిల్లి రమేష్,సంఘం సభ్యులు గుళ్ళ కొమురయ్య,గుళ్ళ కృష్ణ,అనుమండ్ల సత్యనారాయణ, బరిగెల వెంకటేశం,మద్దెల రమేష్, అనుమండ్ల శ్రీను,గుళ్ళ శ్రవణ్,పిల్లి రమేష్,పిల్లి రాజయ్య,గుళ్ళ సమ్మయ్య,గుళ్ళ




స్వామి,గుళ్ళ సంతోష్,గుళ్ళ రమేష్,కుంభం వెంకట్రాజయ్య, గుళ్ళ మొండి,కర్నాల వెంకటేశం,బొల్లి రవి,బొల్లి సంపత్,గుళ్ళ రాజు,అప్పీసా కొమురయ్య,సంఘము సభ్యులు పాల్గొన్నారు.

నిఘా నీడలో హరిదాస్ నగర్ గ్రామం

కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా 08 సీసీ కెమెరాల ఏర్పాటు.

సీసీ కెమెరాలను ప్రారంభించిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్

మీడియా టుడే , నవంబర్ 02

ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామ పంచాయతీ సహకారంతో ఏర్పాటు చేసిన 08 సీసీ కెమెరాలను సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి ఈరోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ..కమ్యూనిటీ మరియు నేను సైతం పోసిలింగ్ లో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో నిరంతరంగా కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామాలు, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.నేరాల నియంత్రణ, నేరాలకు పాల్పడిన నిందితులను త్వరగా గుర్తించడం, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాలను అరికట్టడంతో పాటు నిందితులపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు.గ్రామాల భద్రత ప్రజలందరి బాధ్యత అని, పోలీసులకు ప్రజలు సహకరిస్తూ నేరరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డీఎస్పీ కోరారు.ఈకార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ సిఐ వెంకటేష్, ఎస్.ఐ రమేష్ , గ్రామపంచాయతీ పాలక వర్గం , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య,ఏఏంసీ చైర్మెన్ దేవానందం,వైస్ చైర్మెన్ నంది కిషన్,పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

ధర్మ రక్షణకు దుర్గావాహిని సిద్ధం కావాలి: ప్రగ్యా దీదీ



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2

హైదరాబాద్,హిందూ ధర్మ పరిరక్షణ మరియు దేశ రక్షణలో మహిళా శక్తి కీలక పాత్ర పోషించాలని విశ్వహిందూ పరిషత్ (ఎన్ఆర్) యువ మహిళా విభాగమైన 'దుర్గావాహిని' అఖిల భారత కన్వీనర్ ప్రగ్యా దీదీ పిలుపునిచ్చారు. భాగ్యనగర్ పాతబస్తీలోని గౌలిపుర మిత్ర క్లబ్‌లో నిర్వహించిన హిందూ యువ మహిళల సమ్మేళనానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభకు దుర్గావాహిని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి అధ్యక్షత వహించారు. ఎన్ఆర్ పూర్వ నాయకుడు దివంగత అశోక్ సింగల్ శత జయంతి సందర్భంగా ఈ శక్తి వందన్, శక్తి సంచలన్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.సమావేశంలో ప్రగ్యా దీదీ మాట్లాడుతూ... ఝాన్సీ లక్ష్మీబాయి వీరత్వాన్ని, జిజియాబాయి మాతృత్వ సంస్కారాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలనిసూచించారు. దుష్టశిక్షణ చేసిన దుర్గాదేవి స్ఫూర్తితో మహిళలు ధైర్యంతో ముందుకెళ్లాలని అన్నారు. ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, లవ్ జిహాద్, బలవంతపుమతమార్పిడులపై యువతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అక్రమ చొరబాట్లతో సంస్కృతిపై జరిగేదాడులనుసంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. శోభాయమానంగాప్రదర్శనలు:సమ్మేళనానికి ముందు యూనిఫామ్ ధరించిన 1,100 మంది దుర్గావాహిని కార్యకర్తలు పాతబస్తీలో భారీ ర్యాలీ (శక్తి సంచలన్) నిర్వహించారు. 'జై శ్రీరామ్' నినాదాలు, కాషాయ జెండాలతో పాత నగరం కోలాహలంగా మారింది. కార్యకర్తలపై స్థానికులు పూలవర్షం కురిపించారు. లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కార్యకర్తలు ప్రదర్శించిన కర్ర సాము, కత్తి యుద్ధం, ముష్టి యుద్ధ విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మళ్ల సత్యం, రాష్ట్ర సహకార్యదర్శి చింతల వెంకన్న, ఉపాధ్యక్షురాలు సునీతా రెడ్డి, ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగడాకుల బాలస్వామి, ప్రొఫెసర్ స్వప్న రెడ్డి, డాక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

రామమందిరం కేసు : సిబిఐ విచారణ కోరిన పిటిషన్లను ముగించిన సుప్రీంకోర్టు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2

న్యూఢిల్లీ : అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం కేసులో సిబిఐ విచారణ కోరుతూ దాఖలైన అన్ని పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు సోమవారం ముగించింది. నగదును లెక్కించే సమయంలోనే నిధుల దుర్వినియోగం జరిగినట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనానికి వివరించారు. నిందితుల్లో కొందరు దుర్వినియోగం చేసిన సొమ్ముతో ఆస్తులు కొనుగోలు చేయగా, మరికొందరు బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం తదుపరి విచారణను అయోధ్య స్థానికన్యాయస్థానంలో కొనసాగించాలని సూచించింది. ఈ కేసులో పిటిషనర్లు ట్రయల్ కోర్టుకు సహకరించేందుకు అనుమతించింది. ప్రజాప్రయోజన అంశం ఇమిడి ఉన్నందున, "నేర బాధితులు" కోర్టుకు సహకరించేందుకు చట్టం కల్పించిన వెసులుబాటు తరహాలో పిటిషనర్లు కూడా సహకరించవచ్చని ధర్మాసనం పేర్కొంది. నేర బాధితులు కోర్టుకు సహకరించేందుకు న్యాయస్థానాలు అనుమతిస్తున్నాయని, అదే విధంగా పిటిషనర్లు కూడా కోర్టుకు సహకరించాలని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. ఈ వ్యవహారంలో ప్రజాప్రయోజన అంశం ఉన్నందున చట్టం ప్రకారం కోర్టుకు సహకరించే అవకాశం ఉందని ఆయన వివరించారు. రామమందిరానికి భక్తులు సమర్పించిన విరాళాలు, కానుకలకు సంబంధించిన ఆధారాలు, రికార్డులు, సిసిటివి ఫుటేజీ, ఇతర డిజిటల్ లాగిన్‌లను భద్రపరచాలని, కేసులో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఆరోపణలపై ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

సర్ లోపాలపై సుప్రీం అసహనం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2

ఎట్టకేలకు కోట్లాదిమంది ఓటర్లు, లక్షలాదిమంది యువత, ప్రతిపక్షపార్టీలు గత ఏడాదికిపైగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ లోని అవకతవకలపై చేస్తున్న న్యాయపోరాటం సుప్రీం కోర్టు పరిగణనలోకి రావడం చెప్పుకోదగిన అంశం. ఈ ప్రక్రియ అన్యాయమైనది, చట్టవిరుద్ధమైనది, రాజ్యాంగ విరుద్ధమైనది, ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమైనదని ఓటర్లు, యువత, ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. సుప్రీం కోర్టు ఇదే విధంగా ముందుగానే స్పందించి ఉంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతున్న వారికి ఎదురైన ఎన్నో ఇబ్బందులు, అనవసరమైన బాధలు తప్పిఉండేవి.అంతేకాకుండా ఈ కాలంలో జరిగిన ఎన్నికలు ప్రజల నిజమైన అభిప్రాయాన్ని, వారు తమ పాలకులుగా ఎవరిని ఎన్నుకోవాలనుకుంటున్నారో వారి నిర్ణయాలను మరింత కచ్చితంగా ప్రతిబింబించి ఉండేవి.ఢిల్లీలో చేపట్టిన 'సర్' ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎన్నికల సంఘాన్ని కొన్ని కీలక ప్రశ్నలు అడిగింది.ఇప్పటికే ఓటరుగా నమోదైన వ్యక్తి ఏ కారణం చేతనో ఎన్యుమరేషన్ ఫారాన్ని తిరిగి ఎన్నికల సంఘానికి సమర్పించకపోతే అతని ఓటు హక్కును శాశ్వతంగా రద్దు చేస్తారా? ఓటరు జాబితా నుంచి తొలగించిన వ్యక్తులను మళ్లీ ఫారం 6 నింపి కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని కోరడం తప్పు కాదా? ఎవరైనా ఓటరు తన నివాసం చిరునామా మార్చుకుంటే ఆ కొత్త చిరునామా వివరాలను మాత్రమే తెలియజేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? ఎన్యుమరేషన్ ఫారాలను సమయానికి సమర్పించలేదని ఓటర్ల జాబితానుంచి తొలగించబడిన వ్యక్తులు, ఆ తర్వాత అదే ఫారాలను సమర్పించే అవకాశం ఎందుకు కల్పించకూడదు? అని అభ్యంతరాలు లేవదీసింది.అలాగే చట్టం నిర్దేశించిన పరిధిని మించి ఫారం6 లో మార్పులు చేయడానికి ఎన్నికల సంఘానికి ఏ అధికారం ఉందని నిలదీసింది. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా, ఢిల్లీ లోని మొత్తం 1.45 కోట్ల మంది ఓటర్లలో సుమారు 47లక్షల మంది పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించబడ్డాయి. ఈ 47లక్షల మంది ఓటర్లను తిరిగి సంప్రదించేందుకు, వారి వివరాలను నిర్ధారించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని సుప్రీం కోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) విధానంలో లోపం ఏమిటంటే ఓటర్ల నమోదు బాధ్యతను ప్రభుత్వం నుంచి ఓటర్ల బాధ్యతగా మార్చడం. ఒక వ్యక్తి కేవలం నివాసం మాత్రమే మార్చుకున్నా ఓటర్ల జాబితానుంచి అతని పేరును తొలగించేస్తున్నారు. బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించిన పేర్లలో 55% మంది 'చిరునామా మార్చుకున్నారు', లేదా 'అందుబాటులో లేరు' అనే కారణాలతో తొలగించబడ్డారు. ఈ పరిస్థితి సర్ మూడో దశలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 72 శాతానికి పెరిగింది. ఇవే కారణాలతో కర్ణాటకలో సుమారు 84లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారు. అయితే అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దశలో కొత్త ఓటర్లతో కలిపి నికరంగా కేవలం 8.2లక్షల మందిని మాత్రమే జాబితాలో తిరిగి చేర్చారు. నివాసం మార్చుకున్న ఓటర్లను కొత్త ఓటర్లుగా మళ్లీ దరఖాస్తు చేసుకోమని కోరడం వల్ల ఎన్నికల సంఘం చారిత్రాత్మక లక్ష్యమైన ఓటు హక్కును విస్తరించే విధానం దెబ్బతింటుంది. 2002 03లో ఓటర్ల జాబితా సవరణ సమయంలో ఓటర్లు నివాసం మార్చుకుంటే ఆ కొత్త నివాసానికి అధికారులు వెళ్లి అక్కడే ఓటర్లుగా నమోదు చేసేవారు.అదే సమయంలో వారి పాత ఓటరు నమోదు వివరాలను ముఖ్య ఎన్నికల అధికారి సమన్వయం చేసి సరిచూసేవారు. గతంలో ప్రభుత్వం, ఎన్నికల అధికారులు ఓటర్లను గుర్తించి వారి పేర్లను జాబితాలో చేర్చే బాధ్యత తీసుకునేవారు. కానీ ఇప్పుడు సర్ విధానంలో ఓటర్లే తమ పేర్లను తిరిగి నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఓటర్ల అర్హతను వారి కుటుంబ సభ్యుల సంఖ్య లేదా ఓటరుకు, వారి తల్లిదండ్రులకు మధ్య ఉన్న వయస్సు వ్యత్యాసం ఆధారంగా నిర్ణయించాలని ఏ చట్టం లేదా నిబంధన చెప్పడం లేదు.కానీ ఎన్నికల సంఘం ఇలాంటి అంశాల ఆధారంగా కొన్ని అసంబద్ధమైన, కంప్యూటర్ అల్గారిథమ్‌ల ఆధారిత 'తార్కిక వ్యత్యాసాల తనిఖీలను' చేపట్టింది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి



తనిఖీల కారణంగా 22లక్షల మంది ఓటు హక్కును కోల్పోవడం అత్యంత బాధాకరం. వీరంతా తమకు న్యాయం చేయాలని కోరుతూ కోర్టు ట్రిబ్యునళ్లను ఆశ్రయించారు.అలాగే ఢిల్లీలో ముస్లింలను ఇతరులతో పోలిస్తే ఎక్కువ సంఖ్యలో అనుమానాస్పద ఓటర్లుగా గుర్తించారు.ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి ఎన్నికల సంఘం అనుసరిస్తున్న 'తార్కిక వ్యత్యాసాల తనిఖీలకు చట్టబద్ధమైన ఆధారం ఉందా లేదా అనే విషయాన్ని కోర్టు తేల్చాలి. కోర్టు కేవలం ఓటరు నమోదు గడువును పొడిగించడం, ప్రాంతాల వారీ ముద్రించిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించడం వంటి తాత్కాలిక పరిపాలనా పరిష్కారాలను మాత్రమే సూచించకూడదు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. లక్షలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయారని ఆరోపణలు ఎదురవుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఓటు హక్కును కాపాడాలని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ఇంత తీవ్రమైన దెబ్బకొట్టిన ఎన్నికల సంఘాన్ని, ఆ సంఘాన్ని నిర్వహిస్తున్న బాధ్యులైన అధికారులను జవాబుదారీగా నిలబెట్టాలన్న అభిప్రాయం ఓటర్లలో కనిపిస్తోంది. అలాగే ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేసి, మొదటి నుంచి మళ్లీ ఈ ప్రక్రియను ప్రారంభించాలన్న వాదన వినిపిస్తోంది.

విజేత హైస్కూల్ విద్యార్థులకు ఉచిత క్రియా యోగా తరగతులు

- యోగా, ఆయుర్వేదం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించిన డా. సత్యం స్వామీజీ

ఖానాపూర్: మీడియా టుడే: నవంబర్ 2:

నిర్మల్ జిల్లా నవాబ్‌పేట్‌లోని సత్యం ట్రెడిషనల్ మెడిసినల్ ట్రీట్మెంట్ యోగాశ్రమం ఆధ్వర్యంలో ఖానాపూర్‌కు చెందిన విజేత హైస్కూల్ విద్యార్థులకు యోగాశ్రమ ప్రాంగణంలో డా. సత్యం స్వామీజీ ఉచితంగా క్రియా యోగా తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా డా. సత్యం స్వామీజీ విద్యార్థులకు క్రియా యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ, స్వయంగా క్రియా యోగా ప్రాక్టీస్ చేయించారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. అలాగే ఆయుర్వేద వైద్య విధానాల గురించి వివరించారు. యోగా, ఆయుర్వేదానికి సంబంధించి విద్యార్థుల్లో ఉన్న వివిధ సందేహాలను నివృత్తి చేస్తూ, వారు అడిగిన ప్రతి ప్రశ్నకు ఓపికగా సమాధానాలు ఇచ్చారు.విద్యార్థులు యోగాశ్రమ ప్రాంగణాన్ని సందర్శించి ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరంగా గడిపారు. ఆశ్రమంలో పచ్చని చెట్లు, ప్రకృతి అందాలను ఆస్వాదించడంతో పాటు మియాజాకి మామిడి, ప్యాషన్ ఫ్రూట్, నోని, అవకాడో తదితర అరుదైన పండ్ల మొక్కలను ఆసక్తిగా వీక్షించారు. వివిధ రకాల పండ్ల మొక్కల గురించి తెలుసుకుంటూ ప్రకృతి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకున్నారు.ఈ సందర్భంగా డా. సత్యం స్వామీజీ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కనీసం ఐదు మొక్కలు నాటి, వాటిని పెద్దయ్యే వరకు బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఎదురయ్యే కరువు పరిస్థితులను ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వర్షాలు



సమృద్ధిగా కురవాలంటే పచ్చదనం పెరగాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని తమ బాధ్యతగా భావించాలని విద్యార్థులకు సూచించారు. నేడు నాటిన మొక్కలే రేపటి తరాలకు ప్రాణవాయువును, పర్యావరణ సమతుల్యతను అందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు యోగా, ఆయుర్వేదం, ప్రకృతి పరిరక్షణపై విజ్ఞానాన్ని అందించడంతో పాటు ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగించింది.ఈ కార్యక్రమంలో విజేత హైస్కూల్ సిబ్బంది, సత్యం ట్రస్ట్ ట్రెజరర్ మేడి చంద్రశేఖర్, ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

రాయికల్-మీడియా టుడే

-నవంబర్ 2:



రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర గ్రంథాలయానికి తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బి.యస .రాములు దాదాపు 250కి పైగా నవలలు, కథల పుస్తకాలను పంపిం చారు. సోమవారం గ్రంథాలయాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని..పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు విజ్ఞానం పెరగడంతో పాటు ఆలోచనా శక్తి, సృజనాత్మకత అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 2:

విద్యార్థుల హాజరు శాతం పెంచాలని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు సూచించారు. రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రాథమిక పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాఘవులు మాట్లాడుతూ నవంబర్ లో ప్రాథమిక స్థాయి విద్యార్థులకు నిర్వహించే మిడ్ లైన్ పరీక్షకు సంబంధించి మాదిరి యాప్ ను సాధన చేసి, పరీక్షను జాగ్రత్తగా నిర్వహించాలని....అదే విధంగా రాష్ట్ర విద్యా శాఖ నవంబర్ నెలను సంపూర్ణ హాజరు మాసంగా ప్రకటించిన సందర్భంగా విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, ఉపాధ్యాయులు తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. అన్ని పాఠశాలలు తమ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు రమణి, జిల్లా ఎఫ్ఎల్ఎన్ సెల్ సభ్యులు కడకుంట్ల అభయ్ రాజ్, దాసరి జయంత్, అకడమిక్ ప్యానల్ తనిఖీ బృందం సభ్యులు లక్ష్మారెడ్డి, రిసోర్స్ పర్సన్లు గాజుల కిరణ్, కడకుంట్ల వినోద్, ప్రతాప్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాలను కొనసాగించాలి



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 2:

గత ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వంపై ఉందని మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండలం బోర్నపల్లిలో గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరవుతుందన్న ఆశతో అప్పులు చేసి ఇంటి నిర్మాణం ప్రారంభించిన నిరుపేద సుమన్ వంటి వారికి నేడు తీవ్ర నిరాశే మిగిలిందని... ప్రభుత్వం మారుతుందనే విషయం తెలియక కాదు.. కానీ ఒక ప్రభుత్వంపై నమ్మకంతో అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న పేదల పరిస్థితి ఏమిటని...వారి బాధ్యత ఎవరు తీసుకుంటారని... మధ్యలో ఆగిపోయిన వారి ఇళ్ల నిర్మాణాలను ఎవరు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, రైతులకు ఇచ్చిన హామీలు, పేదలకు అందిస్తామన్న సంక్షేమ పథకాలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యాయి. వంద రోజులోనే అమలు చేస్తామని చెప్పిన హామీలు నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను కొనసాగించడంలో కూడా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని...పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకాన్ని అర్ధాంతరంగా నిలిపివేయడంతో ఎంతోమంది నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ..నిలిచిపోయిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ రాణి, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీలు రాజేందర్ గౌడ్, దొంతి నాగరాజు, నాయకులు రమాపతి రావు, ప్రశాంత్ రావు, బందెల తిరుపతి, ప్రవీణ్ గౌడ్, గంగారెడ్డి, రాంప్రసాద్, సురేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, మహేందర్, చిన్న, జింక సుమన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

గణపురం ఎస్ ఐ భోగరాల అశోక్

భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే నవంబర్ 2




పేకాట ఆడుతున్న వారిపై గణపురం పోలీసులు దాడి నిర్వహించి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ ఐ భోగరాల అశోక్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న నాగవీధికి చెందిన ఏడుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుంచి పేకాటకు ఉపయోగిస్తున్న రూ.5,290 నగదును నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పేకాట స్థావరాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు.

కళ్యాణలక్ష్మి పథకంలో నకిలీ రశీదుల బాగోతం!

ములుగు జిల్లాలో వెలుగుచూసిన అక్రమ దరఖాస్తులు..

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి

వైష్ణవ్ నవంబర్ 2



ములుగుజిల్లాఏటూరునాగారంలో కళ్యాణలక్ష్మి పథకాన్ని దుర్వినియోగం చేసేందుకు నకిలీ వివాహ రశీదులు, ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు చేస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది.బూటారంకు చెందిన అఖిల్ అనే వ్యక్తి 2025లో వివాహం జరిగినట్లు నకిలీ రశీదులు సృష్టించి కళ్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అధికారుల విచారణలో అసలు విషయం బయటపడింది. అతనికి 2022లోనే వివాహం జరగ్గా, రికార్డుల్లో 2025గా మార్చి దరఖాస్తు చేసినట్లు తేలింది.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అక్రమంగా పొందేందుకు నకిలీ పత్రాలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవనిఅధికారులుహెచ్చరిస్తున్నారు.

మద్యం మత్తులో కన్న కొడుకునే కడతేర్చిన తండ్రి..

హైదరాబాద్‌లోని బోరబండలో విషాద ఘటన

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2



మద్యం మత్తులో ఓ తండ్రి కన్న కొడుకునే హతమార్చిన హృదయవిదారక ఘటన హైదరాబాద్‌లోని బోరబండ శిల్పినగర్‌లో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. విద్యాసాగర్ (36) అనే వ్యక్తి నవంబర్ 1వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో తన ఐదేళ్ల కుమారుడు విజయ్ గొంతు నులిమి హత్య చేసినట్లు సమాచారం.ఆసమయంలో బాలుడి తల్లి దుర్గ క్యాటరింగ్ పనికి వెళ్లింది. తెల్లవారుజామున ఇంటికి తిరిగి వచ్చి చూడగా కుమారుడు అప్పటికే మృతి చెంది ఉన్నాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆమె పొరుగువారికి సమాచారం అందించింది. ఈ క్రమంలో ఘటన వెలుగులోకి వచ్చింది.సమాచారం అందుకున్న బోరబండ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అయితే పోలీసులకు సమాచారం అందగానే నిందితుడు విద్యాసాగర్ పరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

రైతు లేనిదే రాజ్యం లేదు

గజ్వేల్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

గజ్వేల్ ఆర్డీవోకు వినతిపత్రం అందజేత -బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి

గజ్వేల్, నవంబర్ 2 మీడియా టుడే



గజ్వేల్ నియోజకవర్గంలో కరువు తాండవిస్తోందని, వెంటనే నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. వరి, పత్తి పంటలకు ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ గజ్వేల్ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఇది ఎల్ నినో తెచ్చిన కరువు కాదు రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు రైతులకు కరెంటు ఇవ్వక మల్లన్నసాగర్ కొండపోచమ్మ సాగర్ నుండి సాగునీరు ఇవ్వక రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. గోదావరిలో వందల టీఎంసీల నీరు వృథాగా పోతున్నా ఎత్తిపోయకుండా ప్రాజెక్టులను, రైతుల పొలాలను ఎండబెట్టి పచ్చని తెలంగాణను ఎడారిగా మార్చారు అని మండిపడ్డారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో మండుటెండల్లోనూ మల్లన్నసాగర్, కొండపోచమ్మ నుండి హల్దీవాగు, కూడవెల్లి వాగు, సంగారెడ్డి కెనాల్, రామాయంపేట కెనాల్, జగదేవ్ పూర్ కెనాల్ ల ద్వారా గోదావరి జలాలను విడుదల చేసి చెక్ డ్యామ్ లు, చెరువులు, కుంటలు, నిజాంసాగర్, మిడ్ మానేరు వరకు నింపి రైతులకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.లోటు వర్షపాతం, వర్షాభావ పరిస్థితులతో గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, గజ్వేల్ రూరల్, జగదేవ్ పూర్, కుకునూరుపల్లి, కొండపాక మండలాల్లో వరి, పత్తి పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు అప్పులు తీర్చలేని స్థితిలో ఉన్నారని, ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని అన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు అనే భావనతో మానవతా దృక్పథంతో రైతులను ఆదుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ప్రతిపాదనలు పంపాలని కోరారు.డిమాండ్లు నెరవేర్చని పక్షంలో వేలాది మంది రైతులతో కలిసి రాజీవ్ రహదారిని దిగ్బంధించి, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

సైదాపూర్ మండలంపై వివక్ష ఎందుకుధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం రైతులకు సబ్సిడీ విత్తనాలు

విద్యుత్ సరఫరాలోనూ అన్యాయంమండల సమస్యలను పరిష్కరించకపోతే మంత్రిగా ఉండి

ప్రయోజనమేమిటి సింగిల్ విండో డైరెక్టర్ చాడ ప్రకాష్ రెడ్డి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 2



సైదాపూర్ మండలంపై వివక్ష ఎందుకు?ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం.. రైతులకు సబ్సిడీ విత్తనాలు, విద్యుత్ సరఫరాలోనూ అన్యాయంమండల సమస్యలను పరిష్కరించకపోతే మంత్రిగా ఉండి ప్రయోజనమేమిటి? -- సింగిల్ విండో డైరెక్టర్ చాడ ప్రకాష్ రెడ్డి

కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 2:

పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న అమృత్ 2.0 కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సోమవారం జరిగిన ప్రజావాణిలో తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి నాగరాజు...ఎంపిడిఓ చిరంజీవికి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణములో చేస్తున్న అమృత్ 2.0 పనులు గత కొన్ని నెలలుగా కాంట్రాక్టరు నిలిపివేశారని...9వ వార్డులో పైపులైను కోసం సిసి రోడ్డు తవ్వి అలాగే వదిలేయడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని...తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టరుపై తగిన చర్యలు తీసుకొని...పనులు తొందరగా పూర్తి చేయించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తదితరులున్నారు.